బుధవారం 7, జనవరి 2026
https://www.telugudesam.org



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**ఎన్టీఆర్, చంద్రబాబు వల్లే రత్నాల సీమగా రాయలసీమ**
- టీడీపీ హయాంలోనే ఆ ప్రాంతానికి ప్రాజెక్టులు
- ఎత్తిపోతలపై వైసీపీ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరు
- జలవనరుల మంత్రి నిమ్మల

9

## టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్...

# ఇదే అభివృద్ధి మంత్రం



- పోయిన బ్రాండ్ ఇమేజ్ పునరుద్ధరించాం
- 2026లోనూ పెట్టుబడుల ప్రవాహం ఏపీ వైపే ఉండాలి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్‌కు నాంది పలికాం
- సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- 14 సంస్థల ద్వారా 11,753 ఉద్యోగావకాశాలు
- ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి


2



# కొత్త పాస్ పుస్తకాలతో రైతుల్లో భరోసా

- ❑ ట్యాంపరింగ్‌కు తావులేదు... రికార్డులు సురక్షితం
- ❑ తప్పులు లేకుండా కొత్త పాస్ పుస్తకాలు
- ❑ గ్రామసభల్లో నిర్ధారించుకున్న తర్వాతే ముద్రణ
- ❑ రైతులకు నేరుగా పాస్ పుస్తకాలు అందజేత
- ❑ మీ భూమి-మీ హక్కు.. రైతులకు ప్రభుత్వ హామీ
- ❑ రెవెన్యూ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

3



## ఎస్‌హెచ్‌జీ ఉత్పత్తులకు బ్రాండింగ్

- మహిళా సంఘాలకు సుస్థిరాదాయమే లక్ష్యం
- సెర్ప్, మెప్మా విభాగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు

3

## పర్యాటక శోభతో రాజధాని అమరావతి



- కృష్ణా తీరంలో మెరీనా వాటర్ ఫ్రంట్
- బ్లూ, గ్రీన్ సిటీగా అమరావతి
- ఖతార్ తరహాలో స్పోర్ట్స్ సిటీకి అధ్యయనం
- సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఆర్థికంగా బలోపేతంపై దృష్టి
- వీధిశూల ప్లాట్లకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు
- రాజధానిలో అనాథ మైనర్లకు పింఛన్లు
- 57వ సీఆర్డీఏ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

3



## నేడు పోలవరం ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు

- నిర్మాణం పనుల పురోగతిపై పరిశీలన
- ప్రాజెక్టు వద్దే అధికారులతో సీఎం సమీక్ష

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సందర్శించనున్నారు. ప్రాజెక్టు నిర్మాణం పనుల పురోగతిని సీఎం స్వయంగా పరిశీలించనున్నారు. ఉదయం 10 గంటలకు క్యాంపు కార్యాలయం నుంచి సీఎం నేరుగా హెలికాప్టర్‌లో పోలవరం వెళ్లనున్నారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్‌తో పాటు... కాఫర్ డ్యామ్, బట్రస్ డ్యామ్, ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులను పర్యవేక్షిస్తారు. నిర్మాణం చివరి దశకు చేరుకున్న డయాఫ్రమ్ వాల్‌ను కూడా సీఎం పరిశీలించనున్నారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ వద్దనే అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అలాగే మీడియా సమావేశాన్ని నిర్వహిస్తారు.

### 88 శాతం పూర్తయిన ప్రాజెక్టు నిర్మాణం

గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరుగులు పెడుతున్నాయి. ఈ 18 నెలల కాలంలో 13 శాతం మేర ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 87.8 శాతం మేర జరిగింది. 2014-19 మధ్య కాలంలోనే ప్రాజెక్టులో సివిల్ పనులు 72 శాతం జరిగాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2024 వరకు 5 ఏళ్లలో కనీసం 2 శాతం పనులు కూడా చేపట్టలేదు. ఐదేళ్ల కాలంలో జరిగిన నష్టాన్ని పూరించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు.

## బ్లో అవుట్ బాధితులకు అండగా నిలవండి

- కాలిన కొబ్బరి చెట్లకు పరిహారం
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఇంకా అదుపులోకి రాని మంటలు
- తీవ్రంగా శ్రమిస్తున్న ఓఎన్జీసీ నిపుణులు
- మరో నాలుగు రోజులు పట్టే అవకాశం

5

సాక్షిపై పరువు నష్టం కేసు..

## నేడు విశాఖ కోర్టుకు మంత్రి లోకేష్

- మూడోసారి క్రాస్ ఎగ్జామినేషన్
- విశాఖ 12వ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టుకి హాజరవుతున్న మంత్రి
- తప్పుడు రాతలపై పరువునష్టం దావా వేసిన లోకేష్

4

రాజధానిలో రెండో విడత భూ సమీకరణ..

## నేటినుంచి గ్రామసభలు

- తొలిరోజు యండ్రాయి, వడ్డమాను గ్రామాల్లో నిర్వహణ
- రాజధానిలో రైల్వే ట్రాక్, స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్‌ల నిర్మాణం
- కృష్ణా తీరంలో మెరీనా వాటర్ ఫ్రంట్
- 112 వీధిశూల ప్లాట్లకు ప్రత్యామ్నాయ ప్లాట్ల కేటాయింపు
- మంత్రి నారాయణ వెల్లడి

6

## సోషల్ మీడియా సైకోలపై ఉక్కుపాదం

- విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు
- సద్విమర్శలను స్వాగతిస్తాం
- మహిళలపై అసభ్య పోస్టులపై నిఘా
- ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలపై అధ్యయనం
- సోషల్ మీడియాపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి నారా లోకేష్



4

## టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్...

# ఇదే అభివృద్ధి మంత్రం

- పోయిన బ్రాండ్ ఇమేజ్ పునరుద్ధరించాం
- 2026లోనూ పెట్టుబడుల ప్రవాహం ఏపీ వైపే ఉండాలి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్‌కు నాంది పలికాం
- సూర్యలంక బీచ్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- 14 సంస్థల ద్వారా 11,753 ఉద్యోగావకాశాలు
- ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ పోర్టల్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



అమరావతి (చైతన్యరథం): టీమ్ వర్క్‌తో చేయడం వల్లే 2025వ సంవత్సరంలో పెట్టుబడుల్లో ఉత్తమ ఫలితాలు సాధించామని... ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పని చేయాలని మంత్రులకు, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను 14వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో మొత్తంగా 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 8,35,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశం ప్రారంభం కాగానే మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేయగలిగామని సీఎంతో చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ ఇమేజ్ రాష్ట్రానికి తిరిగి వచ్చి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. గూగుల్, టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు చెప్పారు.

### ప్రజలపై భారాన్ని తగ్గించగలిగాం, సంతోషంగా ఉంది

విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశాం. యూనిట్‌కు 13 పైసలు చొప్పున విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ.3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయి. విద్యుత్ రంగంతోపాటు... వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయి. దావోస్ సదస్సుకు వెళ్లాం.. ఏపీ బ్రాండ్‌ను ప్రమోట్ చేయగలిగాం... విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగాం. ఏపీకి గూగుల్ ఏఐ డేటా సెంటర్ తీసుకురావడానికి మంత్రి లోకేష్ ఎంతో కృషి చేశారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలని సీఎం సూచించారు.


### ఐ ల్యాండ్ టూరిజం అభివృద్ధిపై ఫోకస్

బాపట్ల జిల్లా సూర్యలంక అత్యంత సురక్షతమైన బీచ్ ప్రాంతం. బీచ్ టూరిజంపై మాస్టర్ ప్లాన్ తయారు చేయండి. సూర్యలంక బీచ్ రిసార్ట్స్‌ను బ్రాండింగ్ చేయండి. సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధి చేయాలి. 15 కిలోమీటర్ల మేర క్లీన్ బీచ్ ఫ్రంట్ ఉండాలి. కాలుష్య రహిత ప్రాంతంగా సూర్యలంక బీచ్ ఫ్రంట్ ఉండాలి. సూర్యలంకతో పాటు సూళ్లూరుపేట వద్ద ఉన్న చిన్ని చిన్న ద్వీపాలను కూడా బీచ్ టూరిజం కింద అభివృద్ధి చేయవచ్చు. మాల్దీవుల తరహాలో ఐ ల్యాండ్ టూరిజం అభివృద్ధి చేసుకోవాలి. 25 వేల గదులు నిర్మించగలిగితే పర్యాటకుల్ని ఆకర్షించవచ్చు. టూరిజం కార్పొరేషన్ మరింత బలోపేతం కావాలి. సూర్యలంక ఏపీటీడీసీ రేటింగ్ పెరగాల్సిన అవసరం ఉంది. రాబోయే 15 ఏళ్లలో వెయ్యి కోట్ల రూపాయల ఆదాయం టూరిజం కార్పోరేషన్‌కు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. పాపికొండలు-పోలవరం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశంపై దృష్టి పెట్టండి. కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లు అత్యద్భుత పర్యాటక క్లస్టర్లుగా తయారవుతాయి. అనంతపురం నుంచి గండికోట వరకూ టూరిజం క్లస్టర్లలో కూడా పర్యాటకానికి అవకాశం ఉంది. తిమ్మమ్మ మర్రిమాను అతిపెద్ద మర్రిచెట్టు. గూగుల్ మ్యాపింగ్ చేయండి. ఈ చెట్టుకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఆవకాయ్ ఫెస్టివల్, ఫ్లెమింగో ఫెస్టివల్, గండికోట ఉత్సవాలు, విశాఖ అరకు ఉత్సవ్, సీ టూ స్కై, ఏపీ ట్రావెల్ మార్ట్‌లను ఘనంగా నిర్వహించండి. విశాఖ, అమరావతికి హోటళ్లు, ఆస్పత్రులు విద్యా సంస్థలు వచ్చేలా చూడండి. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలకు మాన్సాస్ ట్రస్ట్ తన భూములను విరాళంగా ఇచ్చేందుకు సిద్దంగా ఉంది. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం చెప్పారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో రైతులకు మేలు

మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తిరుపతి ప్రాంతానికి రావాల్సి ఉంది. అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. వివిధ రకాల వెరైటీలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తులు గ్లోబల్ మార్కెట్లకు వెళ్లాలి. వాల్యూ అడిషన్ జరిగితేనే రైతులకు గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలతో సమావేశం ఏర్పాటు చేయండి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్ కావాలి. ప్రస్తుతం రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్తులో ఉద్యాన ఉత్పత్తులు పెద్ద ఎత్తున పండే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావాలి. పాలసీల అమలు విషయంలో ఎలాంటి డీవియేషన్ ఉండేందుకు వీల్లేదు. అందరికీ సమానంగా అవకాశాలు అందాలి. పాలసీ నిబంధనల్లో ఎలాంటి మినహాయింపులూ ఉండకూడదు. కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ క్లస్టర్ సమీపంలో మరింత భూమిని పరిశ్రమల కోసం సిద్ధం చేయండి. ఎంప్లాయిమెంట్ పోర్టల్ కూడా త్వరలోనే అందుబాటులోకి రావాలి. స్పేస్ సిటీ కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరం అవుతాయి. మాకవరపాలెం వద్ద ఫుడ్ పార్క్ సహా అల్యూమినియం డౌన్‌స్ట్రీమ్ పరిశ్రమలు వచ్చేలా చూడండి. దీని కోసం ఇండస్ట్రియల్ పార్క్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

ఎస్ఐపీబీ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ఐటీ ఇన్ఫ్రాపోర్టల్ ను ప్రారంభించారు. 14వ ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.




### పెట్టుబడుల వివరాలివే...

- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో 14 సంస్థలకు చెందిన రూ. 19,391 కోట్ల పెట్టుబడులు, 11,753 ఉద్యోగ అవకాశాలకు ఆమోదం లభించింది. ఆమోదించిన పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలు:
- ఆర్జ కోస్టల్ రిసార్ట్స్-బాపట్ల జిల్లా-రూ. 187.58 కోట్లు-250 ఉద్యోగాలు
- సైవెన్, యూనిఫై కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 183.87 కోట్లు-196 ఉద్యోగాలు
- శుభం, ఇంద్రనీర్ కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 64.44 కోట్లు-100 ఉద్యోగాలు
- ఇస్కాన్-సత్యసాయి జిల్లా-రూ. 425.20 కోట్లు-1035 ఉద్యోగాలు
- సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్-అనంత జిల్లా -రూ. 200.82 కోట్లు-245 ఉద్యోగాలు
- నవ ఫుడ్ సెంటర్-తిరుపతి జిల్లా- రూ. 44.42 కోట్లు-500 ఉద్యోగాలు
- వెబ్ సోల్ రెన్యూవబుల్-నాయుడుపేట-రూ. 3538 కోట్లు-1980 ఉద్యోగాలు
- టాటా పవర్-నెల్లూరు జిల్లా-రూ. 6675 కోట్లు-1000 ఉద్యోగాలు
- రామ్ కో సిమెంట్స్-నంద్యాల జిల్లా-రూ. 1500 కోట్లు-300 ఉద్యోగాలు
- షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్-కడప జిల్లా-రూ. 5571 కోట్లు-5000 ఉద్యోగాలు
- ఎథిరియల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్-తిరుపతి జిల్లా-రూ. 578 కోట్లు-382 ఉద్యోగాలు
- పయనీర్ క్లీన్ యాంప్స్-చిత్తూరు జిల్లా-రూ. 159 కోట్లు-600 ఉద్యోగాలు
- రాధికా వెజిటబుల్స్ ఆయిల్స్-విజయనగరం జిల్లా-రూ. 234 కోట్లు-165 ఉద్యోగాలు
- రిలయెన్స్ కన్స్యూమర్స్-అనకాపల్లి జిల్లా-రూ. 30 కోట్లు.

# పర్యాటక శోభతో రాజధాని అమరావతి

- కృష్ణా తీరంలో మెరీనా వాటర్ ఫ్రంట్
- బ్లూ, గ్రీన్ సిటీగా అమరావతి
- ఖతార్ తరహాలో స్పోర్ట్స్ సిటీకి అధ్యయనం
- సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఆర్థికంగా బలోపేతంపై దృష్టి
- వీధిశూల ప్లాట్లకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు
- రాజధానిలో అనాథ మైనర్లకు పింఛన్లు
- 57వ సీఆర్డీఏ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ తీరాన్ని మెరీనా వాటర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. దీనికి సంబంధించి ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి అధ్యక్షతన మంగళవారం జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఆమోదాన్ని తెలియజేసింది. మెరీనా వాటర్ ఫ్రంట్‌లో భాగంగా జెట్టీలు, టూరిజం లీజర్ బోట్లు, ఫుడ్ ప్లాజాలు, ల్యాండ్ స్కేప్ పనులను పీపీపీ విధానంలో చేపట్టేందుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. వాటర్ ఫ్రంట్ రూపకల్పనకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్‌తో పాటు వాటర్ స్పోర్ట్స్ యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బ్లూ- గ్రీన్ సిటీగా అమరావతిని తీర్చిదిద్దే క్రమంలో అంతర్గత కాలువల నిర్మాణం, సుందరీకరణ పనులు జరగాలన్నారు. ప్రకాశం బ్యారేజీ ఎగువన నిర్మించే నూతన బ్యారేజ్‌తో రాజధానికి నీటి వనరులు సమకూరతాయని వివరించారు. కృష్ణానదికి ఇరు వైపులా అద్భుతమైన వాటర్ ఫ్రంట్ అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. నదిలో ఉన్న ఐ ల్యాండ్స్‌ను పర్యాటకపరంగా అభివృద్ధి చేసుకునే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు.

### రాజధానిలో అనాథ మైనర్లకు పెన్షన్

ల్యాండ్ పూలింగ్ స్కీంలో భాగంగా రాజధానిలో భూమి లేని నిరుపేదలకు ఇస్తున్న పెన్షన్లను మైనర్లయిన అనాథలకు కూడా వర్తింప చేసేందుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. ఇకపై తల్లిదండ్రులను కోల్పోయిన మైనర్లకు నెలకు రూ.5,000 చొప్పున పెన్షన్ రూపంలో అందిస్తారు. మరోవైపు ఏపీ సీఆర్డీఏలో పలు కేడర్లకు సంబంధించి మొత్తం 754 పోస్టులకు సంబంధించిన ర్యాటిఫికేషన్‌కు అథరిటీ ఆమోదం తెలిపింది. అలాగే, రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో 112 వీధిశూల కలిగిన ప్లాట్లకు బదులుగా మరోచోట ప్లాట్ల కేటాయింపునకు అంగీకరించింది. అయితే మ్యుటేషన్ అవ్వని, థర్డ్ పార్టీకి విక్రయించని ప్లాట్ల వరకు ఈ వెసులుబాటు కల్పించారు. రైతులకు ఏ ఇబ్బందీ లేకుండా చూడాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు.

### ఖతార్ తరహాలో స్పోర్ట్స్ సిటీకి అధ్యయనం

అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీఆర్డీఏ ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ మోడల్స్‌ను అధ్యయనం చేయాలని, ఆస్తులను సమకూర్చుకుని సుస్థిర ఆదాయం పొందేలా రెండు సంస్థలు ఎదగాలని సీఎం స్పష్టం చేశారు. స్పోర్ట్స్ సిటీ వంటి ప్రాజెక్టుల కోసం ఖతార్ మోడల్‌ను అధ్యయనం చేయాలన్నారు. అమరావతిలో చేపట్టిన రాజధాని నిర్మాణ పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, సీఎస్ విజయానంద్, పురపాలక-సీఆర్డీఏ-ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కొత్త పాస్ పుస్తకాలతో రైతుల్లో భరోసా

- ట్యాంపరింగ్‌కు తావులేదు... రికార్డులు సురక్షితం
- తప్పులు లేకుండా కొత్త పాస్ పుస్తకాలు
- గ్రామసభల్లో నిర్ధారించుకున్న తర్వాతే ముద్రణ
- రైతులకు నేరుగా పాస్ పుస్తకాలు అందజేత
- మీ భూమి-మీ హక్కు.. రైతులకు ప్రభుత్వ హామీ
- రెవెన్యూ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): రైతుల్లో నమ్మకం, భరోసా కల్గించేలా కొత్త పాస్ పుస్తకాలను అందచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తప్పులు లేకుండా రికార్డులను సరి చేసి కొత్త పాస్ పుస్తకాల పంపిణీ జరగాలని ఆదేశించారు. ఈ నెల 2వ తేదీ నుంచి మొదలైన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై మంగళవారం సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి, ఆ శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల్లో నమ్మకం, భరోసా .. భూ రికార్డుల్లో గతంలో జరిగిన తప్పులను సరిదిద్దాలి. కొత్త పాస్ పుస్తకాలను ముద్రించే ముందుగానే గ్రామసభల్లో ఆయా రైతుల నుంచి భూ వివరాలు నిర్ధారించుకోవాలి. ఆ తర్వాతే కొత్త పాస్ పుస్తకాలను ముద్రించాలి. రికార్డులను తారు మారు చేయడానికి ఆస్కారం లేని విధంగా కొత్త పాస్ పుస్తకాలను తీర్చిదిద్దాం. ఎవ్వరూ ట్యాంపర్ చేయకుండా, నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేయకుండా పాస్ పుస్తకాలను ముద్రించాలి. పాస్ పుస్తకాల ముద్రణలో ప్రభుత్వం తీసుకున్న జాగ్రత్తలను రైతులకు అర్థమయ్యేలా చెప్పాలని ముఖ్యమంత్రి సూచించారు.

### మీ భూమి-మీ హక్కు

మీ భూమి-మీ హక్కు. ఇది రైతులకు ప్రభుత్వం కల్పించే భరోసా. ప్రస్తుతం ఇస్తున్న కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా తమ భూమి భద్రంగా ఉందా.. లేదా.. అనే విషయాన్ని రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. రికార్డుల్లో ఏమైనా మార్పులు చేర్పులు చేస్తే... కచ్చితంగా భూ యజమాని అనుమతితోనే జరగాల్సి ఉంటుంది. రికార్డులు భద్రంగా ఉండేలా కొత్త పాస్ పుస్తకాలను ముద్రించాం. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను రైతులకు వివరించాలి. భవిష్యత్తులో రెవెన్యూ శాఖ ప్రమేయం లేకుండానే రైతులు వారికి అవసరమైన పాస్ పుస్తకాలను ఆన్ లైన్లో పొందే విధానాన్ని అమలు చేయాలి. ఈ క్రమంలో పూర్తి స్థాయిలో టెక్నాలజీని వినియోగించుకోవాలని సీఎం వివరించారు.

### 6.07 లక్షల పాస్ పుస్తకాల పంపిణీ

పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై సమీక్ష సందర్భంగా క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పంపిణీ విధానాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ నెల 2వ తేదీ నుంచి ఇప్పటి వరకు 6.07 లక్షల పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశామని సీఎంకు తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాల మీద రాజముద్ర, క్యూఆర్ కోడ్ వేయడంతోపాటు... మీ భూమి-మీ హక్కు, జై భారత్... జై తెలుగుతల్లి అనే నినాదాలు కూడా ముద్రించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# ఎస్‌హెచ్‌జీ ఉత్పత్తులకు బ్రాండింగ్

- మహిళా సంఘాలకు సుస్థిరాదాయమే లక్ష్యం
- సెర్ప్, మెప్మా విభాగాలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు బ్రాండింగ్ చేయాలని సెర్ప్ విభాగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలు తయారు చేస్తున్న 23 వేల పైచిలుకు వివిధ రకాల ఉత్పత్తులకు దేశీయంగా, అంతర్జాతీయంగా మార్కెటింగ్ చేసేందుకు వీలుగా ఈ బ్రాండ్ ఉపకరిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు. వ్యవస్థీకృతంగా ఈ ఉత్పత్తులను విక్రయించేందుకు వినూత్నంగా, విభిన్నంగా బ్రాండింగ్ చేయాలని స్పష్టం చేశారు. అరకు కాఫీ తరహాలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో బ్రాండ్ రూపొందిస్తే ఉత్పత్తులకు మరింత విలువ పెరుగుతుందని సూచించారు. ఈ వ్యవస్థీకృత విధానం వల్ల మహిళలకు ఆర్థిక ప్రయోజనం కలిగించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఎస్‌హెచ్‌జీ మహిళా



సంఘాలు, మైక్రో ఎంట్రప్రెన్యూర్స్‌కు ఆర్థిక సుస్థిరత వచ్చేలా ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్ జరగాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పశు సంవర్థకంతో పాటు సేవల రంగంలోనూ మహిళ సంఘాలు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. ఈ సమీక్షకు సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహా ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పాస్టర్లకు గౌరవవేతన బకాయిల చెల్లింపుపై

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): పాస్టర్లకు గౌరవ వేతన బకాయిల విడుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, పాస్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం సీఎంఓలో ముఖ్యమంత్రిని చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ముందు రోజే పాస్టర్స్‌కు గౌరవ వేతనం ఒక్కొక్కరికి రూ.60 వేలు అకౌంట్‌లో జమ చేయడం చాలా సంతోషకరమన్నారు.

పేదల సంక్షమమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 2024 డిసెంబర్ నుండి 2025 నవంబర్ మధ్య రాష్ట్రవ్యాప్తంగా 8427 పాస్టర్స్ కు రావలసిన 12 నెలల గౌరవ వేతనం రూ. 52 కోట్ల 40 లక్షలు నిధులు విడుదల చేసినందులకు సీఎం చంద్రబాబుకు పాస్టర్స్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయటంతో ఒక్కొక్క పాస్టర్ ఖాతాలో రూ.60 వేలు జమయ్యాయని తెలిపారు. క్రిస్మస్ పండుగ ముందుగా గౌరవ వేతనం పడినందుకు పాస్టర్స్ రెట్టింపు ఉత్సహంతో క్రిస్మస్ పండుగ చేసుకున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనే పాస్టర్లకు గౌరవేతనం ఇవ్వటం లేదని, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ముఖ్యమంత్రి చంద్రబాబు గౌరవ వేతనం ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ జె వి ప్రసాద రావు, బిషప్ పొన్నామటి బాబ్జి, నూజివీడు డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ టి ప్రభాకర్ రావు, పాస్టర్ ప్రేమ్ చంద్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సైకోలపై ఉక్కుపాదం

- విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు
- సద్విమర్శలను స్వాగతిస్తాం
- మహిళలపై అసభ్య పోస్టులపై నిఘా
- ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలపై అధ్యయనం
- సోషల్ మీడియాపై మంత్రుల బృందం సమావేశంలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): సోషల్ మీడియాలో కుట్ర పూరిత విద్వేష పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంగళవారం నిర్వహించిన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ యాక్ట్ 2000- సేఫ్ హార్బర్, బ్లాకింగ్ పవర్స్, ఐటీ రూల్స్ 2021 - కంప్లయన్స్ అండ్ ట్రేసబిలిటీ, డీపీడీపీ యాక్ట్- 2023 డేటా ప్రొటెక్షన్ ఫ్రేమ్ వర్క్, జ్యుడీషియల్ సేఫ్ గార్డ్స్ - ఫ్రెష్ స్పీచ్ అండ్ ప్రైవసీలపై చర్చించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలను స్వాగతిస్తాం, ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. ఏఐ ఆధారిత డీప్ ఫేక్ అసభ్య కంటెంట్‌ను అరికట్టాలి, నిర్ణీత వయసు ఆధారితంగానే సోషల్ మీడియాకు వచ్చేలా నిబంధనలు రూపొందించాలి. మహిళలపై అవమానకర, అసభ్య పోస్టులు పెట్టే వారిపై నిఘా పెట్టాలి. ప్రజాభీష్టాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు, అదే సమయంలో ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరుతో ఆర్గనైజ్డ్‌గా దురుద్దేశపూర్వక పోస్టులు పెడుతున్నారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించం. ప్రతిపక్షాలు ధర్నా చౌక్ లాంటి ప్రదేశాల్లో నిరసన తెలియజేయడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తుంది. గతంలో జ్యుడీషియరీ తోపాటు కొంతమందిని టార్గెట్ చేసి అసభ్య పోస్టులు పెట్టారు. విదేశాల్లో ఉండి అభ్యంతరకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేస్తాం. ఇందు కోసం బలమైన లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు పోస్టుల కట్టడికి కేంద్ర ప్రభుత్వం సహయోగ్ ఇంటిగ్రేషన్ పోర్టల్ ప్రవేశ పెట్టింది. మాజీ ముఖ్యమంత్రి భార్యపై పోస్టు చేస్తే మా పార్టీ వాడైనా జైలుకు పంపించాం. వ్యక్తిత్వ హననం, వ్యక్తిగతమైన వ్యాఖ్యలు, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తాం. సోషల్ మీడియాలో సెకన్ల వ్యవధిలో కంటెంట్ వ్యాప్తి చెందుతోంది. ఫలితంగా వెను వెంటనే ప్రభావం చూపుతుంది. కాంట్రవర్సీ ఎక్కువ గా జనంలోకి వెళుతోంది. ఉద్దేశపూర్వకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై నిఘా పెట్టాలి. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో అమలు చేస్తున్న చట్టాలను అధ్యయనం చేయాలి. ఆస్ట్రేలియా, ఈయూ, యూకేలలో ఇండిపెండెంట్ రెగ్యులేషన్స్ అమలు చేస్తూ హెవీ పెనాలిటీస్ విధిస్తున్నారని చెప్పారు.

హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ... సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి కేసు నమోదు, చార్జిషీటుకు సమయం పడుతోందన్నారు. సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ చేయాల్సిన అవసరం ఉంది. నెలరోజుల్లో చార్జిషీటు ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలి. అటువంటి వ్యక్తుల సోషల్ మీడియా ఎకౌంట్లను సస్పెండ్ చేయడంపై దృష్టిపెట్టాలి. రిటైర్డ్ జడ్జిలు, న్యాయకోవిదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని లీగల్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రస్థాయి కోఆర్డినేషన్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్) సైబర్ క్రైమ్ ఇన్‌చార్జి కుమార్, సీహెచ్ వెంకటేశ్వర్లు (డిప్యూటీ సెక్రటరీ, లా డిపార్ట్ మెంట్), పి.కిరణ్‌కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ అండ్ పిఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా అండ్ డిజిటల్ మీడియా, డిజిటల్ కార్పొరేషన్), ఒ.మధుసూదన (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, ఐ అండ్ పిఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాక్షిపై పరువు నష్టం కేసు..

# నేడు విశాఖ కోర్టుకు మంత్రి లోకేష్

- మూడోసారి క్రాస్ ఎగ్జామినేషన్
- విశాఖ 12వ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టుకి హాజరవుతున్న మంత్రి
- తప్పుడు రాతలపై పరువునష్టం దావా వేసిన లోకేష్

అమరావతి (చైతన్యరథం): సాక్షి పత్రిక తప్పుడు రాతలపై వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్‌కి మంత్రి నారా లోకేష్ ఈ నెల 7వ తేదీన (బుధవారం) హాజరు కానున్నారు. ఈ కేసులో ఇప్పటికే రెండు దఫాలు క్రాస్ ఎగ్జామినేషన్స్ పూర్తికాగా, 3వ సారి లోకేష్ హాజరవుతున్నారు.

చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి - శీర్షికతో 2019, అక్టోబర్ 22న సాక్షి పత్రికలో అసత్యాలు, కల్పితాలతో ఓ కథనం ప్రచురించారు. అవాస్తవాలతో, ఉద్దేశపూర్వకంగా తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఈ కథనం ప్రచురించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా సాక్షి పత్రికకి రిజిస్టర్ నోటీసు పంపించారు. అయినప్పటికీ సాక్షి ఎటువంటి సహేతుకమైన సమాధానం ఇవ్వనందున నారా లోకేష్ పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం ప్రచురించారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని సాక్షిలో ప్రచురించిన తేదీల్లో అసలు విశాఖలోనే లేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆహ్వానం మీద వచ్చే అతిథులకు కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్టని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

గతంలో మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్ట్‌లో ఎటువంటి ప్రొటోకాల్ సౌకర్యాలు స్వీకరించలేదని స్పష్టం చేశారు. ఈ కేసులో మంత్రి లోకేష్ తరపున సీనియర్ న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు, ఎస్వీ రమణ హాజరవుతున్నారు.

చైతన్యరథం

# బ్లో అవుట్ బాధితులకు అండగా నిలవండి

- కాలిన కొబ్బరి చెట్లకు పరిహారం
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఇంకా అదుపులోకి రాని మంటలు
- తీవ్రంగా శ్రమిస్తున్న ఓఎన్జీసీ నిపుణులు
- మరో నాలుగు రోజులు పట్టే అవకాశం



అమరావతి (చైతన్యరథం): డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండలో జరిగిన బ్లోఅవుట్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులను, గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు, ప్రజల రక్షణకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, ఇతర అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాద స్థలంలో ప్రస్తుత పరిస్థితి, ప్రజల రక్షణకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారని.. వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితి వివరించి అండగా నిలవాలని సూచించారు. సమస్య పూర్తిగా తీరే వరకు ఇళ్లు, ఊళ్లు వదిలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలని సూచించారు. అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశం నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### అదుపులోకి రాని మంటలు

ఇరుసుమండలో బ్లోఅవుట్ వద్ద మంటలు ఇంకా పూర్తి స్థాయిలో అదుపులోకి రాలేదు. ఓఎన్జీసీ సాంకేతిక సిబ్బంది ఆధ్వర్యంలో నియంత్రణ చర్యలు కొనసాగుతున్నాయి. అమలాపురం ఎంపీ హరీశ్ మాధుర్ ఈ ఘటనపై మాట్లాడారు. ప్రస్తుతం మంటలను అదుపు చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. బాధితులకు అన్ని సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనుక్షణం పరిస్థితిని సమీక్షస్తున్నట్లు చెప్పారు.

బ్లోఅవుట్‌లో మంటలను పూర్తి స్థాయిలో అదుపులోకి తెచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది సహా అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమహేంద్రవరం, నర్సాపురం ఓఎన్జీసీ బృందాలు రంగంలోకి దిగి.. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారు. సోమవారంతో పోలిస్తే కాస్త తీవ్రత తగ్గిందని, ఘటనా స్థలిలో ఫైర్ ఫైటింగ్ చేస్తున్నామని ఓఎన్జీసీ అధికారులు చెబుతున్నారు.

మరో వైపు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లో అవుట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. కూలెంట్ ద్రవం ఉపయోగించి మంటలు అదుపుచేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. వెల్ క్యాపింగ్‌కు ఇంకా పరిస్థితులు అనుకూలించడంలేదు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక.. ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులు అనే అంశంపై చర్చించి చర్యలుంటాయని నేతలు చెబుతున్నారు.

ఓఎన్‌జీసీ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఇరుసుమండలో బ్లోఅవుట్ మంటల తీవ్రత తగ్గిందన్నారు. మరో 4 రోజుల్లో మంటలు పూర్తిగా అదుపులోకి వస్తాయన్నారు. నిబంధనల మేరకు నష్టాలు అంచనా వేసి బాధితులకు పరిహారం అందజేస్తామన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన గ్రేట్ గ్రీన్‌వాల్

- తీర ప్రాంత అడవుల రక్షణ, ఆక్రమణల నిరోధంపై దృష్టి
- 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- నిర్దేశిత లక్ష్యలకు అనుగుణంగా పనుల్లో కచ్చితమైన పురోగతి కనబడాలి
- నెలాఖరులోపు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలి
- సచివాలయంలో అటవీశాఖపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): తీర ప్రాంత అడవుల రక్షణ.. ఆక్రమణల నిరోధానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ.. గ్రేట్ గ్రీన్ వాల్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జనవరి నెలాఖరులోపు అందుకు సంబంధించి ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తీర ప్రాంతం వెంబడి ఉన్న మొక్కలకు భద్రత కల్పించడం, అటవీ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూసే బాధ్యతను తీర ప్రాంత నివాసిత సమాజాలకు అప్పగించాలని తెలిపారు. రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు వ్యక్తిగతంగా నిర్దేశించిన లక్ష్యల్లో ఒకటని, ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. అనుబంధంగా ఉండే అన్ని ప్రభుత్వ శాఖలతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మంగళవారం వెలగపూడి, సచివాలయం 2వ బ్లాక్ లోని క్యాంపు కార్యాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో పవన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "భారత దేశంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. సుమారు 974 కిలోమీటర్ల పొడవు ఉన్న తీర ప్రాంతాన్ని విపత్తుల నుంచి రక్షించడంతోపాటు రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. తీర ప్రాంతం మొత్తాన్ని 5 కిలోమీటర్ల వెడల్పు పచ్చదనంతో నింపేయాలి. ఆ పరిధిలో మడ, సరుగుడు, తాటిచెట్లు లాంటి మొక్కలతో నింపేసి తుపానులు లాంటి విపత్తుల నుంచి తీర ప్రాంతానికి, తీర ప్రాంతం వెంబడి ఉన్న ఆవాసాలకు రక్షణ కల్పించాలి. ఇప్పటికే మన కోస్తా తీరం వెంబడి 402 కిలోమీటర్ల పరిధిలో 500 మీటర్ల వెడల్పున అటవీ శాఖ మొక్కలు నాటి, వాటి సంరక్షణ చర్యలు చేపడుతోంది. మిగిలిన భూముల్లో కోస్టల్ రెగ్యులేటరీ జోన్ పరిధిలో ఉన్న భూ విస్తీర్ణం ఎంత? అందులో అటవీ శాఖ పరిధిలో ఎంత ఉంది? ప్రైవేటు సంస్థలు, వ్యక్తుల చేతులో ఉన్న భూమి ఎంత? అన్న అంశాలపై అధ్యయనం జరిపాలన్నారు.

### మూడు దశల్లో గ్రేట్ గ్రీన్ వాల్

గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును మూడు దశల్లో ముందుకు తీసుకువెళ్లాలి. మొదటి దశలో కోస్తా ప్రాంతానికి ఆనుకుని ఉండే ప్రాంతం మొత్తం మొక్కలు పెంచాలి. మలి దశలో తీర ప్రాంతానికి ఆనుకుని ఉండే కాలువలు, రోడ్లు, డొంకల వెంబడి మొక్కలు నాటాలి. చివరి దశలో వ్యవసాయ భూముల్లో రైతులకు కూడా ఉపయోగపడే విధంగా మొక్కలు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. మిష్టీ (Mangrove Initiative for Shoreline Habitats & Tangible Incomes), కాంపా (Compensatory Afforestation Fund Management and Planning Authority), గ్రీన్ క్లైమెట్ ఫండ్‌తోపాటు సీఎస్ఆర్ నిధులు, ఉపాధి హామీ నిధులతో పెద్ద ఎత్తున చెట్లు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. స్థానిక సమాజాలను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తూ.. ఉన్న మొక్కలను రక్షంచడం, తీర ప్రాంతం వెంబడి ఆక్రమణలను నిరోధించడంపై దృష్టి సారించాలని పవన్ దిశా నిర్దేశం చేశారు.

### 50 శాతం గ్రీన్ కవర్ ప్రతిష్టాత్మక కార్యక్రమం

50 శాతం గ్రీన్ కవర్ మనకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి అప్పగించిన కార్యక్రమం. దాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత నాతోపాటు అందరిపైనా ఉంది. గ్రీన్ వాల్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తే గ్రీన్ కవర్ కూడా పెంచినవారమవుతాం. జిల్లాల వారీగా ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖలన్నింటినీ భాగస్వామ్యం చేయాలి. మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలి. అటవీశాఖతో పాటు ఉద్యానశాఖ, నీటిపారుదల, గిరిజన సంక్షమ శాఖ, హెచ్.ఆర్.డి., పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి తదితర విభాగాల సమన్వయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి. వారం వారం లక్ష్యాలకు అనుగుణంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి. గ్రీన్ వాల్, గ్రీన్ కవర్ పనుల్లో కచ్చితమైన పురోగతి కనబడాలని పవన్ ఆదేశించారు.

### నోటిఫై కాని మడ అడవుల గుర్తింపునకు కృషి

రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఎకరాల విస్తీర్ణంలో నోటిఫై కాని మడ అడవులు ఉన్నట్టు శాటిలైట్ ద్వారా గుర్తించాం. ఆ పది వేల ఎకరాలు కూడా నోటిఫై చేసి అటవీ శాఖకు అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ముందుగా అటవీశాఖ పరిధిలో లేని ఈ మడ విస్తీర్ణంలో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. మడ అడవుల రక్షణతోపాటు గ్రేట్ గ్రీన్ వాల్ ఆవశ్యకతపై తీర ప్రాంత ప్రజలు, నాయకులకు ప్రత్యేక అవగాహక కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రీన్ వాల్, గ్రీన్ కవర్‌లో భాగస్వామ్యం కావాల్సిన ప్రతి శాఖ విడివిడిగా సమీక్షలు ఏర్పాటు చేయాలి. అన్ని శాఖల సమన్వయంతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లాలి. ఈ ప్రక్రియ మొత్తం జనవరి నెలాఖరులోపు పూర్తి చేయాలని పవన్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖల ప్రధాన కార్యదర్శి క్రాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారుడు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, అడిషనల్ పీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ప్రొద్దుటూరు నియోజక వర్గం గ్రామీణ రోడ్లకు రూ.10 కోట్లు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ప్రొద్దుటూరు శాసన సభ్యులు వరదరాజుల రెడ్డి గారు కలిశారు. మంగళవారం వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా పంట పొలాల మధ్య రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని కోరారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలో పండ్ల తోటలు అధికంగా ఉన్న నేపథ్యంలో రోడ్డు సౌకర్యం కల్పిస్తే మార్కెటింగ్ సదుపాయాలు మెరుగవుతాయని, ప్రొద్దుటూరు హార్టికల్చర్ హబ్‌గా ఎదుగుతుందని వివరించారు. సాస్కీ పథకం కింద ఇప్పటికే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ. 10 కోట్లు కేటాయించినట్టు పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో మరిన్ని నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# విశాఖ చేరుకున్న మంత్రి నారా లోకేష్



- ఘనస్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, నాయకులు

- టీడీపీ కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి

విశాఖపట్నం (చైతన్యరథం): సాక్షి పత్రిక తప్పుడు రాతలపై పరువునష్టం కేసులో 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం విశాఖ చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు మంగళవారం విమానాశ్రయంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ మంత్రి ఆప్యాయంగా పలకరించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఫోటోలు దిగారు. అనంతరం విశాఖ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అందరితో కలిసి ఫోటోలు దిగారు.















## రాజధానిలో రెండో విడత భూ సమీకరణ..

# నేటినుంచి గ్రామసభలు

- తొలి రోజు యండ్రాయి, వడ్డమాను గ్రామాల్లో నిర్వహణ
- రాజధానిలో రైల్వే ట్రాక్, స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్‌ల నిర్మాణం
- కృష్ణా తీరంలో మెరీనా వాటర్ ఫ్రంట్
- 112 వీధిశూల ప్లాట్లకు ప్రత్యామ్నాయ ప్లాట్ల కేటాయింపు
- మంత్రి నారాయణ వెల్లడి




అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి ప్రాంతంలో రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీల నిర్మాణం కోసం 7 గ్రామాల్లో భూ సమీకరణకు బుధవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ తెలిపారు. తొలిరోజు యండ్రాయి, వడ్డమాను గ్రామాల్లో భూ సమీకరణపై గ్రామసభలు నిర్వహించనున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన 57వ సీఆర్డీఏ అథారిటీ సమావేశ వివరాలను మంత్రి నారాయణ సచివాలయంలోని ప్రచార విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజధాని అమరావతిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్ కోసం గ్రామసభలు నిర్వహించేందుకు సమావేశం ఆమోదం తెలిపిందన్నారు. ఏపీ సీఆర్డీఏలో 754 పోస్టులు జీవో 81 ద్వారా 2015 ఏప్రిల్ లోనే శాంక్షన్ అయి ఉన్నాయని, వీటిలో రెగ్యులర్, కాంట్రాక్ట్, తదితర పోస్టులు ఉన్నాయని, వీటి భర్తీకి మార్పులు, చేర్పులతో అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు. అలాగే రాజధాని ప్రాంతంలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్ అందుకునే వారిలో 7గురు తల్లితండ్రులు లేని అనాథ మైనర్ లు ఉన్నారని వారికి పెన్షన్ మంజూరు కు అనుమతి లభించిందన్నారు. వాస్తు ప్రకారం వీధి శూల ఉన్న 112 కమర్షియల్ ప్లాట్స్‌కి మార్చుకునే వెసులుబాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఒకవేళ ప్లాట్ అలాట్ అయిన లబ్ధిదారుడు మరోకరికి ఆ ప్లాట్ ను అమ్మకం చేస్తే వారికి ఈ ప్లాట్ లు మార్చుకునే అవకాశం ఉండదన్నారు. కృష్ణా రివర్ ఫ్రంట్ మెరీనా కోసం ఒక ఎకరా భూమి ని టూరిజం పాలసీ కింద ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

సీడ్ యాక్సిస్ రోడ్ మార్గంలో మంగళగిరి రోడ్ కు కనెక్టవిటీకి మధ్యలో 4.5 ఎకరాల భూమి ఇప్పటి వరకు ల్యాండ్ పూలింగ్ కు ఆయా రైతులు ఇవ్వలేదని మంత్రి నారాయణ తెలిపారు. ఫిబ్రవరి లోపు స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందని, సీడ్ యాక్సిస్ రోడ్ నిర్మాణం వేగవంతం చేయడంలో భాగంగా ఆ 4.5 ఎకరాల భూమికి భూ సేకరణకు నోటీసులు ఇవ్వనున్నామని వివరించారు. నిబంధనల మేరకు ఆ భూమిని తీసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ చేసిన 34వేల ఎకరాల భూమిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. 4026 అధికారుల భవనాల నిర్మాణం వేగం పుంజుకుందన్నారు. 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్స్, అసెంబ్లీ, హైకోర్టు పనులు నిర్ణయించుకున్న గడువులోపు పూర్తి చేస్తామన్నారు. అమరావతికి మరింత గుర్తింపు రావడానికి ఈ ప్రాంతంలో స్మార్ట్ ఇండస్ట్రీస్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు.

రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీల నిర్మాణం కోసం 7 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేయనున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ అనంతరం ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామన్నారు. వాటిలో ముఖ్యంగా రెండు వరుసల రహదారులు, అండర్ గ్రౌండ్ కేబుల్స్, వాటర్ లైన్స్, తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వడ్డమాను, హరిచంద్రాపురం, పెద్దపరిమి గ్రామాల పరిధిలోని 9097 .56 ఎకరాల పట్టాభూమి, 7.01ఎకరాల అసైన్డ్ భూమి, అదేవిధంగా పల్నాడు జిల్లాలోని నాలుగు గ్రామాల్లో మొత్తం 7465 ఎకరాలు పట్టా భూమి, 97 ఎకరాల అసైన్డ్ మొత్తంగా 16,666.57 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ కింద తీసుకుంటున్నామని వివరించారు. రైతులకు ఇచ్చే ప్లాట్లు, మౌలిక వసతుల కల్పన తదుపరి మిగిలిన 2500 ఎకరాల భూమిలో స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్ కు వినియోగిస్తామన్నారు.

పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణంలో పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని నాలుగు రెవెన్యూ గ్రామాల్లో భూములు తీసుకోవడంపై ఈ ప్రాంత రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. స్వచ్ఛందంగా రైతులు ల్యాండ్ పూలింగ్‌కు ముందుకు వస్తున్నారన్నారు. రైతులనుండి ఇటువంటి సానుకూల స్పందన రావటం శాసనసభ్యుడిగా నాకు సంతోషదాయకమని, ల్యాండ్ పూలింగ్ పై అవగాహన కోసం 10 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాన్ని రైతులు స్వాగతించారన్నారు.

ప్రస్తుతం వైకుంఠపురం, పెద్దమద్దూరు, యండ్రాయి, కర్లపూడి గ్రామాల్లో నోటిఫికేషన్ ప్రకటించారు. ఈ నాలుగు గ్రామాల్లో 9500 ఎకరాల్లో రెవెన్యూ ల్యాండ్ ఉంటే రైతులకు చెందిన భూమి 7500 ఎకరాలు ఉందన్నారు. బుధవారం నిర్వహించే గ్రామ సభలో యండ్రాయిలోని 1900 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్‌లో ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుందని తెలిపారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ 57వ సీఆర్డీఏ అథరిటీ సమావేశంలో ముఖ్యమైన 5 అంశాలపై నిర్ణయం తీసుకున్నారన్నారు. వాటిలో ప్రధానమైనవి ఏపీ సీఆర్డీఏలో 754 పోస్టుల ర్యాటిఫికేషన్‌కు అథారిటీ ఆమోదం తెలపడం జరిగిందన్నారు. రాజధాని ప్రాంతంలో భూమి లేని నిరుపేద అనాథ చిన్నారులకు పెన్షన్ అందించడం, రివర్ ఫ్రంట్ ఏరియాలో మెరైన్ కోసం ఒక ఎకరా భూమి శాంక్షన్ చేయడానికి ఆమోదం లభించిందన్నారు. వీధి శూల ఉన్న 112 ప్లాట్లను మార్చడానికి అనుమతి లభించిందన్నారు.

## వైసీపీ దొంగలకు సింహస్వప్నం కొమ్మారెడ్డి పట్టాభిరామ్...

### 40ఏళ్ల తర్వాత లోకేష్ నేతృత్వాన పార్టీలోకి మళ్లీ యువరక్తం...!

# సిబిఎన్ బ్రాండ్‌తోనే పెట్టుబడుల ప్రవాహం!



**కొమ్మరెడ్డి పట్టాభిరామ్**
**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్**



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

జగన్మోహన్‌రెడ్డి రాక్షసపాలనలో నాపై మూడుసార్లు దాడులకు పాల్పడి, అంతమొందించాలని చూశారు, చంద్రబాబునాయుడు గారు అండదండలవల్లే వల్లే బతికి బయటపడ్డా, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటానని అంటున్నారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్. గత ప్రభుత్వ అడ్డగోలు దోపిడీ పర్వాన్ని ఎప్పటికప్పుడు ఆధారాలతో సహా ఎండగడుతూ రాజకీయ ప్రత్యర్థులకు సింహస్వప్నంగా మారి వారికి కంటిమీద కునుకులేకుండా చేశారు. పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు మండలం పోతునూరులో సాంప్రదాయ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన పట్టాభిరామ్ తాత కొమ్మారెడ్డి వెంకట పట్టాభిరామయ్య ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు సుందరయ్య గారితో కలసి ఉద్యమాల్లో పనిచేశారు. హొటల్ మేనేజ్ మెంట్ చదివిన పట్టాభి...22వ ఏటే వ్యాపారంలోకి దిగి యంగెస్ట్ ఎంటర్ ప్రెన్యూర్ గా నిలిచారు. 2011లో ప్రపంచంలోనే అతి పొడవైన దోశ తయారుచేసి గిన్నెస్ రికార్డు సాధించారు. 15ఏళ్లపాటు హాస్పటాలిటీ వ్యాపారరంగంలో ఉన్న పట్టాభి... కృష్ణాజిల్లా హొటల్స్ అసోసియేషన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్, ఒలింపిక్ అసోసియేషన్లలో వివిధ హొదాల్లో పనిచేశారు.రాష్ట్ర విభజన సమయంలో సమైక్యాంధ్ర ఉద్యమ నేతలు అశోక్ బాబు, విద్యాసాగర్ తో కలసి కో కన్వీనర్ గా కీలకపాత్ర వహించారు. 2009 కృష్ణానది వరదల సమయంలో రోజుకు 20వేలమందికి 3వారాలపాటు భోజనం సమకూర్చి.. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చేతులమీదుగా సన్మానం పొందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలివిడతలోనే స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఫైర్ బ్రాండ్ నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అంతరంగం ఆయన మాటల్లోనే...!

### చంద్రబాబు పాదయాత్ర నుంచే రాజకీయాల్లోకి!

చంద్రబాబు గారు 2012 అక్టోబర్ 2వతేదీన వస్తున్నా మీ కోసం పాదయాత్ర ప్రారంభించిన నాటి నుంచే నేను పూర్తిస్థాయి రాజకీయాల్లోకి వచ్చాను. అంతకుముందు సాధారణ కార్యకర్తగా 1995నుంచి ప్రతి ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేశాను. విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి, ఒంగోలు, కడప మహానాడు సందర్భంగా వివిధ కమిటీల్లో సేవలందించాను. 2014 ఎన్నికల సమయంలో విజయవాడ పార్లమెంటు చీఫ్ ఎలక్షన్ ఏజంట్ గా వ్యవహరించాను. విజయవాడ నగర అనుబంధ విభాగాల ఇన్ ఛార్జిగా 15 అనుబంధ విభాగాలను బలోపేతం చేశాను. 2017లో విజయవాడ అర్బన్ ప్రధాన కార్యదర్శిగా నగరంలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు నావంతు కృషిచేశాను. పార్టీ అధికార ప్రతినిధిగా వేలాది టివి చర్చా కార్యక్రమాల్లో పాల్గొన్నాను. 2015లో ఎల్ విఆర్ ప్రసాద్ పార్టీ మీడియా ఇన్చార్జిగా పనిచేస్తున్న సమయంలో చంద్రబాబు గారు టివిలో నేను పాల్గొన్న ఒక డిబేట్ చూసి నన్ను ప్రశంసించి అధికార ప్రతినిధిగా నియమించారు. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా కార్మిక యూనియన్లను సమన్వయం చేసే బాధ్యతను నాకు అప్పగించారు. ఆ ఎన్నికల్లో పార్టీ అధికార ప్రచార రథలను నేనే డిజైన్ చేశాను. వివిధ కారణాల వల్ల అప్పట్లో పార్టీ ఓటమి పాలైంది. 2019 మే 23వతేదీన ఫలితాలు వచ్చి, కేవలం 23స్థానాలకే పరిమితమైనపుడు పార్టీ వాయిస్ విన్పించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఒకేరోజు 8 ఛానళ్ల చర్చల్లో పాల్గొని ప్రజాభీష్టాన్ని గౌరవించి బాధ్యత గల ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని చెప్పాను. 2019లో మంగళగిరిలో పార్టీ కార్యాలయం ప్రారంభమైనప్పటి నుంచి నాలెడ్జి సెంటర్ తో సమన్వయం చేసే బాధ్యతను బాబు గారు నాకు అప్పగించారు.

### అయిదేళ్లలో 3సార్లు దాడులు చేశారు

వైసిపి అయిదేళ్ల పాలనలో 3సార్లు నాపై భౌతిక దాడులకు తెగబడ్డారు. 2020 నవంబర్ లో మా ఇంటిపై దాడిచేసి, వాహనాలను ధ్వంసం చేశారు. 2021 ఫిబ్రవరిలో 15మంది నాపై భౌతిక దాడి చేశారు. 2021 అక్టోబర్ జగన్ పాలనలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా మాట్లాడినందుకు మా ఇంటిపై దాడిచేయడమేగాక, పార్టీ కేంద్రకార్యాలయంపై కూడా దాడులు చేశారు. చంద్రబాబు గారు అండదండలవల్లే నేను బతికి బయటపడ్డాను. 2023 ఫిబ్రవరిలో గన్నవరంలో వంశీ నేతృత్వంలో పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడంతోపాటు నాపై హత్యాయత్నం చేశారు. 200మందికి పైగా గూండాలతో నాపై దాడిచేయగా, డ్రైవర్, గన్ మెన్ సాయంతో తప్పించుకున్నాను. అయితే పోలీసులు నాపై ఎదురుకేసు పెట్టి తోట్లవల్లూరు స్టేషన్ కు తీసుల్లి థర్డ్ డిగ్రీతో చిత్రహింసలు పెట్టారు. రెండుసార్లు నాపై తప్పుడు కేసులు పెట్టి రాజమండ్రి జైలు స్నేహబ్లాక్ లో నిర్బంధించారు. పార్టీ అధినేత చంద్రబాబుపై కూడా అక్రమ కేసు బనాయించి అదే బ్లాక్ లో పెట్టారు. బాబు గారిని అరెస్టు చేసినపుడు ఏవిధంగా ఆయనపై తప్పుడు కేసులు పెట్టింది పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించాను. అయిదేళ్ల అరాచక పాలన తర్వాత రాష్ట్రప్రజలు ఇప్పుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. జగన్ హయాంలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులను తలపించారు. ఆనాడు భయం, అభద్రతా భావానికి గురైన ప్రజలు ప్రశాంత జీవనం కావాలని కోరుకొని అత్యధిక మెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించు కున్నారు. ఇప్పుడు ఎవరి ఆస్తులు కబ్జా అవుతాయన్న భయం లేదు.






### చంద్రబాబు వల్లే ఎపి బ్రాండ్ పునరుద్ధరణ

జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన తర్వాత చంద్రబాబు గారి నేతృత్వాన గత 18నెలల్లో ఎపి బ్రాండ్ ను పునరుద్ధరించారు. ఈ ఏడాది 9నెలల్లో దేశం మొత్తమ్మీద వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం సాధించి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నెస్ ను చేతల్లో చూపించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టిసిఎస్, రిలయన్స్ వంటి బడాసంస్థలను రాష్ట్రానికి రప్పించగలిగారు. భారీపెట్టుబడులు రాష్ట్రానికి రావడంలో యువనేత లోకేష్ కీలకపాత్ర వహించారు. గతంలో జగన్ రెడ్డి సిఎంగా ఉన్నపుడు వ్యక్తిగత విదేశీ పర్యటనల కోసం రూ.220 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, ఒక్కరూపాయి పెట్టుబడి తేలేదు. చంద్రబాబు, లోకేష్ లు అమెరికా, దావోస్, సింగపూర్, ఆస్ట్రేలియాల్లో పర్యటించి పెద్దఎత్తున పెట్టుబడులను రప్పించారు. గత పాలకులు రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయికి అడ్డాగా మారిస్తే, నేడు పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేశారు. ఇటీవల వైజాగ్ లో నిర్వహించిన సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ లో గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.13.5లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి రికార్డు సృష్టించారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన 20లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చేందుకు యువనేత లోకేష్ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు.

### పార్టీలోకి యువరక్తం రావాల్సిందే!

అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి 43ఏళ్లు పూర్తయింది. అప్పట్లో యువకులుగా ఉన్న అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు, అశోక్ గజపతిరాజు వంటి ఎందరినో రాజకీయాల్లోకి తెచ్చారు. నాలుగుదశాబ్దాల తర్వాత యువనేత నారా లోకేష్ మళ్లీ ఇప్పుడు కొత్తరక్తాన్ని నింపి పార్టీని మరో నాలుగు దశాబ్దాలు ముందుకు నడిపేందుకు కృషిచేస్తున్నారు. కేవలం యువకులనే కాకుండా బిసిలు, మహిళలకు పెద్దపీట వేస్తూ సరికొత్త ఒరవడి సృష్టిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువరక్తాన్ని ప్రోత్సహించడం ఆహ్వానించదగ్గ పరిణామమే. లోకేష్ సమయస్ఫూర్తి, వేగవంతమైన నిర్ణయాలను దేశప్రధాని సైతం ప్రశంసించి, రెండుమార్లు డిల్లీకి ఆహ్వానించారు. తండ్రికి తగ్గ తనయుడిగా పనితీరు కనబరుస్తూ మాలాంటి యువతరానికి మార్గదర్శకత్వం వహిస్తున్నారు.

### త్వరలో డంప్ యార్డు ఫ్రీ స్టేట్‌గా ప్రకటిస్తాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత కీలకమైన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలను నాకు అప్పగించారు. 2014లో స్వచ్ఛభారత్ మిషన్‌పై చంద్రబాబు కన్వీనర్‌గా జాతీయస్థాయిలో 9రాష్ట్రాల ముఖ్య మంత్రులతో ఏర్పాటైన కమిటీ ఒక నివేదిక ఇచ్చింది. ఆ రిపోర్టు ఆధా రంగా క్లీన్ అండ్ గ్రీన్ లక్ష్యలను సాధించేందుకు రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటైంది. రాష్ట్రాభివృద్ధిలో పారిశుధ్యం, పరిశుభ్రత కూడా ముఖ్యమైనపాత్ర పోషిస్తాయి. నేను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టాక మంత్రి నారాయణగారి నేతృత్వంలో గత ప్రభుత్వం వదిలివేసి వెళ్లిన 85లక్షల టన్నుల చెత్తను ప్రాసెస్ చేశాం. ఫేజ్-2లో దానంతటినీ డిస్పోజ్ చేసి త్వరలోనే ఎపిని డంప్ యార్డు ఫ్రీ స్టేట్‌గా ప్రకటిస్తాం.గత 18నెలల్లో రాష్ట్రపతి చేతులమీదుగా తమ కార్పొరేషన్ 5 అవార్డులు అందుకోవడం ఆనందంగా ఉంది. రాష్ట్రంలో చెత్తపేరుకోకుండాచేసేందుకు 75వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు, 4వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటుచేశాం. 2వేలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాలతోచెత్తను శుభపర్చే కార్యక్రమానికి శ్రీకారంచుట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛరథాలను ఏర్పాటుచేశాం,12వేలకు పైగా ట్రై సైకిల్స్, ఇతర వాహనాల ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర డేగా ప్రకటించి,స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర పేరిట పెద్దఎత్తున అవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. చంద్రబాబు గారే బ్రాండ్ అంబాసిడర్. ఎఫ్ఎస్ టిపిలు, సిబిజి ప్లాంట్ల ద్వారా వేస్ట్ టు జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌పై దృష్టిసారించాం.





# రూరల్ టాలెంట్‌ను ప్రోత్సహించడమే ఏసీఏ ధ్యేయం

## రాష్ట్రవ్యాప్తంగా 82 నియోజకవర్గాల్లో కోచింగ్ క్యాంప్లు ఏర్పాటు చేస్తాం

## విజయవాడలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అడ్మిన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో వైజాగ్, మంగళగిరి, మూలపాడు, కడప క్రికెట్ స్టేడియాలను మ్యాచులు జరిగే విధంగా మౌలిక వసతుల కల్పనతోపాటు అభివృద్ధి చేయటమే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన ధ్యేయమని.. ఆ విధంగా ముందుసాగుతున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. పటమట, ఎన్టీఆర్ సర్కిల్, కృష్ణవేణి స్కూల్ రోడ్‌లో నూతన నిర్మించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ ఏసీఏ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని సెక్రటరీ సానా సతీష్ బాబుతో కలిసి ప్రారంభించారు. అనంతరం సెక్రటరీ సానా సతీష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, జాయింట్ సెక్రటరీ విజయ్‌కుమార్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాసరావు, కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ లతో పాటు కలిసి ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఏసీఏకు వైజాగ్‌లో గేమ్ డెవలప్‌మెంట్ కార్యాలయం, విజయవాడలో అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వుంటుందని తెలిపారు. రెండు కార్యాలయాల ద్వారా ఏసీఏ కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో సెక్రటరీ సానా సతీష్ సహకారంతో బిసిసిఐ నుంచి రాష్ట్రంలో ఎప్పుడు రానీ విధంగా అంతర్జాతీయ మ్యాచులు రావటం జరిగిందన్నారు. గత పదేళ్ల కాలంలో వైజాగ్‌కు ఎన్ని అంతర్జాతీయ మ్యాచులు జరిగాయో... దానికి రెండింతలు మ్యాచులు ఈ ఏడాదిన్నర కాలంలో తీసుకురావటం జరిగిందన్నారు. ఏసీఏ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో క్రికెట్ గేమ్ డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ మాట్లాడుతూ... ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివ నాథ్ ఆధ్వర్యంలో ఏడాదిన్నర కాలంలో క్రికెట్‌లో నూతన ఒరవడి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ ప్లేయర్స్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విదేశీ కోచ్ గ్యారీ స్టీడ్‌ను నియమించటం జరిగిందన్నారు. ఇండియాలో మొదటిసారిగా ఏసీఏ మాత్రమే విదేశీ కోచ్‌తో క్రికెట్ ప్లేయర్స్ శిక్షణ ఇప్పిస్తుందన్నారు. అలాగే మాజీ మహిళ క్రికెట్ కెప్టెన్ మిథాలి రాజ్ ఉమెన్ టీమ్ మెంటర్‌గా నియమించటం జరిగిందని, వీళ్లు వచ్చిన తర్వాత ఈ ఏడాదిలో వుమెన్, మెన్స్ క్రికెట్‌లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

# ఎన్నివిన్యాసాలు చేసినా సీమ పక్షపాతి కాలేరు!

అనైతిక ప్రచారాలు,అబద్ధాల రూపాలు రామాయణ కాలంలోనూ ఉన్నాయి.ఆ రోజుల్లో మారీచుడు కామ రూప విద్యతో బంగారు జింకలా మారతాడు.నేల కూలుతూ హే సీతా,తమ్ముడూ లక్ష్మణా అంటూ రాముడి గొంతును అనుసరిస్తాడు.రావణుడు సీతా దేవి ముందు రాముడి కృత్రిమ తలను పెట్టి బెదిరించడానికి ప్రయత్నిస్తాడు.రాముడి పై విజయం సాధించేందుకు రావణుడు కూడా ఎన్నో కుట్రలు, మాయలు చేసినట్లే చంద్రబాబును రాజకీయంగా దెబ్బతీసేందుకు జగన్ రెడ్డి కూడా చెయ్యని కుట్ర లేదు,చెప్పని అబద్ధం లేదు జగన్ రెడ్డి కూడా మారీచుడిని మించిన మాయలు చెయ్యడంలో,నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పడంలో సిద్ధ హస్తుడు.ఎన్ని అబద్ధాలు చెప్పినా చివరికి.అబద్ధం బద్దలై, అసత్యం అంతమైన విషయాలు జగన్ తెలుసుకోవడం లేదు.జగన్ అనుకూల మీడియాలో చూపించే,ఆయన వినిపించే అబద్ధాలలో ఏది నిజం లేదు.జగన్ రెడ్డి ఎన్ని విన్యాసాలు చేసినా రాయల సీమ పక్షపాతి మాత్రం కాలేరు. తాను ముఖ్యమంత్రి గా వెలగబెడుతున్నప్పుడు రాయల సీమకు చేసిందేమిలేదు. నేడు తెలంగాణా ముఖ్యమంత్రి కూసిన కుంటి కూతలను పట్టుకొని రాయలసీమ మీద తమ్మంతో ప్రేమ ఉన్నట్లు తెగ నటించేస్తున్నారు

కేంద్ర జలశక్తి, పర్యావరణ-అటవీ శాఖలు, అపెక్స్ కౌన్సిల్, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) నుంచి ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా రూ.3,378 కోట్ల అంచనాతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మాజీ సియం జగన్ రెడ్డి 2020 మే 5న ఆమోదం తెలిపారు. శ్రీశైలం జలాశయం ఎగువన 800 అడుగుల నుంచి సంగమేశ్వరం వద్ద రోజుకు ఒక టీఎంసీ చొప్పున కుడికాలువలోకి ఎత్తిపోస్తామని,రాయలసీమ రైతాంగాన్ని మభ్యపెట్టేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారుచేయ కుండానే దానిని మొదలు పెట్టారు. పర్యావరణ అనుమతి కూడా తీసుకోలేదు. దీంతో డీపీఆర్, పర్యావరణ అనుమతుల్లేకుండా ఏకంగా పనులే ప్రారంభించారని ఈ ప్రాజెక్టుని అడ్డుకోవాలంటూ తెలంగాణకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ)ని ఆశ్రయించగా, పనులేమీ చేపట్టడం లేదని, డీపీఆర్ తయారీకే తవ్వకాలు చేస్తున్నామని జగన్ ప్రభుత్వం తెలిపింది. అయినా ఎన్‌జీటీ ఆ పథకంపై స్టే విధించింది. ఈ ఎత్తిపోతలకు కేంద్ర పర్యావరణ-అటవీ శాఖ నుంచి పర్యావరణ అనుమతులు తప్పనిసరని, అవి వచ్చాకే ప్రాజెక్టు పనులు చేపట్టాలని 2020 అక్టోబరు 29న స్పష్టంచేసింది ఎన్‌జీటీ. ఆ పథకం ఈ ఉత్తర్వులు వెలువడ్డాక కూడా జగన్ మూడున్నరేళ్లకు పైగా అధికారంలో వున్నారు. కానీ ఎన్‌జీటీ స్టే ఉత్తర్వులను ఎత్తివేయించేందుకు ఏనాడు ఒక్క ప్రయత్నం కూడా చేయని పెద్ద మనిషి, తెలంగాణా లో తన రాజకీయ ప్రయోజనాలకోసం తన వల్లే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోయిందని,ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడానని తెలంగాణ సియం రేవంత్‌రెడ్డి ఆ రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడగానే వైసిపి రాకాసి మూక ఇంకేముంది ఆ పథకాన్ని చంద్రబాబే ఆపేశారని సామాజిక మాధ్యమాల్లో, కూలి-నీలి మీడియాలో విషప్రచారం మొదలుపెట్టారు. నిజంగా ఆ పథకం ఆగిపోవడానికి కూటమి ప్రభుత్వానికి ఎటువంటి సంబంధమే లేదు. మొదలు పెట్టింది జగన్ హయాంలోనే, అది ఆగిపోయింది ఆయన హయాంలోనే. వరదలో కొట్టుకు పోతున్నవాడు ఏ గడ్డి పోచన్నా దొరికితే పట్టుకొని ఒడ్డు ఎక్కాలని చూస్తున్న విధంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఆసరాగా చేసుకొని జగన్ ముఠా,కూలి-నీలి మీడియా లొట్టలేసుకొంటూ అయాచిత రాజకీయం జుర్రుకోవాలని సకల ప్రయత్నాలు చేశారు.

ఆ రోజు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్నిఅనుమతులు లేకుండా చేపట్టవద్దని 2020 ఆగస్టులోనే కేంద్ర జలశక్తి శాఖ జగన్ ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలిచ్చింది. జలశక్తి మంత్రి నేతృత్వంలోని అపెక్స్ కౌన్సిల్ అనుమతి పొందాకే ప్రాజెక్టు పనులు చేపట్టాలని కేంద్రం నుంచి బలమైన ఆదేశాలు అందాయి. కేంద్ర పర్యావరణ అటవీ శాఖ అనుమతుల్లేకుండా ప్రాజెక్టు పనులు చేపట్టవద్దని 2020 అక్టోబరులోకూడా మరోసారి రాష్ట్రప్రభుత్వాన్ని ఎన్‌జీటీ హెచ్చరించింది. వీటిపై ట్రైబ్యునల్‌లో జగన్ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించలేదు.కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను చంద్రబాబు కు చుట్టి రాజకీయంగా బతికేందుకు బరితెగించి అబద్ధాలు ఆడుతున్నారు. తన అసమర్దను దాచిపెట్టి రాయల సీమలో రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్ర పన్నారు . అసలు ఎన్‌జీటీ ఆదేశాలతో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు జగన్ రెడ్డి తీసుకొన్న చర్యలు ఏమిటో ముందు చెప్పగలరా? నిజంగా రాయల సీమ పై అంత ప్రేమఉంటే జగన్ సీఎంగా వున్నప్పుడు 102 రాయలసీమ ప్రాజెక్టులను నిర్ధాక్షణ్యంగా నిలిపివేస్తూ ఎందుకు ప్రీ-క్లోజర్ ఆదేశాలిచ్చారో చెప్పగలరా? 2014-19 మధ్య రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై తెలుగుదేశం ప్రభుత్వం రూ.12,441 కోట్లు ఖర్చు చేయగా, జగన్ తన ఐదేళ్ల పాలనల కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఎందుకు ఖర్చుచేశారు. జగన్ అయిదేళ్ల పాలనలో రాయల సీమలో ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో చెప్పగలరా?జగన్ రెడ్డి సాగునీటి రంగాన్ని ఉద్ధరించింది ఏమిటి? సీమ ప్రాజెక్టులో తట్ట మట్టి తీయలేదు.బొచ్చెడు కాంక్రీట్ వేసింది లేదు. అయిదేళ్ల పాలనలో రూ 10 లక్షల కోట్ల అప్పు చేశారు తప్ప ఎక్కడా కొత్తగా చుక్కనీరు కాలువల్లో పారిన దాఖలాలు లేవు.అదనంగా ఒక్క ఎకరం సాగు ఆయకట్టు పెరిగింది లేదు.అబద్ధాలు, అభూతకల్పనలతో రోత మీడియాలో అబద్ధాలు ప్రచారం చేస్తూ రాయలసీమ ప్రజలను నమ్మించాలని చూస్తున్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి రాయలసీమకు చరిత్రలో ఎవరూ చేయనంత ద్రోహం చేసిన జగన్‌రెడ్డి, రాయలసీమ పై మొసలి కన్నీరు కార్చడం చూసి మొసళ్ళు కూడా సిగ్గు పడుతున్నాయి.

అట్లాగే ఏపీ నీళ్లు తోడేస్తున్నదని, కృష్ణా జలాల వాడకంలో తెలంగాణ వెనక పడింది అంటూ తన సొంత మీడియాలో తప్పుడు కథనం రాసి కృష్ణా నీటి వివాదాన్ని అస్త్రంగా మార్చి తెలంగాణ-ఆంధ్ర ప్రజల మధ్యద్వేషం పెంచే తప్పుడు ప్రచారానికి పూనుకొన్నది సాక్ష పత్రిక.కృష్ణా జలాల వాడకంలో తెలంగాణ వెనక పడింది అంటూ ప్రజలను రెచ్చగొట్టడం బాధ్యతా రాహిత్యం.కృష్ణా జలాల వినియోగం రాజకీయ నిర్ణయం కాదు. కృష్ణా జలాల పంపిణీ, కేంద్ర ప్రభుత్వం, మరియు (కేఆర్ ఎంబిరి) కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుఆధారంగా జరుగుతుంది. ఏ రాష్ట్రం కావాలంటే అంత నీరు తోడేసుకొనే హక్కులేదు.. కృష్ణా జలాల వాడకంలో తెలంగాణ వెనక పడిందని సాక్షలో రోత రాతలు రాయడం దారుణం. తోడేస్తున్నారు. నీటి సమస్యలను పరిష్కరించాల్సిన చోట రాజకీయ విభేదాలు రెచ్చగొట్టడం రాష్ట్రాల మధ్య ఐక్యతను దెబ్బతీయడమే. కృష్ణా జలాల వాడకంలో ఈ ఏడాది తెలంగాణ తీవ్రంగా వెనకబడిందని, ప్రస్తుత నీటి సంవత్సరం 2025-26లో ఇప్పటి వరకు ఏపీ ఏకంగా 533.53 టీఎంసీల జలాలను వాడుకోగా, తెలంగాణ 116.9 టీఎం సీలతో మాత్రమే సరిపెట్టుకుందని. రెండు రాష్ట్రాలు కలిపి మొత్తం 650.44 టీఎంసీలను వాడుకోగా, అందులో ఏకంగా 82.03 శాతాన్ని ఏపీ వాడుకోగా, 17.97 శాతాన్ని మాత్రమే తెలంగాణ వినియోగించుకుందని తెలంగాణా ప్రజలను రెచ్చ గొట్టే విధంగా, తెలంగాణాకు అనుకూలంగా జగన్ రెడ్డి సొంత పత్రికలో తప్పుడు కథనం రాసి.ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించింది సాక్ష.ఏపీ- తెలంగాణ మధ్య 66:34 నిష్పత్తిలో కృష్ణా జలాలను 2015లో తాత్కాలికంగా సర్దుబాటు చేశారని, దీనిని 2024-25 నుంచి తెలంగాణ అంగీకరించడం లేదని,ఏపీ, తెలంగాణ మధ్య 29:71 నిష్పత్తిలో కృష్ణా జలాల పంపిణీ జరపాలని డిమాండ్ చేస్తోందని, 66:34 - నిష్పత్తిని పరిగణనలోకి తీసుకున్నా,ఇప్పటివరకు చేసిన వాడకం పోగా ఏపీ కోటా కింద 82 టీఎంసీలే మిగిలి ఉంటాయని తప్పుడు రాతలు రాసింది.ఒక పక్కన ఏపీ నీళ్లు అన్ని తోడేస్తుందని,తెలంగాణా వెనకబడిందని, రాయలసీమ ప్రాజెక్టుల నిర్వహణపై జగన్‌రెడ్డి నిర్లక్షం చూస్తే, పింఛ ప్రాజెక్ట్ నిర్వహణపై శ్రద్ధ చూపించకపోవడం వలన కొట్టుకుపోయింది. అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్వహణ లోపంతో ఊర్లకు ఊర్లు తుడుచు పెట్టుకు పోయి 39 మంది చనిపోయారు.

అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గట్టు క్రుంగి పోయినందున సెప్టెంబర్, 2021 నుండి ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వడం ఆపివేసారు. గాలేరు-నగరికి కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ ప్రమాదంలో పడితే 5 సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. అవుకు నిర్వహణ లోపభూయిష్టంతో నష్టం.2024 సంవత్సరంలో తుంగభద్ర డ్యామ్ 19వ క్రస్ట్ గేటు కొట్టుకుపోయింది. ముఖ్యమంత్రి చంద్ర బాబు చొరవతో, క్రొత్త స్టాప్లగ్ గేటును కేవలం 5 రోజుల్లో అమర్చారు. ఈ చర్యలతో సుమారు 40 TMCలను కాపాడగలిగింది ప్రభుత్వం. ప్రస్తుతం తుంగభద్ర క్రొత్త గేట్ల నిర్మాణ పనులు రూ.54.42 కోట్లతో కొనసాగుతున్నాయి. ప్రాజెక్టుల మరమ్మత్తు పనుల నిమిత్తం శ్రీశైలంకు రూ.203కోట్లు, గోరకల్లు రిజర్వాయర్‌కు రూ.55.50 కోట్లు, అవుకుకు రూ.4.5 కోట్లు, అలగనూరుకు రూ.36 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగింది. కావునా రాయల సీమకు అన్యాయం జరిగిందని జగన్‌రెడ్డి, ఆయన ముఠా ఎన్ని విన్యాసాలు చేసినా రాయసీమ పక్షపాతి మాత్రం కాలేరని గుర్తించండి.

నీరుకొండ ప్రసాద్

## ఎన్టీఆర్, చంద్రబాబు వల్లే

# రాయలసీమ.. రత్నాల సీమగా మారింది

- టీడీపీ హయాంలోనే ఆ ప్రాంతానికి ప్రాజెక్టులు
- ఎత్తిపోతలపై వైసీపీ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరు
- వాస్తవాలు ఇవే.. సమాధానం చెప్పే దమ్ముందా
- అభివృద్ధి పేరుతో వేల కోట్లు లూటీ చేశారు
- ఆ ప్రాంత రైతులకు జగన్‌రెడ్డి ద్రోహం చేశారు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి (చైతన్యరథం): దార్శనికులు చంద్రబాబు, స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రులుగా పనిచేసిన కాలంలోనే రాయలసీమకు జీవనాడిలా ఉన్న ప్రతి నీటి వనరుకూ పునాది వేయడం జరిగిం దని, కరువు సీమ సస్యశ్యామల రత్నాల సీమగా మారిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాయ లసీమ ప్రాంతానికి సాగునీటి రూపంలో కృష్ణా జలాలను తీసుకు రావడం ద్వారా శాశ్వత పరిష్కారాన్ని చూపిన నాయకుడు అన్న ఎన్టీఆర్. 1983లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంట నే ఆయన రాయలసీమ కరువును నివారించేందుకు సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని గుర్తించి దూరదృష్టితో తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి, వెలుగో డు బ్యాలెన్సర్, గోరకల్లు, అవుకు, గండికోట వంటి అనేక ప్రాజెక్టు లకు శ్రీకారం చుట్టారు. ఆ మార్గంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టులను విస్తరించి రాయలసీమ సాగునీటి కలను సాకా రం చేసే దిశగా అహర్నిశలు కృషి చేశారు. నేడు రాయలసీమలో ఏ ప్రాజెక్ట్, రిజర్వాయర్ పేరు పలికినా ప్రజలకు గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబు. రాయలసీమకు జీవనాడిలా మారిన ప్రతి నీటి వనరుకూ వారిద్దరి ప్రణాళిక, పట్టుదల, పరిపాలనా దక్షతే పునాది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాగు నీటి ప్రాజెక్టులపై చూపిన ప్రత్యేక శ్రద్ధ కారణంగా రాయలసీమ లోని జలాశయాలు, చెరువులు అన్నీ జలకళతో ఉట్టిపడుతున్నాయ న్నారు. రాయలసీమలోని 17 ప్రధాన రిజర్వాయర్లలో 86%, మధ్యస్థాయి రిజర్వాయర్లలో 67%, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో 53% నీరు నిల్వగా ఉందన్నారు. మొత్తం రాయలసీమ నీటి నిల్వ సామర్థ్యం 464 టీఎంసీలు కాగా, వాటిలో 366 టీఎంసీలు (79%) ప్రస్తుతం నిండుగా ఉన్నాయన్నారు. ఇది కూటమి ప్రభు త్వం తీసుకున్న సమర్ధ నీటి నిర్వహణ చర్యలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

### రాయలసీమ రైతులకు జగన్ ద్రోహం

హంద్రీనీవా ప్రాజెక్ట్ రాయలసీమకు జీవనాడిగా పరిగణించ దగ్గది. 2019 నాటికే 3850 క్యూసెక్కుల సామర్థ్యం గల పంపు లు సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వ పాలనలో ఆ పంపులను వినియోగించకుండా రాయలసీమ రైతులకు ద్రోహం చేశారు. గత ఐదేళ్ల పాలనలో హంద్రీనీవాకు కేవలం రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, ప్రస్తుతం చంద్రబాబు కూటమి ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే రూ.3880 కోట్లు ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరన్నర కాలంలో రూ.3145 కోట్లు అదనంగా వెచ్చించి కృష్ణమ్మ నీరు కుప్పం బ్రాంచ్ కెనాల్ చివరి మైలు వరకు, అలాగే మడకసిర బ్రాంచ్ కెనాల్ (490 కి.మీ) వరకు ప్రవహించేలా చేసి రాయలసీమ రైతుల కలలను నెరవేర్చ డం జరిగిందని స్పష్టం చేశారు.




సీమ ప్రాజెక్టులను జగన్ నిర్వీర్యం చేశారు

అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గోరకల్లు రిజర్వాయర్, అవుకు రిజర్వాయర్ వంటి ప్రాజెక్టులు గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వీటిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టి గోరకల్లు రిజర్వాయర్‌కు రూ.58.50 కోట్లు, అవుకు రిజర్వాయర్‌కు రూ.4.5 కోట్లు, అలగ నూరుకి రూ.36 కోట్లు, తుంగభద్ర ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ.54.42 కోట్లు, శ్రీశైలం ప్లంజ్‌పూల్ మరమ్మతులకు రూ.203 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం తో పింఛ ప్రాజెక్ట్ కొట్టుకుపోయి, దాని ప్రభావంతో అన్నమయ్య ప్రాజెక్ట్ విరిగి 39 మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించలేకపోయా రు. కానీ అధికారంలో లేని చంద్రబాబు స్వయంగా అక్కడికి వెళ్లి ప్రజలకు ధైర్యం చెప్పారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల భద్రతా పరిరక్షణ దిశగా కూటమి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందని, తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయిన ప్పుడు కేవలం ఐదురోజుల్లో కొత్త స్టాప్‌లాక్ గేట్ అమర్చడం, శ్రీశైలం ప్రాజెక్ట్ ప్లంజ్‌పూల్ మరమ్మతులకు రూ.203 కోట్లు కేటాయించడం అనేది తమ ప్రభుత్వ బాధ్యతాయుత పరిపాలనకు సంకేతాలు గా పేర్కొన్నారు.

### రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ దుష్ప్రచారం

రాయలసీమ ఎత్తిపోతల పథకంపై వైసీపీ అసత్య ప్రచారాల్లో ఏ మాత్రం పసలేదని, వారి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరూ నమ్మరని పేర్కొన్నారు. ఆ పథకానికి సంబంధించిన వాస్తవాలను తెలియజేస్తూ శ్రీశైలం రిజర్వాయర్ నుంచి ఇప్పటికే 841 అడుగు ల స్థాయివరకు గ్రావిటీ పద్ధతిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఎటువంటి లిఫ్టింగ్ అవసరం లేకుండా నీరు రాయలసీమకు వస్తోందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో 2020లో ప్రతి పాదించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మాత్రం 800 అడుగుల స్థాయి నుంచి మాత్రమే నీటిని లిఫ్ట్ చేసే విధంగా రూపు దిద్దుకుందన్నారు. ఆ స్థాయిలో లభించే నీటి పరిమాణం కేవలం 34 టీఎంసీలు మాత్రమేనని, అందులోనూ కృష్ణా నది బోర్డు కేటా యించిన వాటా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు దక్కేది 66% అంటే కేవలం 22 టీఎంసీలు మాత్రమే. ఈ నీటిని కూడా ఇప్పటికే ఉన్న మాల్యాల (834 ఫీట్), ముచ్చుమర్రి లిఫ్టుల ద్వారా లభ్యమయ్యే నీటి సామర్థ్యంతోనే రాయలసీమకు అందించడం జరుగుతోంది. అందువల్ల రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ ద్వారా అదనంగా నీటి లబ్ధి పెద్దగా ఏమీ ఉండబోదని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 2020లో రూ.3,850 కోట్ల పరిపాలన అనుమతి ఇచ్చి ఎటువంటి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) లేకుండా, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ (ఈసీ) లేకుండా గత ప్రభుత్వం పనులను ప్రారంభించడం జరి గిందన్నారు. ఫలితంగా 2020 మే 20న నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) పనులు నిలిపివేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింద న్నారు. 2024 మార్చిలో ఎన్జీటీ తిరిగి రూ.2.65 కోట్ల జరిమా నా విధించిందన్నారు. ఇదంతా గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందని వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనుల పేరు తో రూ.990 కోట్లు ఖర్చు చేసినట్టు రికార్డులు ఉన్నాయని, ఇందులో సివిల్ పనుల కోసం రూ.390 కోట్లు, మెకానికల్ పనుల కోసం రూ.283 కోట్లు, బ్యాంకు వడ్డీగా రూ.134 కోట్లు, ఇతర ఖర్చుల పేరుతో రూ.183 కోట్లు వినియోగించడం జరిగిందన్నారు. కానీ ఒక్క చుక్క నీరు కూడా రాయలసీమకు రాలేదని వివరించారు.

### గత ఐదేళ్లలో రాయలసీమ అభివృద్ధి పేరుతో లూటీ

అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో జీఎన్ఎస్ఎస్-టు-హెచ్ఎన్ఎస్ఎస్ లింక్ ప్రాజెక్ట్ (రూ.5,036 కోట్లు) పేరుతో భూసేకరణ లేకుండా, పర్యావరణ అనుమతులు లేకుండా మట్టి పనులు మాత్రమే చేసి కోట్లు దుర్వినియోగం చేయడం జరిగింద న్నారు. ఎక్కడ సాఫ్ట్ సాయిల్ ఉందో అక్కడే పనులు చేసి రూ.1067.74 కోట్ల విలువైన బిల్లులను క్లియర్ చేయించుకో వడం జరిగిందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ముదివేడు రిజర్వాయర్ (అంచనా రూ.500 కోట్లు, ఖర్చు రూ.167.97 కోట్లు), నేటిగుంటపల్లి రిజర్వాయర్ (అంచనా రూ.571 కోట్లు, ఖర్చు రూ.494 కోట్లు), ఆవులపల్లి రిజర్వాయ ర్ (అంచనా రూ.482 కోట్లు, ఖర్చు రూ.28 కోట్లు) అనే మూడు కొత్త రిజర్వాయర్ల నిర్మాణ పనులను పర్యావరణ అనుమతులు లేకుండా చేపట్టడం జరిగిందన్నారు. ఈ మూడు రిజర్వాయర్ల పనులకు సుమారు రూ.700 కోట్ల ఖర్చు పెట్టి, అనుమతులు లేకపోవడంతో ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా విధించింది. భూసేకరణలో రైతులకు ఒక్క రూపాయి పరిహారం ఇవ్వకుండా భూములు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ విధంగా గత ఐదేళ్లలో రాయలసీమ అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేశారని మండిపడ్డారు.

### కూటమి వచ్చాక ప్రాజెక్టుల పునరుద్ధరణ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీ వా, గోరకల్లు, అవుకు, అలగనూరు, శ్రీశైలం, తుంగభద్ర వంటి ప్రధాన ప్రాజెక్టులకు పునరుద్ధరణ చర్యలు చేపట్టి, భద్రతా పను ల కోసం రూ.3880 కోట్లు హంద్రీనీవాకు, రూ.203 కోట్లు శ్రీశైలంకు, రూ.55 కోట్లు గోరకల్లు రిజర్వాయర్‌కు, రూ.36 కోట్లు అలగనూరుకు, రూ.54 కోట్లు తుంగభద్ర మరమ్మతులకు కేటాయించడం జరిగింది. అదనంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద లైనింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. వీటి ద్వారా నీటి రవాణా సామర్థ్యం రెండింతలు పెరిగి వరద కాలంలో సముద్రంలో కలిసిపోయే కృష్ణా నీటిని రాయలసీమ రిజర్వాయర్లలో నిల్వ చేయగలుగుతాం. అలాగే గోదావరి వరద జలాల (ప్రతీ సంవత్సరం 3,000-4,000 టీఎంసీలు) వినియో గానికి పోలవరం- బొల్లాపల్లి-కృష్ణ లింక్ ప్రణాళికపై ప్రభుత్వం దృష్టి సారించింది. బొల్లాపల్లి రిజర్వాయర్ (178 టీఎంసీ సామర్థ్యం) ద్వారా రాయలసీమ, బనకచర్ల, నల్లమలసాగర్ ప్రాంతాలకు నీరు అందించాలన్నది ప్రభుత్వ దృక్పథమని తెలిపారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారులు ఎం.వెంకటేశ్వ రరావు పాల్గొన్నారు.

# కుట్రలు చేసే వైసీపీ రాక్షసుల కొమ్ములు విరుస్తాం

- గత ఐదేళ్లు మైనింగ్, ఎక్సైజ్ వ్యవస్థలను దోపిడీ చేశారు
- మద్యం షాపుల పేరుతో వేల కోట్లు నొక్కేశారు
- పీపీపీపై విషం, భోగాపురం క్రెడిట్ చోరీ సిగ్గుచేటు
- రాష్ట్రం అభివృద్ధి చెందడం జగన్‌రెడ్డికి నచ్చదు
- నేడు ఇసుక, మెరుగైన మద్యం పాలసీతో మేలు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

రాజమండ్రి(చైతన్యరథం): ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యం తో రాష్ట్రాన్ని ఒక్కో మెట్టు కట్టుకుంటూ వెళుతున్న కూటమి ప్రభు త్వంపై కుట్రలు చేస్తూ, విషం చిమ్మే వైసీపీ రాక్షసుల కొమ్ములు విరుస్తామని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాజమండ్రి కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మైనింగ్, ఎక్సైజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లు రాష్ట్ర మైనింగ్ రంగం చరిత్రలో ఎన్నడూ లేనంత దోపిడీ జరిగింది. ఇసుక దోపిడీతో భవన నిర్మాణరంగం అతలాకుతలమైంది. కూటమి అధికారులకు వచ్చాక ఉచిత ఇసుక పాలసీ తీసుకొచ్చి భవన నిర్మాణ రంగాన్ని అభివృద్ధి బాటలో నడిపించాం. ఇసుక రీచ్‌లు అందుబాటులో లేని ప్రాంతాల్లో స్టాక్ పాయింట్లు పెట్టి తక్కువ ధరకు అందుబాటులో ఉంచాం. రాష్ట్ర ఇసుక అవసరాలు 50 శాతం గోదావరి జిల్లాల నుండి వస్తున్నప్పటికీ గత ఐదేళ్లు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. నేడు జిల్లాలో 25 లక్షల టన్నుల ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చాం. సెమీ మెకానిజెడ్, డి కాస్టింగ్, డీ సిల్టేషన్ ద్వారా అవసమైన మేరకు ఇసుక అందు బాటులో ఉంచాం. గోదావరి జిల్లాల్లో 43 కొత్త ఇసుక రీచులు అందుబాటులో ఉన్నాయి. అవసరమైన మేరకు కొత్తవాటిని గుర్తించి ప్రారంభిస్తాం. రీచుల నిర్వహణ, రవాణా విషయంలో ఎదుర వుతున్న ఇబ్బందులపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటాం. ఒకపుడు విశాఖలో టన్ను రూ.2550 వరకు అమ్మితే నేడు రూ.600కి అందుబాటులో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ రంగం అభివృద్ధి చెందుతోంది. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇసుక, నల్ల రాయి వంటి మెటల్స్ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి లీజును ప్రారం భించేందుకు చర్యలు తీసుకుంటాం. మైనింగ్ రంగంలో వాల్యూ ఎడిషన్ ద్వారా మరింత ఆదాయం, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.



### వైసీపీ కల్తీ మద్యంతో కుంభకోణాలు

ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో గత ఐదేళ్లు అనేక కుంభ కోణాలకు పాల్పడ్డారు. కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. నాణ్యమైన మద్యం బ్రాండ్లను రాష్ట్రం నుండి వెళ్లగొట్టారు. గతంలో ఎక్సైజ్ శాఖను విచ్ఛిన్నం చేసి దోచుకుంటే.. కూటమి అధికా రంలోకి రాగానే ఎక్సైజ్ శాఖను పునరుద్ధరించాం. అత్యుత్తమైన మద్యం పాలసీ ప్రకటించాం. గత ఐదేళ్లలో లక్ష కోట్ల వ్యాపారం జరిగినా డిజిటల్ పేమెంట్లు 1శాతం కూడా లేవు. కానీ నేడు 50 శాతం డిజిటల్ పేమెంట్లు కూటమి పాలనకు నిదర్శనం. ప్రభు త్వంపై భారం పడకుండా మెడికల్ కాలేజీలు పూర్తి చేసి పేదలకు మెరుగైన వైద్యం, విద్యార్థులకు ఉచిత వైద్య విద్య అందించాలని ప్రయత్నిస్తుంటే జగన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. మొన్నటి వరకు భోగాపురం విమానాశ్రయంపై విమర్శలు చేశారు. ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్ పోర్ట్ అవసరమా అని అన్నారు. ఇప్పుడు బహివృద్ధి చేయగానే క్రెడిట్ చోరీ కోసం తాపత్ర యపడుతున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలి అని ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వంపై ఉద్దేశపూర్వకంగా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు. అలాంటి అరాచక శక్తులకు తగిన గుణ పాఠం చెప్పి తీరుతామని హెచ్చరించారు.

# స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

- ప్రతినీటి చుక్క సద్వినియోగం
- స్మార్ట్ ఇరిగేషన్‌తో సుస్థిర వ్యవసాయం దిశగా ఏపీ
- ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు




అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, కచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడ గవర్నర్ పేట లోని సమగ్ర జలవనరుల నిర్వహణ- రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, "పర్ డ్రాప్ మోర్ క్రాప్" నుంచి "పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్" దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం అంచనాలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20-30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి, నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్, అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. పీఎంకేఎస్‌వై కింద హెక్టారుకు రూ.40,000 వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 55%, ఇతర రైతులకు 45% సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై ఏపీఎంఐపీ ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతుకు ఎప్పుడూ భరోసాగా ఉంటామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణ వీలు కల్పిస్తుందన్నారు. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ _.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చింతల చిన్నాన్న అక్రమాలు

**రిజిస్టర్డ్ భూమిలోకి జేసీబీలతో దౌర్జన్యం**
**ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు**
**అర్జీలు స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి**

మంగళగిరి (చైతన్యరథం): పీలేరు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చిన్నాన్న వివేకానందరెడ్డి, గ్రామంలో వీఆర్వోగా పనిచేస్తున్న రాముడు సహకారంతో తమ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం ముస్టూరు గ్రామానికి చెందిన మునిరత్నం ఆవేదన వ్యక్తం చేశాడు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన సమ స్యను వివరిస్తూ ఫిర్యాదు చేశారు. గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు అర్జీలు స్వీకరించారు. గ్రామంలో సర్వే నెం. 460/2లో సుమారు ఐదెకరాల మెట్ట భూమిని ఎన్నో ఏళ్లుగా సాగు చేసు కుంటున్నాం. అయితే పీలేరు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చిన్నాన్న వివేకానందరెడ్డి, గ్రామంలో వీఆర్వోగా పనిచేస్తున్న రాముడు సహకారంతో తమ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సాయిరెడ్డి అనే వ్యక్తి పేరుపై అక్రమంగా 1-బీ రికార్డు సృష్టించి తమను వెలివే యడానికి కుట్ర చేస్తున్నారు. గ్రామ పరిధిలో పలువురు పేర్లతో సుమారు 1బీలు చేసుకుని కోట్లాది రూపాయల భూ లావాదేవీలు అక్రమంగా చేసి విక్రయాలు జరిపారు వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూమిలో చొరబడి దౌర్జన్యం**

అనంతపురం జిల్లా రాప్తాడు మండలం పుల్లలరేవు గ్రామానికి చెందిన పెద్దన్న గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేసూ పాముర్రాయి వెంకటేష్ అనే వ్యక్తి అక్రమంగా రెండు జేసీబీ యంత్రాలు ఉపయోగించి తమ భూమిలోకి చొరబడి సుమారు 7 అడుగుల లోతు కాలువ తవ్వించి, తాము లేని సమయంలో ఇతర వ్యక్తులతో బండల ఫెన్సింగ్ వేయించాడని ఫిర్యాదు చేశారు. భూమి తమదని ప్రశ్నించగా నరుకుతాం, చంపుతాం అంటూ కులదూషణలతో పాటు బెదిరిస్తున్నారని వివరించాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.



**భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారు**

వైఎస్ఆర్ కడప జిల్లా చక్రాయపేట మండలం ఉప్పల వాండ్లప ల్లి గ్రామానికి చెందిన మాబున్ని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.856లో మొత్తం 8.55 ఎకరాల భూమిలో 4.27 ఎకరాల భూమి తమకు చట్టబద్ధంగా ఉంది. ఈ భూమిపై గతంలో తీసుకున్న డీసీసీ బ్యాంక్ రుణాన్ని పూర్తిగా చెల్లించి 09-03-2023న లక్కిరెడ్డిపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో మార్ట్‌గేజ్ రిలీస్ చేయించారు. తాము, తమ ఐదుగురు కుమార్తెలు కలిసి భూమి పంచుకోవాలని లక్కిరెడ్డిపల్లె మండల న్యాయసేవా సమితి తీర్పు ఇచ్చినప్పటికీ, ఆలోపే పాలగిరి మహ బూబ్‌బాషా, మహబూబ్ పీర్, ఫక్రుద్దీన్ అనే వ్యక్తులు అక్రమంగా తమ పేర్లపై ఆన్‌లైన్ చేయించుకుని భూమి తమదని చెబుతున్నా రు. ఈ విషయంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని అక్రమ ఆన్‌లైన్ ఎంట్రీలపై విచారణ జరిపి తమకు చెందిన 4.27 ఎకరాల భూమి ని తమకు అప్పగించి న్యాయం చేయాలని కోరారు.

**భూమిని మరొకరికి విక్రయం..మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్**

అనకాపల్లి జిల్లా గవరపాలెంకు చెందిన బుద్ధ ప్రభాకర్‌రావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. 2009లో వేర్వేరు రైతుల నుంచి మొత్తం 3.58 ఎకరాల భూమిని తన భార్య బుద్ధ సుజాత పేరున చట్టబద్ధంగా కొనుగోలు చేశాం. అందులో తలారి అప్పన దొర నుంచి కొనుగోలు చేసిన 0.26 ఎకరాల భూమి కూడా సర్వే నెం.69/13లో ఉంది. అయితే తలారి అప్పనదొర గతంలోనే అదే భూమిని ఇతరులకు విక్రయించినప్పటికీ 2023లో తప్పుడు పత్రాలు సృష్టించి తన పిల్లల పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించాడు. తమ భూమిలో వ్యవసాయ పనులు చేసేందుకు వెళ్లినప్పుడు తలారి అప్పనదొర, అతని కుటుంబసభ్యులు కత్తులు, కర్రలతో దాడి చేస్తూ తీవ్రంగా బెదిరిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని భూ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూమిని దౌర్జన్యంగా ఆక్రమించారు**

ఏలూరు జిల్లా కలిదిండి మండలం పడమటిపాలెం గ్రామానికి చెందిన సూర్య కుమారి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కోరుకొల్లు గ్రామ శివారు చైతన్యపురం లంకలోని సర్వే నెం.836-4లో 1.83 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిని ప్రభుత్వం డీ ఫారం పట్టాగా తమ మామ చెన్నంశెట్టి మూలస్వామికి మంజూరు చేసింది. ఈ భూమిని తమ మామ అనంతరం ఆయన కుమారు డు చెన్నంశెట్టి రామసత్యనారాయణ, కుమార్తె అందె జయలక్ష్మ అనుభవించారు. వారంతా మరణించిన అనంతరం వారసులైన తాను, తన కుమార్తె లక్ష్మ శైలజ, అందె జయలక్ష్మి గారి కుమార్తె ఉప్పులూరి శ్యామల ఈ భూమిని అనుభవించాల్సి ఉండగా, వలవల పాండురంగారావు అనే వ్యక్తి దౌర్జన్యంగా భూమిని ఆక్ర మించాడు. ఇతర భూములతో కలిపి చెరువుగా మార్చి సాగు చేస్తున్నాడు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**కొడుకులు, కోడళ్ల వేధింపులపై ఫిర్యాదు**

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామా నికి చెందిన ఆంతోనమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ కొడుకులు, కోడళ్లు కలిసి ఇనుప గొట్టంతో దాడి చేసి తన చేయి విరిచారు. దాడి జరుగుతుందని ముందుగానే పోలీసులకు రాత పూర్వకంగా తెలియజేసినప్పటికీ రక్షణ కల్పించలేదు. చేయి విరిగి శస్త్రచికిత్స చేసి ప్లేటు వేసిన డాక్టర్ సర్టిఫికేట్ ఉన్నా ఎస్ఐ, సీఐ, డీఎస్పీలు నిందితులతో కుమ్మక్కై చిన్న కేసు మాత్రమే నమోదు చేశారు. ఎస్పీ గ్రీవెన్స్‌కు వెళితే సీఐ తనను తప్పుడు కేసుతో అరెస్ట్ చేస్తానని బెదిరించారు. అటెంప్ట్ టు మర్డర్‌కు ఆధారాలు ఉన్నప్ప టికీ కేసు నమోదు చేయకపోవడంతో తన ప్రాణాలకు ముప్పు ఉందన్నారు. నిందితులైన కొడుకులు, కోడళ్లను తక్షణమే అరెస్ట్ చేసి తనకు పోలీసు రక్షణ కల్పించాలని కోరారు.

# ఉత్సాహంగా టీడీపీ 7వ బ్యాచ్ శిక్షణ తరగతులు

అమరావతి (చైతన్యరథం): మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 7వ బ్యాచ్ టీడీపీ క్యాడర్ శిక్షణ తరగతులు సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు ఉత్సాహంగా జరిగాయి. ప్రభుత్వ విప్, టీడీపీ మానవ వనరుల విభాగం చైర్మన్ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతుల్లో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంసెట్టి సుభాష్, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, ఎమ్మెల్యే కూన రవికుమార్, పార్టీ ఇన్సూరెన్స్ విభాగం చంద్రశేఖర్, తదితర ప్రముఖ నేతలు వివిధ అంశాలపై శిక్షణ అందించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు వంద మంది మండల పార్టీ అధ్యక్షులు, మండల కార్యదర్శులను నాలుగు బ్యాచ్‌లుగా విడదీసి సమాంతరంగా శిక్షణ అందించారు.

వీరికి సూపర్ సిక్స్, ప్రభుత్వ సంక్షమ పథకాలు, పార్టీ భావజాలం, చరిత్రలో ఎదుర్కొని అధిగమించిన సవాళ్లు, సోషల్ మీడియా వినియోగం, కార్యకర్తలకు కల్పిస్తున్న సంక్షేమ, బీమా సౌకర్యాలు, తదితర అంశాలపై నేతలు శిక్షణ అందించారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ..కాఫీ కబుర్లు కార్యక్రమంలో క్యాడర్‌తో వివిధ అంశాలపై మాట్లాడారు. రిసోర్స్ పర్సన్లుగా వచ్చి శిక్షణ ఇచ్చిన నేతలకు ప్రభుత్వ విప్



వేపాడ చిరంజీవిరావు జ్ఞాపికలు అందజేశారు. ముగింపు సందర్భంగా నేతలతో కలిసి క్యాడర్ గ్రూప్ ఫొటోలు తీసుకున్నారు.

# మహిళల భద్రతకు చర్యలు భేష్

**- పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్**

**- హోంమంత్రి అనితను కలిసి అభినందన**



అమరావతి (చైతన్యరథం): మహిళల రక్షణ కోసం ప్రజ్వల ఫౌండేషన్ ద్వారా అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రముఖ సామా జిక కార్యకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్ రాష్ట్ర సచివాలయంలో హోంమంత్రి వంగలపూడి అనితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల భద్ర తకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చిం చారు. ముఖ్యంగా మహిళల రక్షణను మరింత బలోపేతం చేయడానికి పోలీసుస్టేషన్లలో సెక్సువల్ అఫెండర్స్ రిజిస్ట్రీలను ఏర్పాటు చేయడం, లైంగిక దాడుల బాధితుల కోసం వన్ స్టాప్ క్రైసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రధానం గా చర్చ జరిగింది. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సునీతా కృష్ణన్ ఈ సందర్భంగా ప్రశం సించారు. మహిళల రక్షణలో ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత అభి నందనీయమని తెలిపారు. సునీతా కృష్ణన్ సూచనలు, ఆలోచనల ను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో మహిళల రక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని వెల్లడించారు. అలాగే పోలీస్ శాఖ ఆధ్వర్యం లో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# గాజువాక అభివృద్ధికి స్పష్టమైన రోడ్‌మ్యాప్

**- వీఎంఆర్డీఏలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సమగ్ర సమీక్ష**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నంలోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో మంగళవారం జీవీఎంసీ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీభరత్, జీవీఎంసీ కమిషనర్, మేయర్, నగరంలోని ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో గాజువాక నియోజకవర్గం విజన్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం చేపట్టాల్సిన కీలక అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల విస్తరణ, అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, జంక్షన్ల అభివృద్ధి, ఇన్నర్ రింగ్ రోడ్డు, సర్వీస్ రోడ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు.

15వ ఆర్థిక సంఘ నిధులు, జివిఎంసీ జనరల్ ఫండ్స్, హైబ్రిడ్ అన్యుటీ మోడ్ (హామ్) ద్వారా చేపట్టే రోడ్డు అభివృద్ధి పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని అధికారులను పల్లా ఆదేశించారు. పాత గాజువాక జంక్షన్ నుంచి కూర్మన్నపాలెం జంక్షన్ వరకు ఎన్‌హెచ్‌ఏఐ పరిధిలో సర్వీస్ రోడ్ల అభివృద్ధి, డ్రైన్ల షిఫ్టింగ్, విద్యుత్ లైన్ల మార్పు వంటి పనుల్లో శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు.

అలాగే కణితి గెడ్డ అభివృద్ధి ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా చర్చించారు. బీసీ రోడ్ నుంచి సముద్రం వరకు డ్రెయిన్ అభివృద్ధిని పోర్టు, స్టీల్ ప్లాంట్, జివిఎంసీ సమన్వయంతో వేగవంతం చేయాలని తెలిపారు. వరదల నివారణ, పట్టణ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ ప్రాజెక్ట్ కీలకమని అన్నారు.

గాజువాకలో ప్లేగ్రౌండ్లు, ఓపెన్ స్పేస్‌ల అభివృద్ధి, గొంతినవాణిపాలెం స్టేడియం, సిద్ధార్థనగర్ పార్క్, దిబ్బపాలెం గ్రౌండ్ అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. అలాగే కొత్త గాజువాక జోనల్ ఆఫీస్ భవన నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు తెలిపారు.

దువ్వాడ ప్రాంతంలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్ ఏర్పాటు, డంపింగ్ యార్డ్ అభివృద్ధి వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..గాజువాకను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, ఓపెన్ స్పేస్‌లు వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో ఎలాంటి జాప్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రాధాన్యంగా, శాఖల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు

**సీతంపేటలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం: గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



పాలకొండ(చైతన్యరథం): సీతంపేటలో రూ.11 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే జయకృష్ణతో కలిసి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రారంభించారు. గిరిజన ప్రాంతాల్లో పేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి ప్రతి నియోజక వర్గానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. 18 నెలల కాలంలో నిధులు విడుదల చేసి ఆసుపత్రులు పూర్తి చేసిన ఘనత చంద్రబా బుకే దక్కుతుందని ప్రశంసించారు. సైకో జగన్ గత ఐదేళ్లు నిధులు ఇవ్వకుండా నిర్మాణాలను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. జిల్లాలో మొదట పాలకొండ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభించామని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో 100 పడకల ఆసుపత్రులు ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం సీతంపేటలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభించారు. ఆసుపత్రిలో రోగులకు సహాయం చేయడానికి వాలంటీర్లు ముందుకు రావడం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ అనే కొత్త పథకం ప్రారంభించారు. ఎన్టీఆర్ పార్క్‌లో ఉన్న కొలనులో చేప పిల్లలను ఎమ్మెల్యే జయకృష్ణ, కలెక్టర్, నాయకులతో కలిసి విడిచిపెట్టారు.

# భోగాపురంపై వైసీపీ క్రెడిట్ చోరీ రాజకీయాలు

- **జగన్ క్రిమినల్ క్రెడిట్‌ను ఎవరూ దొంగిలించలేరు**
- **అన్ని అనుమతులు అనుమతులు తెచ్చింది చంద్రబాబే**
- **ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేశారు**
- **నిసిగ్గుగా వైసీపీ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది**
- **సీఎం చంద్రబాబుకు ఉన్నది డెవలప్‌మెంట్ క్రెడిట్..**
- **ఫేక్ ట్వీట్‌లతో దరిదాపులకు కూడా జగన్ చేరలేడు**
- **ఇచ్చిన జీవోలు, కేంద్రం అనుమతులపై చర్చకు సిద్ధమా?**
- **జూన్‌లో ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారం కానుంది**
- **స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్**




మంగళగిరి (చైతన్యరథం): భోగాపురంపై వైసీపీ క్రెడిట్ చోరీ రాజకీయాలు చేస్తుందని, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి క్రెడిట్‌ను నిసిగ్గుగా వైసీపీ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోం దని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భోగాపురం నిర్మాణానికి అంకురార్పణ నుంచి ప్రారంభం వరకు అంతా చేసిం ది ముఖ్యమంత్రి చంద్రబాబే అని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో అంతా తామే చేశామన్నట్లు వైసీపీ నేతలు బిల్డప్ కొట్టుకోవడం హాస్యాస్పదం. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని తమ ఖాతాలో వేసుకోవాలన్న ప్రయత్నం వైసీపీ నీచ రాజకీయ ధోరణి. ఆధారాలు లేకుండా క్రెడిట్ మొత్తం మాకే దక్కుతుందని నిస్సిగ్గుగా చెప్పడం క్రెడిట్ చోరీకి పరాకాష్ట. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అంకురార్పణ చేసిన ఘనత పూర్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని స్పష్టం చేశారు.

**ఈ జీవోలు, అనుమతులపై చర్చకు సిద్ధమా?**

- 2015 ఫిబ్రవరి 19న బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ ఎయిర్ షోలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నాటి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోకగజపతిరాజు (ప్రస్తుత గోవా గవర్నర్), కేంద్రమంత్రి సుజనా చౌదరి పాల్గొని భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అధికారి కంగా చంద్రబాబు ప్రకటించారు.
- 2015 ఫిబ్రవరి 25న జీవో నెం.63 జారీ చేసి ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రత్యేక సంస్థ (ఎస్పీ వీ) ఏర్పాటు చేసింది చంద్రబాబే.
- 07.10.2015న జీవో నెం.20 జారీ చైర్మన్ సహా కీలక అధికారుల నియమించింది చంద్రబాబే.
- 14.10.2015న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కార్పొ రేషన్ ఎండీగా ఎం.వెంకటేశ్వర్లు నియమించింది చంద్రబాబే.
- భూసేకరణ కోసం అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తూ జీవో నెం.254 జారీ చేసింది చంద్రబాబు ప్రభుత్వం.
- 27.01.2016న కేంద్ర ప్రభుత్వం సైట్ క్లియరెన్స్ ఇస్తూ అధికా రిక లేఖ ఇచ్చింది. ప్రకటించిన ఏడాదిలోనే ఈ క్లియరెన్స్ తెచ్చిన ఘనత చంద్రబాబుదే.
- 09.06.2016న భూములు ఇచ్చిన రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో జీవో నెం.64 జారీ చేసి, అత్యధిక నష్టపరిహార ప్యాకేజీ ప్రకటించింది చంద్రబాబే.
- 07.10.2016న కేంద్ర ప్రభుత్వంనుంచి ఇన్-ప్రిన్సిపల్ అప్రూవల్‌ను కూడా చంద్రబాబు సాధించారు.
- 10.03.2017న జీవో నెం.39, 76ల ద్వారా స్టీరింగ్ కమిటీ, నెగోషియేషన్ కమిటీలను ఏర్పాటు చేసి పనులకు మరింత వేగం తీసుకువచ్చింది చంద్రబాబే.
- ఏ ప్రాజెక్టుకు అయినా కీలకమైన పర్యావరణ అనుమతులు కూడా నాటి కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు సహకారంతో చంద్రబాబే తెచ్చారు. 14.08.2017న కేంద్ర పర్యావరణ శాఖ అధికారికంగా క్లియరెన్స్ లెటర్ జారీ చేసింది.
- ఇన్ని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ "అన్ని అనుమతులు మేమే తెచ్చాం" అని వైసీపీ నేతలు చెప్పడం అసలైన క్రెడిట్ చోరీ. మీ మాటలకు ఏమైనా ఆధారాలున్నాయా జగన్మోహన్‌రెడ్డి?" అంటూ వైసీపీకి సవాల్ విసిరారు.

**చంద్రబాబుది డెవలప్‌మెంట్..జగన్‌ది క్రిమినల్ ట్రాక్ రికార్డ్**

అబద్ధానికి ప్యాంట్, చొక్కా తొడిగితే జగన్‌రెడ్డిలానే ఉంటుంది. 2019కి ముందు "విమానాశ్రయం అవసరమా.. నిర్మాణాన్ని అడ్డుకుంటాం.. రైతులకు భూములు తిరిగిచ్చేస్తాం" అన్న జగన్ రెడ్డి నేడు క్రెడిట్ మాటలు మాట్లాడడం సిగ్గుచేటు. 2014-19 మధ్య భూసేకరణపై రూ.750 కోట్లు ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.200 కోట్లు మాత్రమే. రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం జీఎంఆర్‌ను బెదిరించి జగన్ రెడ్డి లాక్కున్న 500 ఎకరాలను తిరిగి ఎయిర్‌పోర్టు కార్పొరేషన్‌కు కేటాయించిన ఘనత చంద్రబాబుదే. ప్రపంచంలోనే అతిపెద్ద ఎంఆర్‌వో(మెయింటెనెన్స్ రిపేర్ ఓవర్‌హాల్)ను భోగాపురానికి తీసుకువచ్చింది చంద్రబాబే. ఎంఆర్‌వో అంటే ఏమిటో కూడా తెలియని జగన్‌రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరం. చంద్రబాబుకు డెవలప్‌మెంట్ ట్రాక్ రికార్డ్ ఉంది.. జగన్‌కు ఉన్నది క్రిమినల్ ట్రాక్ రికార్డ్. జగన్ ట్రాక్ రికార్డ్‌ను ఎవ్వరూ అందుకోలేదు.. చంద్రబాబు డెవలప్‌మెంట్ రికార్డ్ దరిదాపుల్లో కాడ జగన్ రాలేడు. ఫేక్ ట్వీట్‌లతో అభివృద్ధి చరిత్రను చెరిపే యలేరని స్పష్టం చేశారు.

**కేంద్రమంత్రి రామ్మోహన్ పట్టుదల అభినందనీయం**

నాడు ఈ విమానాశ్రయం గ్రౌండ్ కావడానికి సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు కృషి చేస్తే.. నేడు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు పట్టుదలతో ప్రారంభానికి సిద్ధమవుతోంది. పనులను దగ్గరుండి సమీక్షస్తూ చంద్రబాబు ఆదేశాలను సవాల్‌గా స్వీకరించి నిర్దేశించిన గడువుకు 2026 డిసెంబర్ కన్నా 6 నెలల ముందే అంటే 2026 జూన్ నాటికే పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. మొన్న రామ్మో హన్‌నాయుడు సారథ్యంలో ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తి చేయడం ఒక చారిత్రాత్మక ఘట్టం. ఉత్తరాంధ్ర ప్రాంత భవితవ్యాన్ని మార్చే ఈ అంతర్జాతీయ విమానాశ్రయం కనెక్టివిటీ, ఉపాధి, అభివృద్ధికి కొత్త దిశ చూపనుంది. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అల్లూరి సీతారా మరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది"అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏవియేషన్ అకాడమీ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సివి ల్ ఏవియేషన్ రంగంలో మెరుగైన అవకాశాలు కలుగుతాయని యువనేత మంత్రి లోకేష్ చేసిన సూచనకు స్పందిస్తూ, మానసా ట్రస్ట్ ద్వారా దాదాపు 150 ఎకరాల భూమిని ఉచితంగా అందించిన గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు పెద్దమనసు అభినందనీయమని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నెల్లూరులో ఎక్స్‌ప్రెస్ హైవే అవసరం

- గతంలో కేంద్ర మంత్రికి లేఖ రాశారు
- ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సమస్యకు మార్గం
- గతంలో హౌసింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై మంగళవారం సమీక్ష జరిగింది. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, బల్లి కళ్యాణ చక్రవర్తి, జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఇన్‌చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సోమిరెడ్డి పలు అంశాలు ప్రస్తావించారు. గిరిజనులు, నిరుపేదల ఇళ్ల నిర్మాణం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఇళ్ల నిర్మాణంలో చోటుచేసుకున్న అవినీతి థర్డ్ పార్టీ విచారణలోనూ నిర్ధారణ అయింది. పేదల ఇళ్ల విషయంలో అక్రమాలకు పాల్పడిన వారి పై కఠినచర్యలు తీసుకోవాలి. హౌసింగ్ శాఖపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. రిలయన్స్ కంపెనీ కోసం ముత్తుకూరు మండలంలో సేకరించిన 2600 ఎకరాల భూములు నిరుపయోగంగా ఉన్నాయి. 17 ఏళ్లుగా పంటలు లేకుండా ఖాళీగా ఆ భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. పూడిపర్తిలో 1981లో దళితులు, గిరిజనులకు కేటాయించిన 400 ఎకరాలకు పైగా భూములు కర్రతుమ్మ చెట్లతో అడవులుగా మారాయి. జిల్లాకు విశ్వసముద్ర, క్రిబ్ కో ఇథనాల్ ప్లాంట్లు వచ్చిన నేపథ్యంలో ఆ భూముల్లో మొక్కజొన్న సాగుపై దృష్టి పెట్టాలి. ఆ భూములు సాగులోకి వస్తే 100కు పైగా దళిత, గిరిజన కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది. నెల్లూరు నగర పరిధిలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య పెరిగిపో యింది..లెవల్ క్రాసింగుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయి. బుజబుజనెల్లూరు నుంచి పెన్నావంతెన వరకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం అవసరమవుతుంది. ఈ విషయమై నేను గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాసిన విష యాన్ని గుర్తుచేశారు. జిల్లా ఎంపీలు ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు పెట్టాలని కోరారు.

# దెబ్బతిన్న రహదారులకు మరో 500 కోట్లు

- ఆర్థికశాఖకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- మైలవరం నియోజకవర్గంలో పర్యటన



విజయవాడ (చైతన్యరథం): గొల్లపూడి టీడీపీ కార్యాలయానికి వచ్చిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు ఎన్టీఆర్ జిల్లా రహదారులకు సంబంధించి రూ.131 కోట్లు కేటాయించాం. మైలవరం నియోజకవర్గానికి దాదాపు రూ. 29.25 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.3,380 కోట్ల నిధులతో 15 వేల కి.మీ రహదారుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్న రహదారులను అభివృద్ధి చేయడానికి త్వరలో మరో రూ. 500 కోట్లు నిధులు కోసం ఆర్థిక శాఖకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. ఆ నిధులు మంజూరైన తర్వాత మిగిలిన రహదారుల అభివృద్ధి పనులు కూడా పూర్తి చేస్తాం. గత ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులన్నీ పూర్తిగా అధ్వాన స్థితికి దిగజారిపోయాయి. సాధారణం గా ప్రతి ఏటా రహదారుల రెన్యూవల్ పనులు జరుగుతూ ఉండాలి.. కానీ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఏనాడూ రోడ్లను పట్టించు కున్న పాపాన పోలేదు. కూటమి వచ్చాక సీఎం చంద్రబాబు ఆదేశాలతో సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారుల లక్ష్యంగా రోడ్ల ను అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అన్ని రహదారులను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతకు ముందు మైలవరం సెంటర్‌లో భారీ గజమాలతో సత్కరించి బాణాసంచా, ఊరేగింపుతో ఆత్మీయ స్వాగతం పలికారు. వెల్వడం, గణపవరం క్రాస్ రోడ్‌లో మంత్రికి హారతులు పట్టి, విజయ తిలకం దిద్దిన తెలుగింటి ఆడపడుచులు. ఈ సందర్భంగా వెల్వడం గ్రామంలో ఆర్ అండ్ బీ రహదారి అభివృద్ధికి శంకుస్థాపన చేశారు.

# రెవెన్యూలో సమూల ప్రక్షాళన



- జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే భూ రికార్డుల్లో తప్పులు
- కూటమి ప్రభుత్వ దిద్దుబాటు చర్యలు
- భూ సంబంధిత సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి (చైతన్యరథం): గత జగన్ ప్రభుత్వ అసంబద్ధ, అక్రమాల కారణంగానే రాష్ట్రంలో నేడు భూ సమస్యలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో 6688 గ్రామాల్లో తప్పుల తడకగా రీ సర్వే 1.0 సాగిందన్నారు. రీ సర్వే ఆధారంగా 6688 గ్రామాలకు గాను 4783 గ్రామాలకు పంపిణీ చేసిన భూ హక్కు పత్రాల్లో అనేక తప్పులు దొర్లాయి. విస్తీర్ణంలో తప్పులు, జాయింట్ ఎల్పీఎంలు, పేర్లు, సర్వే నెంబర్లు, ఆధార్ నెంబర్లలో తప్పులు వచ్చాయి. వీటికి తోడు భూమి హక్కు పత్రాలపై జగన్ బొమ్మ వేయడం రైతుల్లో మరింత ఆందోళన పెంచింది. ప్రజల ఆస్తులను హరించేందుకే జగన్ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు. రీ సర్వే లోనూ వైసీపీ నేతలు, కార్యకర్తలు క్షేత్ర స్థాయి సిబ్బందిని నయనా, భయనా అనుకూలంగా మార్చుకొని రైతులకు అన్యాయం చేశారు. కూటమి ప్రభుత్వం రీ సర్వే 1.0లో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు గ్రామ సభలు నిర్వహించగా 7.50 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. గ్రామ సభల అనంతరం కూడా రీ సర్వేలో జరిగిన తప్పులపై ప్రభుత్వానికి అర్జీలు వచ్చాయని మంత్రి తెలిపారు.

### కూటమి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు

అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేసింది. రీసర్వే జరిగిన 6688 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి నిబంధనల ప్రకారం చేయగలిగినవన్నీ 100 శాతం పరిష్కరించింది. భూమి పై హక్కు రైతులది..బాధ్యత ప్రభుత్వానిది.. అన్నట్లుగా 4783 గ్రామాలకు కొత్తగా ప్రభుత్వ రాజముద్రతో క్యూఆర్ కోడ్ తో పటిష్టమైన 22.33 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ఉచితంగా రైతులకు అందిస్తోందని. కొత్త పాస్ పుస్తకాల పంపిణీలో రైతులు కొన్ని సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తున్నారన్నారు.

### విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు:

కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్తగా చేస్తున్న రీ సర్వేలో ఇప్పటికే భూ యజమానులు తమ హద్దులుగా నిర్ణయించుకున్న భూమినే సర్వే చేస్తారు. రోవర్లతో పాటు కొత్త టెక్నాలజీతో చేస్తున్న సర్వే కారణంగా ఎటువంటి తప్పులకు ఆస్కారం ఉండదు. ఈ పద్ధతిలో సగటున ఫీల్డ్‌కు అయిదు స్క్వేర్ సెంటి మీటర్లు మాత్రమే తేడాకు అవకాశం ఉంటుంది. అదే వందేళ్ల క్రితం బ్రిటీష్ వాళ్లు కొలిచిన గొలుసు పద్ధతిలో ఎకరాకు ఐదు శాతం మేరకు ప్లస్ ఆర్ మైనస్ ఉండవచ్చునని బ్రిటీష్ వాళ్లే ప్రకటించారు. కొత్తగా చేస్తున్న రీ సర్వే ప్రకారం వారి రిజిస్టర్డ్ డాక్యుమెంట్‌లో ఉన్న మొత్తానికి, వారి పాస్ బుక్కులలో ఉన్న మొత్తం భూమితో గానీ సంబంధం లేదు. భూ యజమాని అప్పటికే నిర్ణయించుకున్న హద్దుల్లో ఎంత భూమి ఉంటే అంత భూమినే అతని భూమిగా పరిగణిస్తారు. దాన్నే కొత్త పాస్ పుస్తకంలో ఎక్కిస్తారు. అది కచ్చితమైన కొలతలతో మ్యాప్ రూపంలో కూడా ఉంటుంది. ఒక వేళ తమ హద్దులలో ఉన్న భూమిని సరిగ్గా కొలవలేదు అని భావిస్తే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొని తమ భూమిని తిరిగి కొలిపించుకోవచ్చు. కానీ ప్రస్తుతం విస్తీర్ణంలో సమస్యలు ఉన్నాయని చెబుతున్న రైతులు తమ పాత డాక్యుమెంట్లలో ఉన్న దాని కన్నా తగ్గిందని ఫిర్యాదు చేస్తున్నారు. కానీ వీరంతా ప్రస్తుతం తమ భూమి ఉన్న హద్దులనే ఏళ్ల తరబడి ఉపయోగించుకుంటున్నారు. అదే భూమిని ప్రభుత్వం ఇప్పుడు రీ సర్వే చేసి కచ్చితంగా ఎంత ఉందో తేలుస్తుంది. తమకు ఎంత భూమి ఉందో అంతే తమకు రీ సర్వేలో వచ్చిందని రైతులు అర్థం చేసుకోవాలన్నారు.

### ఎల్పీ నెంబర్లు, జాయింట్ ఎల్పీఎంల(ల్యాండ్ పార్శిల్ మ్యాప్) సమస్య:

దాదాపు 1,68,688 ఎల్పీ నెంబర్లను సరిదిద్దాల్సి ఉంది. వైసీపీ ప్రభుత్వం హడావిడిగా చేసిన రీ సర్వే కారణంగా వచ్చిన సమస్య ఇది. ఆ భూమికి సంబంధించిన ఎల్పీ నెంబర్‌లో చనిపోయిన తండ్రి, కొడుకు పేర్లు ఇద్దరివీ ఉన్నాయి. వీరిలో చనిపోయిన తండ్రి పేరు తీసేసి హక్కు కల్గిన కొడుకు పేరు ఒక్కదాన్నే ఉంచాలి. అలాగే సేల్, గిఫ్ట్ డీడ్ లలో అమ్మిన వారివి, కొన్నవారివి ఇద్దరి పేర్లు ఉన్నాయి. ఇందులో అమ్మిన వారి పేరు తీసేయాలి. అలాగే భూమి పైన లేని వారి పేర్లు కూడా ఎల్పీ నెంబర్లలో ఉన్నాయి. వీటిని కూడా తీసేయాలి. ఇలా దాదాపు 1,68,688 ఎల్పీ నెంబర్లు ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం వాటన్నింటనీ వెబ్ ల్యాండ్ లో వెరిఫికేషన్ పూర్తి చేసింది. మరో రెండు నెలల్లో వీటన్నింటనీ వంద శాతం సరిచేస్తారు.

ఇక జాయింట్ ఎల్పీఎమ్ లకు సంబంధించి 2,90,552 ఎల్పీఎమ్‌లు సబ్ డివిజన్ చేయదగినవిగా ఉండగా వాటిల్లో ఉమ్మడి వ్యవసాయంలో, ఇతర వినియోగంలో, గాని పరిశ్రమల కింద ఉన్నవి 1,45,471 జాయింట్ ఎల్పీఎమ్‌లు ఉన్నాయి. ఈ భూముల యజమానులు సబ్ డివిజన్ చేసుకునేందుకు అనుకూలంగా లేరు. మిగిలిన 1,45,081 జాయింట్ ఎల్పీఎమ్ లను సబ్ డివిజన్ చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. పక్రియను మరింత సరళతరం చేస్తూ ఎమ్మార్వోలకు అధికారాలను బదిలీ చేసింది. మార్చి 31 నాటికి జాయింట్ ఎల్పీఎమ్‌లు మొత్తాన్ని సబ్ డివిజన్ చేస్తామని మంత్రి తెలిపారు.

### సర్వే నెంబర్లు, పేర్లు, ఆధార్ నెంబర్లు, ఫోన్ నెంబర్లలో తప్పులు:

వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన రీ సర్వే 1.0 లో ఈ తప్పులు కూడా ఎక్కువగా దొర్లాయి. కానీ కూటమి ప్రభుత్వ ఆదేశాలతో అధికార యంత్రాంగం దాదాపు ఈ తప్పులన్నీ సరి చేసింది. పట్టాదారు పాస్ పుస్తకాలు ముద్రించిన తర్వాత కొందరు భూ యజమానులు చనిపోయారు. మరికొందరు భూమిని అమ్ముకున్నవారు ఉన్నారు. వీరి స్థానంలో కొత్తగా వచ్చిన హక్కుదారులను చేర్చుతూ కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వాల్సి ఉంది. ఇంకా ఏమైనా ఒకటి, రెండు తప్పులు ఉంటే సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది. ఈ మేరకు అధికార యంత్రాంగానికి ఆదేశాలు కూడా ఇచ్చామని మంత్రి తెలిపారు.

### రెండు రీ సర్వేల మధ్య తేడా

వైసీపీ ప్రభుత్వ కాలంలో రీ సర్వే పారదర్శకంగా నిర్వహించలేదు. రైతులకు ముందుగా సమాచారం ఇవ్వలేదు. చాలా చోట్ల వారి సమక్షంలో కొలతలు జరగలేదు. చేసిన సర్వేను కూడా సమగ్రంగా చేయలేదు. డేటా ఎంట్రీ కూడా సరిగ్గా చేయలేదు. సర్వే చేసే రోజుకు అందుబాటులో లేని రైతుల గురించి అసలే పట్టించుకోలేదు. సరిహద్దు రైతులను భాగాస్వాములను చేయలేదు. రీ సర్వే చేసే సమయంలో రైతుల నమ్మకాన్ని పొందలేదు. చాలా హడావిడిగా రీ సర్వేను ముగించారు. రీ సర్వే సమయాన్ని కేవలం 90 రోజుల్లోనే ముగించారు. కీలకమైన గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాల్యూయేషన్‌కు కేవలం 25 రోజులు మాత్రమే కేటాయించారు.

అదే కూటమి ప్రభుత్వం రీ సర్వే 2.0ను అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తోంది. రైతులకు కచ్చితంగా నోటీసులు అందజేస్తోంది. గ్రామాన్ని బ్లాక్‌లు గా విభజించి ఒక్కో బ్లాక్ లోని రైతులందరితో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి వారికి నిరంతరం సమాచారం అందజేస్తోంది. వారి సమక్షంలోనే రీ సర్వే చేస్తోంది. సరిహద్దు రైతులను కూడా భాగాస్వాములను చేస్తోంది. రైతుల అందుబాటులో లేకుంటే వీడియో కాల్ ద్వారా వివరాలు వెల్లడిస్తోంది. వైసీపీ ప్రభుత్వం రీ సర్వే సమయాన్ని కేవలం 90 రోజుల్లో ముగించగా కూటమి ప్రభుత్వం 175 రోజుల గడువు నిచ్చింది. కీలకమైన గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాల్యూయేషన్‌కు 75 రోజులు సమయాన్నిచ్చింది. అందువల్లే వైసీపీ హయాంలో రీ సర్వేలో కనీసం 10 శాతానికి పైగా తప్పులు దొర్లగా కూటమి ప్రభుత్వం చేస్తున్న రీ సర్వేలో తప్పులు ఒక్క శాతం కన్నా కూడా తక్కువగానే ఉంటున్నాయి. వాటిని కూడా గుర్తించి అధికార యంత్రాంగం వెంటనే సరి చేస్తోందని మంత్రి చెప్పారు.

దశాబ్దాలుగా రెవెన్యూ వ్యవస్థ అనేక చిక్కుముడులతో ఉంది. జగన్ ఐదేళ్ల పాలన దాన్ని మరింత సంక్లిష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తోంది. 18 నెలల కాలంలో ఎన్నో సంస్కరణలు తెచ్చింది. రెవెన్యూ వ్యవస్థను పీపుల్స్ ఫ్రెండ్లీగా మార్చుతోంది. అయితే జగన్ చేసిన పాపాలు రెవెన్యూ వ్యవస్థలోనూ ఇంకా వెంటాడుతున్నాయి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌తో ఆ సమస్యలన్నింటినీ కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. రెవెన్యూ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

# మతి భ్రమించి భ్రమల్లో జగన్



స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు : జిల్లా కలెక్టర్ శ్రీధర్

- కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఎద్దేవా
- ఏపీని తానే అభివృద్ధి చేసినట్లు భ్రమలో బతికేస్తున్నారు
- రైతు సంక్షేమ ప్రభుత్వం మాది
- ఆపత్కాలంలో రైతన్నలను ఆదుకున్నాం
- పట్టాదారుల పాస్ బుక్ లపై రాజముద్రతో రైతులకు సర్వ హక్కులు
- గత ప్రభుత్వంలో అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికి తీస్తున్నాం
- అక్రమార్కులెవరినీ వదలిపెట్టే ప్రసక్తేలేదు
- కడప జిల్లా వీరప్పనాయునిపల్లెలో ఉల్లి రైతులకు నష్టపరిహారం పంపిణీ చేసిన మంత్రి సవిత

కడప (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వంలోని అక్రమాలకు ఒక్కొక్కటిగా వెలికి తీస్తున్నామని, అక్రమార్కులెవరినీ వదలే ప్రసక్తే లేదని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. లండన్ మందులు వాడినా జగన్ మానసిక పరిస్థితి బాగాలేదని, రాష్ట్రాన్ని తానే అభివృద్ధి చేసినట్లు భ్రమపడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, పంట నష్టపరిహారాన్ని సకాలంలో అందించి అండగా నిలిచిందని తెలిపారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం వీరప్పనాయునిపల్లెలో స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ సీహెచ్.శ్రీధర్ తో కలిసి మంగళవారం ఉల్లి రైతులకు నష్టపరిహారాన్ని మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాలతో రైతుల ఇబ్బందుల పాలైనప్పుడు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కర్నూలు, కడప జిల్లాలకు చెందిన 37,752 మంది ఉల్లి రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున రూ.128.33 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. కడప జిల్లా ఉల్లి రైతులకు రూ.28.40 కోట్లకు పైగా కోట్ల పరిహారం అందజేశామన్నారు. కమలాపురం నియోజకవర్గ రైతులకు రూ.11.32 కోట్లు, మైదుకూరు రైతులకు రూ.7.73 కోట్లు, పులివెందుల రైతులకు రూ.6.16 కోట్లు, జమ్మలమడుగు రైతులకు రూ.2.99 కోట్లు అందజేశామన్నారు. చిన్న రైతు,పెద్ద రైతు అన్న తేడా లేకుండా అందరికీ న్యాయం చేశామన్నారు. కోకో, పొగాకు, మామిడి, మిర్చి రైతులు.. తగ్గిన ధరల వల్ల నష్టపోకుండా మద్దతు ధర అందజేశామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతలుగా 46 లక్షలకు పైగా రైతులకు రూ.6,310 కోట్లు అందజేశామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహమిస్తోందని వెల్లడించారు. సర్వారాయ సాగర్ ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి సీఎం చంద్రబాబు సుముఖతతో ఉన్నారని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మంత్రి సవిత వెల్లడించారు.

**జగన్ మానసిక పరిస్థితి బాగోలేదు**

జగన్ రెడ్డి మానసిక పరిస్థితి రోజు రోజుకూ దిగజారిపోతోందని, ఆయనకు లండన్ మందులు పని చేయనట్టుందని, ఏపీని తానే అభివృద్ధి చేసినట్లు భ్రమల్లో బతికేస్తున్నారని ఎద్దేవా చేశారు. భోగాపురం ఎయిర్ పోర్టు తానే నిర్మించానని, విశాఖకు డేటా సెంటర్ ను కూడా తెచ్చింది ఆయనేనని జగన్ చెప్పుకోవడం ఆయన దిగజారిన మానసిక పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం ఘనత అంతా సీఎం చంద్రబాబుదేనన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి కారణం జగనేనని మంత్రి సవిత స్పష్టం చేశారు. జగన్ అసమర్థత వల్లే ఆ ప్రాజెక్టు నిలిచిపోయిందన్నారు.

**రాజముద్రతో రైతులకు సంపూర్ణ హక్కులు**

రైతుల పట్టాదారు పాస్ బుక్ లపైనా, సర్వేరాళ్లపైనా జగన్ తన బొమ్మను ముద్రించుకుని రైతులను, భూ యజమానులు భయభ్రాంతులకు గురిచేశారని మంత్రి సవిత ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. పట్టాదారు పాస్ బుక్ లపై జగన్ బొమ్మను తొలగించి, రాజముద్ర వేసి రైతుల భూ హక్కులకు రక్షణ కల్పించామన్నారు. రైతులకు తమ భూములపై సంపూర్ణ హక్కులు కల్పించామన్నారు. అయిదేళ్లలో జగన్ అయిదు సార్లు పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి యూనిట్ పై 13 పైసల చొప్పున ట్రూ అప్ ఛార్జీలు తగ్గించిందన్నారు.

మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా రైతులు పంటలు వేసి లాభాలు ఆర్జించాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సూచించారు. ఉల్లి రైతులు నష్టపోవడానికి ప్రధాన కారణం ధర లేకపోవడం, స్థానిక మార్కెట్‌కు అవసరం లేని రెడ్ ఉల్లిని ఉత్పత్తి చేయడంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు కూడా మరో కారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హార్టీ కల్చర్ ను ప్రోత్సాహిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏయే పంటలు వేయాలో హార్టీకల్చర్, అగ్రికల్చర్ అధికారులను అడిగి తెలుసుకుని రైతులు సాగుచేయాలన్నారు. స్మార్ట్ వ్యవసాయంతోనే అధిక లాభాలు సాధ్యమవుతాయన్నారు.

స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి మాట్లాడుతూ, ఉల్లి రైతుల సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుళ్లగానే, నష్టపరిహారం పంపిణీకి అంగీకరించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 60 నెలల్లో చేయని అభివృద్ధిని 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. సర్వారాయ సాగర్ ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి సీఎం చంద్రబాబు అంగీకరించారన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించే అవకాశం ఉందని ఎమ్మెల్యే కృష్ణచైతన్య రెడ్డి తెలిపారు. అనంతరం ఉల్లి రైతులకు రూ.28.40 కోట్ల మెగా చెక్ ను కలెక్టర్ శ్రీధర్ తో కలిసి మంత్రి సవిత అందజేశారు.

మంత్రి సవితను, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిని ఉల్లి రైతులు, కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఉల్లి రైతులకు నష్టపరిహారం పంపిణీకి విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవితకు, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు, స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి, టీడీపీ కడప జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డికి వీరప్పనాయునిపల్లె వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నర్సింహారెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి అడుగు రైతు సంతోషం కోసమే

- 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- విజయనగరం జిల్లాలో మంత్రి పర్యటన

బొండపల్లి/విజయనగరం (చైతన్యరథం): రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో సుమారు 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రైతుకు ఎటువంటి కష్టం రాకుండా వెన్నంటే ఉండి ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి అడుగు రైతు సంతోషం కోసం, సంక్షేమం కోసమేనని ఆయన పేర్కొన్నారు. మంత్రి మనోహర్ మంగళవారం విజయనగరం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా బొండపల్లి మండలం రాచకిండాం గ్రామంలో పర్యటించిన మంత్రి, నేరుగా రైతుల కల్లాల వద్దకు వెళ్లి వారితో మమేకమయ్యారు. క్షేత్రస్థాయిలో ధాన్యం నిల్వలను, నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఆయన, కొనుగోలు ప్రక్రియపై రైతులతో సుదీర్ఘంగా చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు బండారు కృష్ణమూర్తి, గులిపిల్లి వెంకటరమణ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తమకు ఎటువంటి సమస్యా లేదని, డబ్బులు 24 గంటలలోపే జమ అవుతున్నాయని చెప్పారు. అనంతరం అక్కడ నిర్వహించిన రైతుల సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, అన్నదాతల వెన్నంటే ఉంటూ వారికి ఎటువంటి కష్టం రానివ్వబోమని స్పష్టం చేశారు. గతంలో ధాన్యం డబ్బుల కోసం రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తోందని వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ప్రభుత్వం భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుందని ఆయన తెలిపారు. ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు. ఈ నెల 10వ తేదీలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేసి, గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. గతేడాది 31 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించగా, ఈ ఏడాది 51 లన్నులు సేకరించి కొత్త రికార్డును సృష్టిస్తామని పేర్కొన్నారు. 97.6 శాతం మందికి 24 గంటల్లోపే డబ్బులు జమ అయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం కేవలం 29 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించిందని, అలాగే చివరి ఏడాది రైతులకు రూ.1674 కోట్లు, మిల్లర్లకు సుమారు రూ.1100 కోట్లు బకాయిలు ఉంచేసిందని చెప్పారు.

రైతులు పండించిన సన్నరకం బియ్యాన్ని సేకరించి సుమారు 36000 పాఠశాలలకు, 4వేల హాస్టల్లకు మధ్యాహ్న భోజనం కోసం సరఫరా చేస్తున్నామని చెప్పారు. బియ్యం బస్తాలపై వాటిని పండించిన రైతు పేరును కూడా రాస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం మందికి వ్యవసాయం ద్వారానే ఉపాధి లభిస్తోందని, రైతు కుటుంబాల ఆదాయాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజ ఆకలిని తీర్చే రైతుకు నమ్మకం, భద్రత కల్పించి, భరోసానివ్వడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి చెప్పారు.

సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్, ఎండీ ఎస్. ఢిల్లీరావు మాట్లాడుతూ, ఎంతో కష్టపడి పంట పండించే రైతు నష్టపోకూడన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోవడానికే ఇలా పర్యటనలు చేస్తున్నామని చెప్పారు.

జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 96 శాతం మంది సన్న, చిన్నకారు రైతులేనని, వారంతా ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ధాన్యం సేకరించిన వారిలో 95 శాతం మందికి 24గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ జేస్తున్నామన్నారు.

జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ మాట్లాడుతూ, జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటికే 3.37 లక్షల టన్నులను సేకరించామని చెప్పారు. డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, గజపతినగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ మంత్రి పడాల అరుణ, కూటమి నాయకులు కొండపల్లి కొండబాబు, మర్రాపు సురేష్, రెడ్డి పావని, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి, సివిల్ సప్లయిస్ డిఎం బొడ్డేపల్లి శాంతి, ఆర్‌డిఓ డి.కీర్తి, తాహేల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ గిరిబాల, డిప్యుటీ ఎంపిడిఓ జనార్ధనరావు, ఇతర అధికారులతో పాటు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

**మిల్లర్లపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం**

విజయనగరం జిల్లాలోని రైస్ మిల్లర్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన బొండపల్లి లోని లక్ష్మీనారాయణ మోడరన్ రైస్ మిల్లును మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లర్ల అసోసియేషన్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యాన్ని మర పట్టి ప్రభుత్వానికి అప్పగించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి అసహనాన్ని వ్యక్తం చేశారు. సీఎంఆర్ విషయంలో ఎందుకు వెనుకబడ్డారని నిలదీశారు. ఇప్పటికి కేవలం 17 శాతం మాత్రమే పూర్తి చేయడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. బ్యాంకు గ్యారంటీల విషయంలో కూడా జిల్లాలోని మిల్లర్లకు వెసులుబాటు ఇచ్చామని, అయినప్పటికీ మిల్లింగ్ విషయంలో పెద్దగా శ్రద్ధ చూపడం లేదని అన్నారు. ఈ నెల 8 వ తేదీ లోగా 45,000 మెట్రిక్ టన్నులు పూర్తి చేయాలని మిల్లర్లను మంత్రి ఆదేశించారు. గోదాములు, నిల్వ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని, ఎఫ్‌సీఐ అంశాన్ని కూడా పరిష్కరించామని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్యూ ఆర్ కోడ్ ప్రవేశపెట్టి దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.



**పండగ ముందే ధాన్యం డబ్బులు అందాలి**

సంక్రాంతి పండగ ముందే ధాన్యం కొనుగోళ్ళ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసి, వారు నిజమైన పండగ జరుపుకునేలా చూడాలని అధికారులను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. విజయనగరం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో శాఖ ఎండీ ఎస్.ఢిల్లీ రావుతో కలసి అధికారులతో మంగళవారం మంత్రి ముఖాముఖి చర్చించారు. ధాన్యం సేకరణలో సమస్యలపై, గోడౌన్ స్పేస్, మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారంటీల సమస్య, స్టోరేజ్ ఇబ్బందులు, తదితర అంశాల పై ఆరా తీసారు. రైతులతో ఆర్.డి.ఓలు స్వయంగా మాట్లాడి ఏదైనా సమస్య ఉంటే వెంటనే స్పందించాలని తెలిపారు. పండగ ముందే షెడ్యూల్ వేసుకొని వచ్చే 4,5 రోజుల్లోనే ధాన్యం కొనుగోళ్ళు చేయాలనీ, అలాగే చెల్లింపులు వెంట వెంటనే జరగాలని సూచించారు. రైతుల్లో నమ్మకం కలిగేలా రెవిన్యూ అధికారుల చర్యలు ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఏదైనా సమస్య ఉంటే జేసి దృష్టిలో పెట్టాలని అన్నారు. మిల్లర్లు మనం చెప్పినట్లు నడుచుకోవాలని, అందులో ఎటువంటి రాజీ ఉండవద్దని స్పష్టం చేసారు.

**ఆర్.ఎస్.కే సందర్శన:**

అనంతరం మంత్రి పెద తాడివాడలో రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసారు. తేమ యంత్రాన్ని, రికార్డులను పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడారు. మిల్లర్ల తో మాట్లాడి ప్రభుత్వానికి సహకరించాలని, రైతులకు ఇబ్బంది పెట్టవద్దని కోరారు. రైతులతో మాట్లాడి అధిక దిగుబడి వచ్చే వంగడాల పై అవగాహన పెంచుకోవాలని, రైతులకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. అనంతరం సచివాలయం వద్ద ప్రజల నుద్దేశించి మాట్లాడారు.

# ఇసుక పంపిణీ వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి

- అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలు
- కలెక్టరేట్‌లో మైన్స్ శాఖ పనితీరుపై సమీక్ష

రాజమండ్రి(చైతన్యరథం): దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఏపీలో ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని, ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాల్లో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని గుర్తించి సమర్థవంతంగా అధిగమించాలని గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైన్స్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక సరఫరా, ఉచిత ఇసుక పాలసీ అమలు, అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణ, ప్రజల సంతృప్తి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ గతంలో ఇసుక విధానాల్లో జరిగిన లోపాల కారణంగా భవన నిర్మాణ రంగం వెనుకబడిందని, ఇప్పుడు అలా జరగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించా రు. ఇసుక రీచ్‌ల నిర్వాహకులు అపరాధ రుసుములపై చేసిన ఆరోపణలను పరిశీలిస్తామని, అయితే చట్టబద్ధమైన విధానాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇసుక లభ్యమయ్యే విషయంలో లోపాలను వెంటనే




గుర్తించి సరిదిద్దాలని, ఇసుక రవాణాలో బిల్లులు తప్పనిసరిగా ఉండాలని, అక్రమ రవాణా, అధిక లోడ్, అక్రమ మైనింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సంతృప్తి ముఖ్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుక రవాణా విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో గత మూడు నెలల్లో సుమారు 10 శాతం పెరుగుదల నమోదవడం సానుకూల పరిణా మమని, ఈ స్థాయిని మరింత పెంచేలా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ (ఎఫ్‌ఏసి)/జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ మాట్లాడుతూ అధిక లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై గనులు, పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఇసుక లారీలలో ఓవర్ లోడింగ్ కారణంగా రహదారి ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో అధిక లోడ్‌ను అరికట్టేందుకు, అలాగే నదుల్లో బోట్ల ద్వారా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిగా కట్టడి చేయడానికి పోలీసు శాఖ సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. జిల్లా గనులు, భూగర్భ వనరుల అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి జిల్లా ప్రగతిపై వివరాలు తెలియజేస్తూ జిల్లాలో 77 చట్టబద్ధ అనుమతులున్న ఇసుక రీచ్‌లలో సుమారు 4.13కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అదనంగా అనుమతుల ప్రక్రియలో ఉన్న 43 రీచ్‌లలో 1.36 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. అక్రమ రవాణాపై చర్యలతో సరిహద్దు గ్రామాల్లో ఇసుక బుకింగ్‌లు సుమారు 83 శాతం తగ్గాయని, గ్రావెల్, ఓపెన్ ఎర్త్, రోడ్ మెటల్ అక్రమ తవ్వకాలపై రూ.39.31 లక్షల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్డీవో రాణి సుస్మిత, ఇసుక రీచ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.



## బాలికల సంక్షేమంలో రాజీ పడే ప్రసక్తే లేదు

- పేద విద్యార్థులపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ
- వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- బాలికల కళాశాల వసతిగృహంలో ఆకస్మిక తనిఖీ

గుంటూరు(చైతన్యరథం): బాలికల సంక్షేమం, ఆరోగ్యం, భద్రత అంశాల్లో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర సాంఘి క సంక్షమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం గుంటూరులో సామాజిక పరివర్తన బాలికల కళాశాల వసతిగృహంలో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహంలో వంటగది, మరుగుదొడ్లుతో పాటు ప్రాంగణమంతా మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్న వారితో కలిసి భోజనం చేశారు. వసతి గృహంలో పరిశుభ్రత, పారిశుధ్యం మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు. పేద విద్యార్థుల సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విద్యార్థులకు వసతిగృహాల్లో మెరుగైన సంక్షమం, సౌకర్యాలు అందిస్తున్నాం. పేద విద్యార్థుల సంక్షమం ఆరోగ్యం భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. బాలికల భద్రత, ఆరోగ్యంపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని సూచించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కలెక్టర్ తమీమ్ అన్సారియా వసతిగృహం తనిఖీలో పాల్గొన్నారు.



## ఏపీలో ముగిసిన మారిషస్ అధ్యక్షుడి పర్యటన

*- వీడ్కోలు పలికిన మంత్రి కందుల దుర్గేష్*

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో నాలుగురోజుల పర్యటనను విజయవం తంగా ముగించుకున్న మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షుడు హెచ్.ఈ.ధరంబీర్ గోకుల్ గన్నవరం విమానాశ్రయం నుంచి స్వదేశా నికి తిరుగు పయనమయ్యారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గన్నవరం విమానాశ్రయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. జనవరి 3న ఏపీకి చేరుకున్న మారిషస్ అధ్యక్షుడు నాలుగు రోజుల పర్యటనలో భాగంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో పర్యటించారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమల, రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. ఈ పర్యటన ద్వారా మారిషస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పర్యాటక, సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడతాయని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**తిరుపతిలో మంత్రి ఆనం ఘన స్వాగతం**

తిరుపతి: అంతకుముందు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మారిషస్ అధ్యక్షుడు ధరంబీర్ గోకుల్‌కు దేవాదాయ శాఖ మంత్రి ఆనం



రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఘనస్వాగతం పలికారు. తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన ఇక్కడకు వచ్చారు. స్వాగతం పలికిన వారిలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## సామాజిక సంక్షేమ బోర్డుతో ఎస్సీ, ఎస్టీలకు మేలు

- విజన్ 2047 లక్ష్యంగా సంక్షేమ ఫలాలు
- జగన్‌రెడ్డి బోర్డుతో పనిలేదని మూసేశారు
- సీఎం చంద్రబాబు తిరిగి ప్రారంభించారు
- బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య

మంగళగిరి(చైతన్యరథం): విజన్ 2047 లక్ష్యంగా పేదలకు సంక్షమ ఫలాలు ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారని రాష్ట్ర సామాజిక సంక్షమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. చంద్రబాబు అభిమానంతో రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారు. గత ఐదేళ్ల జగ న్‌రెడ్డి పాలనలో బోర్డు పేరు, బోర్డు రాష్ట్రంలో ఎక్కడా వినిపించిన దాఖలాలు లేవు. రెండు నెలలు కొనసాగించి బోర్డుతో ఎటువంటి పని లేదని, ఎస్సీ, ఎస్టీలకు పథకాలు అమలు చేయాల్సిన అవస రమే లేదని 2023 మార్చి 16న జీఓ 8 తెచ్చి ఈ బోర్డును మూసేశారు. మళ్లీ 2023 జూన్ 27న జీఓతో ఆగస్టు 4 వరకు కొనసాగిస్తూ ఒక చైర్మన్‌ను ఏర్పాటు చేశారు. మళ్లీ పూర్తిగా నిధు లు లేవని తాళం వేసేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించి దాదాపుగా 70 ఏళ్లకు పైగా రాజ్యాంగ పరంగా ముఖ్యం గా ఎస్టీ, ఎస్సీల సంక్షేమానికి సంబంధించిన బోర్డు అని భావించి జీఓ నెం.284 25-11-2025 ద్వారా బోర్డును తిరిగి ప్రారంభిం చారు. సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాల్సిన బాధ్యతను బోర్డు భూజాన వేసుకుంది. లోకేష్



యువగళం పాదయాత్ర చేస్తున్న తరుణంలో గన్నవరం వచ్చినప్పుడు మేనిఫెస్టోలో త్రిదళ పథకం పెట్టాలని దళిత మేనిఫెస్టోను అందజేశాను. అదే బాధ్యత ల్లోకే నేను వచ్చినట్లు తెలిపారు.

**ఎస్సీ లబ్ధిదారులకు మేలు చేసేలా చర్యలు**

అర్హులైన 4,400 ఎస్సీ లబ్ధిదారులకు లక్ష నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు రూ.50 వేల సబ్సిడీతో రూ.63 కోట్లు మంజూరు చేస్తూ సీఎం చంద్రబాబు జీఓ జారీ చేశారు.గతంలో ఎన్ఎఫ్ఎస్‌డీసీ, ఎన్ఎఫ్ఎస్‌కేవై కింద పథకాలు తీసుకుని అ రుణానికి వడ్డీ చెల్లించలేక ఆందోళన కార్యక్రమాలను కూడా చేపట్టారు. మంత్రి ఆ ధర్నా కార్యక్రమానికి వెళ్లి వారికి హామీ ఇచ్చారు. అలా కట్టలేని దళితులు 11,479 మందికి దాదాపు రూ.43 కోట్లు వడ్డీ మాఫీ చేశారు. అసలు కట్టేందుకు ఒక నాలు గు మాసాలు వెసులుబాటు కల్పించారు. రాష్ట్రంలో ని అన్ని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో దాదాపు 1350 మంది శానిటరీ వర్కర్లను నియమించేలా కూటమి ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. ఇటీవల అనకాపల్లి పర్యటనలో సీఎం ఒక హాస్టల్‌ను సందర్శించి దాదాపు 70 వేల మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహి స్తామని ప్రకటించారు. నేను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రతి ఆదివారం "వారం వారం సంక్షేమ ఆదివారం" అని కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలో ఉన్న అన్ని హాస్టళ్లను పరిశీలి స్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలు ముగిసిన తరువాత సీఎంకి నివేదిస్తాను. రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్లలో విద్యార్థుల భద్రతలపై ప్రత్యేక చొరవ తీసుకుంటుంది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో "అమ్మ" అనే మాట లేదు.. బూతులు మాత్రమే ఉండేవి. రప్పా.. రప్పా పార్టీతో బడుగు లు ఎంత దూరంగా ఉంటే అంతా మంచిదనేది నా సూచన. 2029 ఎన్నికల్లో 88 సీట్లు మ్యాజిక్ ఫిగర్ దాటగానే పసుపు చొక్క వేసుకునేందుకు భయపడతారని బెదిరిస్తారా? ఎవరి కళ్లలో ఆనందం చూడటానికి విచ్చల విడిగా మాట్లాడుతున్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంత పరితపిస్తున్నారో మాకు తెలుసు.. వైసీపీ నాయకులు ఇంకా ఎంతకాలం అబద్దాలతో బతుకుతారు అని ప్రశ్నించారు. భోగాపురం వెళ్లేందు కు ఎర్ర బస్సుకే దిక్కు ఎయిర్‌పోర్టు ఎందుకు అని మాట్లాడారు.. కానీ, ఇటీవల జరిగిన ట్రయల్ రన్‌తో ఆ ఘనత తమదేనని జగన్‌రెడ్డి క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల కోసం కూటమి ప్రభుత్వం చాలా సీరియస్‌గా పని చేస్తుంది. రప్పా రప్పా పార్టీ మీకేదో నాలుగు రాళ్లు ఇస్తుందని ఏది పడితే అది చేస్తే నష్టపోతారు. వారితో జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు.

# సీతంపేటలో అందుబాటులోకి వందల పడకల ఆస్పత్రి

**• ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



సీతంపేట (చైతన్యరథం): సీతంపేట ఏరియా హాస్పిటల్ ప్రారంభోత్సవం పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట పట్టణం పరిధిలో (నాబార్డ్– XXV) 1.97 లక్షల నిధులతో నిర్మించిన వంద పడకల కొత్త ఏరియా హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ హాజరై, ప్రజల మధ్యలో హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ నూతన 100 పడకల ఏరియా హాస్పిటల్ అందుబాటులోకి రావడంతో సీతంపేట, పాలకొండ పరిసర ప్రాంతాల గిరిజనులు, మహిళలు, పిల్లలు మరియు సాధారణ ప్రజలకు అత్యవసర, ప్రసూతి, శిశు చికిత్స వంటి వైద్య సేవలు మరింత సులభంగా లభించే అవకాశముంది. ఆరోగ్య సదుపాయాల బలోపేతం ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజల ఆరోగ్య భద్రతను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యంగా పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రెవిన్యూ వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు

**•కూటమి ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు నాంది**

**•ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**



కురుపాం (చైతన్యరథం): మన్యం జిల్లా, గురుగుబిల్లి మండలం శివ్వాం గ్రామంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నాడు మండల తహసీల్దారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రెవెన్యూ సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పట్టాదారు పాసుపుస్తకాలలో అసలు లబ్ధిదారుల ఫోటోలు లేకుండా, ఇతరుల ఫోటోలు ఉండటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రస్తుతం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా, నిర్లక్ష్యం లేకుండా అమలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, ఆయా గ్రామాల్లో రీ-సర్వే చేయించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా ఉంటా

**: ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



ఏలూరు (చైతన్యరథం): దివ్యాంగులకు అండగా ఉంటానని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం ఏలూరు పట్టణ సమీపంలోని దొండపాడులో ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ఎంపీ సందర్శించారు. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఇఫ్కో – టోక్యో సంస్థ అందజేసిన వివిధ పరికరాలను 70 మంది విభిన్న ప్రతిభావంతులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి దివ్యాంగులకు వినికిడి పరికరాలు, ట్రై సైకిల్స్, కృత్రిమ పరికరాలు పంపిణీ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. దివ్యాంగుల జీవితాల్లో భరోసా కల్పించే విధంగా సంస్థ చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా దివ్యాంగులను ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు

**•రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం కావాలి : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



నరసన్నపేట (చైతన్యరథం): కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం కావాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వ్యాఖ్యానించారు. మంగళవారం పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలకు చిరు సన్మానాలు చేసి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ... సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ పునాదులని, కష్టపడుతూ, చురుకుగా పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని కార్యకర్తలకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించడంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడాలన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో కొనసాగాలని ప్రోత్సహిస్తూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లతోపాటు పలువురు కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేస్తూ, అభినందనలు తెలియజేశారు.

**నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ...** కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజా రంజక పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామన్నారు. ఇదే స్ఫూర్తితో అందరినీ సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ఖాకి చొక్కాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): గత ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినప్పటికీ ఆటో డ్రైవర్లకు చంద్రబాబు ప్రభుత్వం ప్రతిఏటా 15000 చొప్పున నగదు మొత్తాన్ని చెల్లిస్తుందని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పేర్కొన్నారు పార్వతీపురంలోని శ్రీజన్ స్కూల్లో ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఖాకి చొక్కాల కంపెనీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆటో డ్రైవర్లను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వారి కష్టసుఖాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ... శ్రీ శక్తి పథకం ప్రవేశ పెట్టడంతో ఆటో డ్రైవర్లకు గిరాకీ తగ్గి ఇబ్బంది పడుతుండటాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ఆదుకోవాలని లక్ష్యంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. గత ఎన్నికల్లో ఆటో డ్రైవర్ల అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచారని వారంతా సంతోషంగా ఉండాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్ డ్రైవర్ లైసెన్సు తదితర పత్రాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని కుటుంబ భద్రతను దృష్టిలో పెట్టుకుని వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీజన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీలు తగ్గింపు

**• ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



పాతపట్నం (చైతన్యరథం): విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే సుపరిపాలన అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని ప్రథమ లక్ష్యంగా పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని అన్నారు.గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా విద్యుత్ రంగం తీవ్ర ఆర్థిక ఒత్తిడులు, గందరగోళ పరిస్థితులను ఎదుర్కొందని విమర్శించారు. విద్యుత్ అనేది రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగమని అన్నారు. అలాంటి రంగాన్ని అవివేకపూరిత నిర్ణయాలతో అప్పులపాలు చేసి, రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని ఆరోపించారు. 2019లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారని గుర్తు చేశారు. అయితే జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సుమారు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని, విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపట్టిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా, వేల కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం భరించిందని చెప్పారు. తాజాగా రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీలను కూడా ప్రజలపై మోపకుండా ప్రభుత్వం భరించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారిగా ట్రూ డౌన్ నమోదు కావడం కూటమి ప్రభుత్వం తీసుకున్న సంస్కరణల ఫలితమని తెలిపారు. దీని ద్వారా యూనిట్‌కు 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గడం ప్రజలకు గొప్ప ఊరట అని అన్నారు. అలాగే జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.3.50 వసూలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్‌కు రూ.1.50కు తగ్గించామని తెలిపారు. విద్యుత్ కొనుగోలు ధరను కూడా రూ.5.19 నుంచి రూ.4.70కు తగ్గించడం ద్వారా రాష్ట్రంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించామని చెప్పారు.రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ రంగాల్లో ముందుకు సాగుతున్నామని, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర సబ్సిడీకి అదనంగా రూ.20 వేల సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే కూటమి ప్రభుత్వ నిర్ణయాలు భవిష్యత్తులో మరింత ఫలితాలను ఇస్తాయని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు విశ్వాసం వ్యక్తం చేశారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# ప్రభుత్వ వసతి గృహాలను ప్రైవేట్ హాస్టళ్లకు ధీటుగా అభివృద్ధి చేస్తాం

●కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు



కాకినాడ (చైతన్యరథం): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ప్రైవేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కాకినాడ నగరంలోని జగన్నాథపురంలో గల ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం నెం.1, శివాలయం వద్ద నెం 2 వసతి గృహం, డైరీఫార్మ్ సెంటర్ వద్ద ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం మరియు పిఆర్ ప్రభుత్వ కళాశాల నందు కళాశాల వసతి గృహంను ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఇంజనీరింగ్ అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నెలకొన్న సమస్యలు, శిధిలావస్థకు చేరుకున్న భవన పరిస్థితిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వసతి గృహంలో ఎదురవుతున్న సమస్యలను వార్డెన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ... ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినీల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ సరైన వసతి సౌకర్యాలు లేక విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దాదాపు 60 ఏళ్ల క్రితం నిర్మించిన భవనంలోనే విద్యార్థినీలు ఉన్నారని, ప్రస్తుతం అది శిధిలావస్థకు చేరుకుందని ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వసతి గృహానికి నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, బాలికల వసతి గృహం నెంబర్ 2 సంబంధించి నూతన గృహంలో విద్యార్థినిలకు అన్ని మౌలిక సదుపాయాలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా డైరీ ఫారం సెంటర్ నందు ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు కూడా విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నదని వీటి యందు కూడా అన్ని మౌలిక సదుపాయాలు అందించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా పిఆర్ ప్రభుత్వ కళాశాల నందు కళాశాల వసతి గృహం నందు దాతల సహాయముతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రైవేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు ధీటుగా అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ వసతి గృహాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. విద్యార్థినీలకు అనుకూలమైన, సురక్షితమైన మరియు మంచి వాతావరణంలో ఉండే విధంగా నూతన వసతి గృహాలను నిర్మాణానికి ప్రతిపాదనలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ. సంక్షేమ శాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏబీసీ డబ్ల్యుఓ రామకృష్ణ, వసతి గృహ వార్డెన్ ఫ్లోరెన్స్, మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ మచ్చారావు, డీఈ ఆదినారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తోంది



ఏలూరు (చైతన్యరథం): అవసరార్థులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణాంశంపై కూటమి ప్రభుత్వానికున్న నిబద్ధతకిదే నిదర్శనమని ఆయన వెల్లడించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నగరానికి చెందిన 32 మందికి మంజూరైన 15లక్షల 33వేల 738 రూపాయల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, 2లక్షల వెయ్యి 840 రూపాయల విలువైన ఒక ఎల్వోసి కాపీని బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అవసరార్థులకు సాయమందించే విషయంలో కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందన్నారు. దానిలో భాగంగానే ఇటు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న 420 మంది అవసరార్థులకు వైద్యసహాయం నిమిత్తం ఇప్పటివరకూ 4కోట్ల, 19లక్షల, 10వేల, 870 రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి, వారికి ఆర్థిక భరోసా కల్పించినట్లు చెప్పారు. తన క్యాంపు కార్యాలయంలో నిరంతరం వినతులు స్వీకరించే సమయంలో వచ్చిన సిఎంఆర్ఎఫ్ అర్జీలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్న ఆయన భవిష్యత్తులో మరింత మంది అవసరార్థులకు సాయం అందించనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మరియు వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



దెందులూరు (చైతన్యరథం): మహిళల ఆర్థికాభివృద్ధి సాధికారతకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, గ్రామీణ మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రోత్సహించేలా నియోజకవర్గంలో 800 యూనిట్లు మంజూరు చేసి ఆసక్తి కలిగిన మహిళలకు అందించటం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జరిగిన లబ్ధిదారులకు పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి మరియు సాధికారతకు అండగా నిలుస్తుందని, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ఉచిత బస్సు ప్రయాణం అందించడంతోపాటు తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఎంత మంది చదువుకునే పిల్లలు ఉంటే వారందరికీ కూడా డబ్బును నేరుగా వారి తల్లి అకౌంట్‌కు జమ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామీణ మహిళలకు జీవనోపాధిని కల్పించే కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో మండలానికి 200 యూనిట్లు చొప్పున ఎనిమిది వందల పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను మంజూరు చేసి వాటిని లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. రూ.5వేల రూపాయల విలువగల ఈ ఒక్కొక్క యూనిట్లో నాలుగు కోడిపుంజులు మరియు ఆరు కోడి పెట్టలు తోపాటు 25 కేజీల దానా బస్తాలు మెడికల్ కిట్ ను కూడా వారికి అందించడం జరుగుతుందని సుమారు 16 వారాలు వయసు కలిగిన కోళ్లను ఇవ్వడం ద్వారా పెంపకం దారులకు జీవనోపాధికి ఎంతగానో ఉపకరిస్తుందని, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.

# ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సొంగా రోషన్



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): పట్టణంలో దాంగే నగర్‌లో (ఎన్ హెచ్ ఎం) (పిఎంహెచ్ ఎస్ఎస్ ఎం) 104.92 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు స్థానిక కూటమి నాయకులతో కలిసి మంగళవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆస్పత్రిలోని గదులను పరిశీలించారు. వైద్యులతో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులతో పాటు పట్టణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రూ.10 కోట్లతో రోడ్లు, డ్రైన్లు

●అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

●రాజకీయాలకు అతీతంగా నగరాభివృద్ధి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ఈ రోజు 46వ డివిజన్ ఆనంద్ నగర్ డౌన్‌లో సుమారు రూ.32 లక్షల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల తరపున నిస్వార్థంగా పని చేస్తోందన్నారు. ఎవరు ఓటు వేశారో, వేయలేదో చూడకుండా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ రోజు 46వ డివిజన్లో ప్రారంభించిన రూ.32 లక్షల పనులతో కలిపి మొత్తం రూ. 85 లక్షల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. అదనంగా మరో రూ. 10 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైన్లు, హౌసింగ్ సదుపాయాలను పుష్కరాల ముందు పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. గతంలో నిలిచిపోయిన పట్టాలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం చట్టబద్ధతనిచ్చి ప్రజలకు మేలు చేసే దిశగా ముందుకు వెళ్తుందన్నారు. "నగర అభివృద్ధి రాజకీయాలకు అతీతం ప్రజలతో చర్చించి పనిచేయడం తమ కర్తవ్యంగా భావిస్తున్నాం," అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కిర్లంపూడి (చైతన్యరథం): భూ రికార్డుల ట్యాంపరింగ్ ఒకరు భూమి మరొకరి పేరున రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి ఏలేరు గోనేడ డిస్ట్రిబ్యూషన్ కమిటీ డైరెక్టర్ నీలం శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే నెహ్రూ పంపిణీ చేశారు. మహిళలకు ఉజ్వల గ్యాస్ కలెక్షన్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా అందజేశారు. అనంతరం కూటమి ఆయన మాట్లాడుతూ... పట్టాదార్ పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకులు ఫోటోలు ఉండకూడదని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు ముద్రించిందని అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ పాస్ పుస్తకాలపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి భూమి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాల కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పని లేకుండా సమీపంలోని గ్రామ వార్డు సచివాలయంలో పొందవచ్చని అన్నారు అనంతరం రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు. రైతులకు సాగునీరు అందించేందుకు మూడు కోట్ల రూపాయలతో ఏలేరు మేజర్ పనులు ప్రారంభించి పూర్తి చేస్తున్నామని, మహిళలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా సబ్సిడీని పొందవచ్చని తెలియజేశారు.

# గుంటూరు పశ్చిమలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళా గ్రీవెన్స్

◆ మహిళల సమస్యలకై కృషి చేస్తానని వెల్లడి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో "మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు తమ వ్యక్తిగత, కుటుంబ, ఆర్థిక, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... "మంగళవారం అంటే గుంటూరు పశ్చిమ టీడీపీ కార్యాలయం మహిళలతో కళకళలాడుతుంది. మహిళా గ్రీవెన్స్‌ను పూర్తిగా ఓపెన్ వేదికగా నిర్వహిస్తూ, మహిళలు నేరుగా వచ్చి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నాం. వచ్చిన ప్రతి సమస్యపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ, సాధ్యమైన పరిష్కారాలు, అవసరమైన వర్క్స్, ఫాలోఅప్స్‌ను చేపడుతున్నాం. మహిళలకు ఒక ఊరట కలిగించడమే కాదు, సమస్యలు పరిష్కరించి వారికి ఆనందం ఇవ్వడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో మహిళలు సమస్య రహితంగా, ఆర్థికంగా బలంగా, గౌరవంగా, స్వావలంబనతో ముందుకు సాగాలి అనే సత్సంకల్పంతో ఈ మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మహిళలు అందరూ ఈ గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# ఉత్తమ కార్యకర్తలకు ఘన సన్మానం

◆టీడీపీ క్రమశిక్షణ, విధివిధానాలే పార్టీ బలం: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగుగా ఉత్తమ కార్యకర్త అవార్డులకు ఎంపికైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం ఆమె కార్యాలయంలో ఘనంగా అవార్డులను అందజేశారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసిన కార్యకర్తలను ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ప్రాణమని పేర్కొన్నారు. పార్టీ విధివిధానాలు, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత ఇవన్నీ ప్రతి కార్యకర్త హృదయంలో ఉండాలని సూచించారు. కార్యకర్తల కృషి, త్యాగాల వల్లే పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిందని తెలిపారు. భవిష్యత్తు రోజుల్లో పార్టీ ప్రతిష్ట మరింత పెరిగేలా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని, ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ సంక్షమ పథకాలను విస్తృతంగా తెలియజేయాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. సుపరిపాలన సాధనలో కార్యకర్తల పాత్ర కీలకమని, అందుకే ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి ప్రోత్సహించడం పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవార్డు పొందిన సహచరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, పార్టీ ఐక్యతను చాటేలా సాగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన వెంకట్రావు



మంగళగిరి (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మంగళవారం ఇద్దరికి పంపిణీ చేశారు. తాడేపల్లి పట్టణంలోని 13 వ వార్డ్ కి చెందిన చంద్ర మౌళి సుప్రజాకి 40,350/-వేల రూపాయలు, 19వ వార్డుకి చెందిన తుపాకులు వేంకటేశ్వర్లుకి 41360/- వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోలి శౌరి తదితరులు పాల్గొన్నారు.

# యువనేత నారా లోకేష్ స్ఫూర్తిగా ముందుకు సాగుతాం

◆గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

◆ఎం పి ఎల్ -4 సీజన్ క్రికెట్ పోటీల సందర్శన



మంగళగిరి (చైతన్యరథం): యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో ముందుకు సాగుతామని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగి ఎస్టేట్స్)లో ఎం పి ఎల్ -4 సీజన్ క్రికెట్ పోటీలు ఉల్లాస భరితంగా కొనసాగుతున్నాయి. మంగళవారం 17వ రోజు క్రికెట్ పోటీలను తిలకించేందుకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, స్టేడియం నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. తొలుత క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాల వివరాలతో రూపొందించిన గ్యాలరీని తిలకించారు. అనంతరం కొద్దిసేపు క్రికెట్ మ్యాచ్‌ను వీక్షంచారు. మ్యాచ్ విరామ సమయంలో క్రికెట్ పిచ్‌ను పరిశీలించి కాసేపు ఎమ్మెల్యే వెంకటరాజు సరదాగా క్రికెట్ ఆడారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరాజు మీడియాతో మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గంలో ప్రియతమ యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే వీటితో పాటు మంగళగిరి నియోజకవర్గంలో యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలను నిర్వహించడమే కాకుండా పెద్ద మొత్తంలో నగదు బహుమతులను అందించడం గొప్ప విషయమని కొనియాడారు. నారా లోకేష్ నియోజకవర్గంలో చేపడుతున్న కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని తమ నియోజకవర్గంలోనూ యువతను ప్రోత్సహించేందుకు ఈ తరహా పోటీలను నిర్వహించుకునేందుకు కార్యాచరణ రూపొందించుకుంటామని పేర్కొన్నారు. నారా బ్రాహ్మణి జన్మదినమైన డిసెంబర్ 21న ప్రారంభమైన ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రియతమ యువ నాయకులు నారా లోకేష్ జన్మదినమైన జనవరి 23తో ముగుస్తుందన్నారు. ముందస్తుగా నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకటరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, ఆకుల ఉమామహేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ యర్రగుంట్ల భాగ్యారావు, అబ్దుల్ మజీద్, కొప్పుల మధుబాబు, షేక్ ఖాసింబాబు, ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే కూటమి లక్ష్యం



పెడన (చైతన్యరథం): పెడన పట్టణ పరిధిలో గృహ నిర్మాణ విషయంలో ఏమైనా సమస్యలు గాని ఇబ్బందులు లేకుండా అందరికీ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పట్టణ పరిధిలో సుమారు 105 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను అందజేశారు మరో 23 మందికి మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. మంగళవారం శాసనసభ్యుల కార్యాలయంలో జరిగిన గృహ నిర్మాణ శాఖ అధికారులతో, సచివాలయ సిబ్బందితో మరియు లబ్ధిదారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పెడన పట్టణంలో గృహ నిర్మాణ పనులు ప్రారంభం విషయంలో ఇబ్బందులు లేకుండా అందరికీ త్వరిత గతిన పూర్తి చేసే విధంగా అధికారులు చూడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గృహ నిర్మాణ విషయంలోనే కాకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలు, సంక్షమ పథకాలను ఎటువంటి పన్నుల భారం పడకుండా ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించే విధముగా మా నాయకులు కృషి చేస్తామని అన్నారు.

**రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ...** గతంలో జగన్ ముంపు ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు లేకుండా అనేక ఇబ్బందుకు పడుతున్నారని అన్నారు. సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి ప్రధానిమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరు అయిన మొత్తం లబ్ధిదారులకు జమ అయితే లబ్ధిదారుల్లో ఉత్సాహం కలిగే ఆస్కారం వుంటుంది కాబట్టి అధికారుల అందరూ గృహ నిర్మాణ లబ్ధిదారులకు వెంటనే బిల్లులు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో బాపట్లకు సరికొత్త శోభ

◆గడియార స్తంభం, పాత బస్టాండ్, చిలురోడ్ జంక్షన్ల క్షేత్రస్థాయి పరిశీలన

◆ట్రాఫిక్ సమస్యలు లేకుండా జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికలు : ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల (చైతన్యరథం): బాపట్ల పట్టణాన్ని ఒక చారిత్రక సుందర నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, ప్రధాన కూడళ్లలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. మంగళవారం ఆయన బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ సి.ఐ రాంబాబు, మున్సిపల్, రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పర్యటించి, విగ్రహాల ఏర్పాటుకు అనువైన స్థలాలను క్షణ్ణంగా పరిశీలించారు. ఎమ్మెల్యే పట్టణంలోని అతి ముఖ్యమైన గడియార స్తంభం (క్లాక్ టవర్) సెంటర్, పాత బస్టాండ్, చిలురోడ్ (చీరాల రోడ్డు) కూడళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పట్టణ సుందరీకరణ పనులకు ఇప్పుడు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విగ్రహాల ఏర్పాటు వల్ల వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, రహదారి వెడల్పును దృష్టిలో ఉంచుకుని జంక్షన్లను రీ-డిజైన్ చేయాలని ఆదేశించారు. విగ్రహాల చుట్టూ గ్రీనరీ (మొక్కలు), అత్యాధునిక విద్యుత్ దీపాలు పట్టణవాసులు కూర్చునేలా చిన్నపాటి ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించాలని సూచించారు. కేవలం విగ్రహాల ఏర్పాటుతోనే కాకుండా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ఫుట్‌పాత్‌ల నిర్మాణం ద్వారా మెయిన్ రోడ్డుకు సరికొత్త రూపు తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు. మన చరిత్రను, సంస్కృతిని కాపాడిన మహనీయుల విగ్రహాలను పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయడం ద్వారా నేటి యువతకు వారి ఆశయాలను గుర్తు చేసినట్లవుతుంది. బాపట్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, అధికారులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరి సిరి మువ్వా.. చిల్లర మాటలు మానుకో..

## రోజాకు నుడా చైర్మన్ కోటంరెడ్డి కౌంటర్..



నెల్లూరు (చైతన్యరథం): టీడీపీది అరాచకపు పాలన అయ్యుంటే మాజీమంత్రి రోజా క్షేమంగా నగరి వెళ్ళగలిగేది కాదని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులకు, రౌడీయిజానికి వైసీపీ కేరాఫ్ అని ఆయన విమర్శించారు. దాడులు, దౌర్జన్యాలు, హత్యలు చేసే వైసీపీ నేతలు.. తమ ప్రభుత్వాన్ని విమర్శించడం దారుణమన్నారు. టీడీపీ నేతల హత్య కేసులో నెల్లూరు జిల్లా సెంట్రల్ జైల్లో ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంచోడంటూ రోజా వ్యాఖ్యానించడం సిగ్గుచేటున్నారు. మంగళవారం నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రోజా కూడా టీడీపీని విమర్శించడం చూస్తుంటే ఏడవాలో.. నవ్వాలో అర్థం కావడం లేదన్నారు. టీడీపీని విమర్శించే స్థాయి రోజాకు లేదన్నారు. రోజా ఎంత.. ఆమె బతుకు ఎంతా అంటూ వ్యాఖ్యానించిన కోటంరెడ్డి... ఆమె ఒక వలస పక్షవి అంటూ మండిపడ్డారు. టీటీడీ లెటర్స్ అమ్ముకున్న రోజా కూడా మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. అధికారంలోకి వస్తామని వైసీపీ నేతలు పగటి కలలు కంటున్నారని, అది జరగదన్నారు. గత ప్రభుత్వంలో రిజర్వాయర్స్‌కి నిధులు కేటాయించిన వేస్ట్ ముఖ్యమంత్రి జగన్ అంటూ మండిపడ్డారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోతే పట్టించుకోలేదన్నారు. సోమశిల ఆఫ్రాన్‌కి నిధులు ఇవ్వమంటే జగన్ పైసా కూడా విడుదల చెయ్యలేదనీ.. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు విడుదల చేశారని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతున్నా.. రోజా కళ్ళున్న కాబోదిలా మాట్లాడుతుందన్నారు. ఎవరు అమలు చెయ్యలేని ఎన్నో సంక్షమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. జగన్ అరాచక పాలన చూసి ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి రాలేదన్నారు. పోలవరం, అమరావతి నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అవినీతికి పాల్పడ్డ రోజా.. నీతి వాక్యాలు వల్లించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవినీతి అక్రమాలు రౌడీయిజాలు చేసే ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని కోటంరెడ్డి హెచ్చరించారు.

# నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో వేశారని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గూడూరి ఎరిక్షన్ బాబు వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గం త్రిపురాంతకం మండలం కంకణాలపల్లి గ్రామంలో మీ భూమి – మీ హక్కు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రారంభించిందన్నారు. తప్పులను సరిదిద్ది ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే ప్రథమ కర్తవ్యం అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి చేస్తామని, రైతులకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. నూతన పాస్ పుస్తకాల పంపిణీ సమయంలో కూడా పట్టాదారుని వివరాలు తప్పుగా నమోదైతే వాటిపై తక్షణ చర్యలకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. తహసీల్దార్ల లాగిన్ ద్వారా లబ్దిదారుల ఆధార్, ఇతర వివరాల్ని పరిశీలించి పుస్తకాల్లోని తప్పుల్ని అక్కడికక్కడే సరిదిద్దేలా ఏర్పాట్లు చేశామన్నారు. భూమి విస్తీర్ణం తప్పుగా నమోదైనా, చనిపోయిన వారి పేరుతో పాసు పుస్తకాలు విడుదలైనా.. వాటిని సరి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల అధ్యక్షలు మేకల వల రాజు, రామకృష్ణ, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులే నన్ను కిడ్నాప్ చేశారు... టీడీపీ వాళ్ళు కాదు

**●నా మద్దతు టీడీపీకే... మా నాయకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**●విలేకరుల సమావేశంలో ఊటుకూరు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున వెల్లడి**



వింజమూరు (చైతన్యరథం): నన్ను ఎవరు తీసుకువెళ్లలేదని, నేను ఇంటి వద్ద క్షమంగా ఉన్నానని, ఊటుకూరు ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోనే తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎంపీపీ హైమావతి, ఎంపీటీసీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గవ్వల మల్లికార్జున మాట్లాడుతూ... గత వారం రోజుల క్రితం ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని పార్టీ కార్యాలయంలో కలిసి మా గ్రామమైన తక్కెళ్ళపాడు వెళుతున్న క్రమంలో ఊటుకూరు సమీపంలో నన్ను కొంతమంది వైసీపీ నాయకులు అటకాయించి, తీసుకువెళ్లారని, నా ద్విచక్ర వాహనం కూడా అక్కడే వదలడం జరిగిందని తెలిపారు. వింజమూరు ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఈ కిడ్నాప్ జరిగినట్లు నేను గ్రహించానని, అప్పటినుండి మా కుటుంబ సభ్యులు అన్నదమ్ములు ఆందోళనతో ఉన్నారని, ఈ విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి వింజమూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి పోలీసులు గాలిస్తున్నారని, ఎంపీపీ ఎన్నిక నేపద్యంలో సోమవారం 5వ తేదీ నన్ను ప్రత్యేక వాహనంలో వైసీపీ నాయకులు తీసుకురావడం జరిగిందన్నారు. వారి బందీలో ఉన్న నన్ను తహసిల్దార్ కార్యాలయం గేటు సమీపంలో మా అన్నదమ్ములు వచ్చి నన్ను తీసుకువెళ్లారే తప్ప నన్ను ఎవరు కిడ్నాప్ చేయలేదని, నన్ను తీసుకువెళుతున్న క్రమంలో, ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి పెద్దగా కేకలు వేయడంతో, అక్కడే ఉన్న మీడియా వీడియోను తీసి వైరల్ చేసిందని, నేను భయపడి ఓటింగ్‌లో పాల్గొనకుండా ఇంటికి వెళ్లడం జరిగిందన్నారు. నేను వైసీపీ పార్టీ తరపున ఎంపీటీసీగా గెలిచినప్పటికీ, నాకు తగిన ప్రాధాన్యత గుర్తింపు ఇవ్వని నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షమ పథకాలకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేస్తున్న ప్రజాసేవకు ఆకర్షితుడై, ఊటుకూరు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. ఆనాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ ఊటుకూరు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ హైమావతి ఆధ్వర్యంలో ఊటుకూరు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు ఎంపీపీ హైమావతికి శు భాకాంక్షలు తెలియజేశారు.

# విద్యతోనే పేదరికం పోయి సమానత్వం వస్తుంది

**●మంత్రి నారాయణ, సీఎం రమేశ్ సహకారంతో రూ.20 కోట్లతో స్కూల్ నిర్మాణం**

**●5 ఎకరాల్లో బాహుబలి తరహా స్కూల్‌ను నిర్మిస్తాం**

**● ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులో వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మించబుతున్న డా.ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణాన్ని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వచ్చే ఆదివారం నుంచి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నారాయణ, సీఎం రమేష్ 20 కోట్ల రూపాయలతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించి వక్ఫ్ బోర్డుకు అప్పగిస్తారని తెలిపారు. నెల్లూరులో తాను మేయర్‌గా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన పిఎన్ఎమ్ స్కూల్ మున్సిపల్ ఇంటర్మీడియట్ కాలేజీల గురించి గుర్తు చేశారు. ఇది వక్ఫ్ బోర్డు ఆస్తి అని ఎవరికి ఇవ్వటం లేదని స్కూలు నిర్మాణం పూర్తయ్యాక నిర్వహణ వక్ఫ్ బోర్డే చూస్తుందని తెలిపారు. నెల్లూరులో వక్ఫ్ బోర్డు స్థలంలో స్కూల్ నిర్మిస్తున్నామని తెలిశాక గుంటూరు, కర్నూలు, విజయవాడ నుంచి దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. వారు కూడా సిఎస్ఆర్ నిధులు తీసుకొస్తామని స్కూల్ కట్టేందుకు స్థలం కేటాయించాలని కోరుతున్నట్లు తెలిపారు. నెల్లూరులో కూడా ఒకరిని చూసి మరొకరు ప్రోత్సాహంతో స్కూళ్లను నిర్మిస్తున్నారని తెలుగుదేశం హయాంలో స్కూల్స్ ఎరా సాగుతుందని నెల్లూరులో మంత్రి నారాయణ ఎంపీ వేమిరెడ్డి విద్యను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. విద్యతోనే పేదరికం పోయి సమానత్వం వస్తుందని మా ప్రభుత్వ హయాంలో పేదరికం వల్ల చదువుకో లేకపోయాం అన్న మాట వినిపించకూడదన్న ఆలోచనతో పని చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని జూన్ లోపు ఫేస్ వన్ పూర్తి చేస్తామని తెలిపారు. వైసీపీ నేతలు స్కూల్ విషయంలో ఇదేమైనా మైసూర్ ప్యాలెస్సా అని విమర్శిస్తున్నారని, పేద బిడ్డల కోసం ఐదు ఎకరాల్లో ప్లేగ్రౌండ్‌తో పాటు బాహుబలి తరహా స్కూల్ను నిర్మిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెసిడెన్షియల్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు వాగ్బార్డ్ స్థలంలో ఇంత పెద్ద స్కూల్ నుండి నిర్మించడం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కరిముల్లా, నన్నే సాహెబ్, జాఫర్ షరీఫ్, సాబీర్ ఖాన్, ఇంతియాజ్, పాషా, ఇక్బాల్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో ఎక్స్ ప్రెస్ హైవే అవసరం

**●ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అదొక్కటే మార్గం**

**●కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమీక్ష**




నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులో ఎక్స్‌ప్రెస్ హైవే అసవరం ఎంతైనా ఉందని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీడీపీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, బల్లి కళ్యాణ చక్రవర్తి, జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... "గిరిజనులు, నిరుపేదల ఇళ్ల నిర్మాణం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఇళ్ల నిర్మాణంలో చోటుచేసుకున్న అవినీతి థర్డ్ పార్ట్ విచారణలోనూ నిర్ధారణ అయింది. పేదల ఇళ్ల విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. హౌసింగ్ శాఖపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. రిలయన్స్ కంపెనీ కోసం ముత్తుకూరు మండలంలో సేకరించిన 2600 ఎకరాల భూములు నిరుపయోగంగా ఉన్నాయి. 17 ఏళ్లుగా పంటలు లేకుండా ఖాళీగా ఆ భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. పూడిపర్తిలో 1981లో దళితులు, గిరిజనులకు కేటాయించిన 400 ఎకరాలకు పైగా భూములు కర్రతుమ్మ చెట్లతో అడవులుగా మారాయి. జిల్లాకు విశ్వసముద్ర, క్రిబ్ కో ఇథనాల్ ప్లాంట్లు వచ్చిన నేపథ్యంలో ఆ భూముల్లో మొక్కజొన్న సాగుపై దృష్టి పెట్టాలి. ఆ భూములు సాగులోకి వస్తే 100కి దళిత, గిరిజన కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది. నెల్లూరు నగర పరిధిలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది. లెవల్ క్రాసింగుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. బుజబుజనెల్లూరు నుంచి పెన్నావంతెన వరకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం అవసరమౌతుందని, ఈ విషయమై నేను గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాయడం జరిగిందన్నారు. తాను ప్రస్థావించిన విషయాలపై, ప్రతిపాదనలపై ఎంపీలు ప్రభుత్వం ముందు పెట్టాలి." అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఈనెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం

**●భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం**

**●రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రకటన**

**●గంగులకుంటలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ**



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజలు, రైతుల చిరకాల స్వప్నమైన పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ఈ నెలలోనే ప్రారంభిస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు మండలం గంగులకుంటలో ఆమె పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకుముందు గంగులకుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05లక్షల సర్వశిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ఎంఈఓ, మండల అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాజీ అంగన్వాడీ టీచర్ సరోజమ్మ 50మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అస్తవ్యస్తం చేశారన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్లపై తన బొమ్మలు వేసుకునేందుకు చూపిన శ్రద్ధ.. భూ సమస్యల పరిష్కారంపై చూడలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22-ఎ)లో నుండి ఐదు కేటగిరీల భూములను తొలగించి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తోందన్నారు. వారసత్వ ఆస్తులను రూ.100కే రిజిస్ట్రేషన్ చేయించి రైతులకు మేలు చేస్తోందన్నారు. గతంలో రీ సర్వే చేసిన సమయంలో సబ్ డివిజన్లు సరిగా చేయకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాయింట్ ఎల్.పి.ఎంల విషయంలో రైతులు పరస్పర అంగీకారానికి రావాలన్నారు. విషయాన్ని కోర్టు వరకు తీసుకెళ్లి ఇబ్బందులు పడద్దన్నారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు వారి కర పత్రిక(సాక్షి) చేస్తున్న విమర్శలపై ఎమ్మెల్యే సునీత తీవ్రంగా స్పందించారు. పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా నీరు అందించే పనులకు 2018లో ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అదే ఏడాది పనులు ప్రారంభించామని.. రైతుల నుంచి భూసేకరణ చేశామన్నారు. కొంత వరకు రైతులకు పరహారం కూడా ఇచ్చామన్నారు. అయితే ఆతర్వాత 6నెలలకే వైసీపీ ప్రభుత్వం వచ్చిందన్నారు. గత ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు విషయంలో కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇక్కడున్న తోపు తామేదో చేస్తామని.. జగన్ రెడ్డితో మళ్లీ భూమి పూజ కూడా చేయించారన్నారు. ఉన్న రిజర్వాయర్లను క్యాన్సిల్ చేసి మరో రెండు రిజర్వాయర్లు తీసుకొచ్చారన్నారు. పోనీ అవైనా చేశారా అంటే కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. అలాంటి వారు తమ పత్రిక ద్వారా ఇప్పుడు మా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో మీరు చేసిన ఆర్థిక విధ్వంసం కారణంగా రాష్ట్రంలో ప్రాజెక్టుల పనులు కొంత ఆలస్యమవుతున్నాయని.. ఇప్పుడిప్పుడే రాష్ట్రం మళ్లీ గాడిలో పడిందన్నారు. అందుకే ఇదే నెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా భూములిచ్చిన రైతులకు పరిహారం కూడా త్వరలో ఇస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత చెప్పారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై వైసీపీ అబద్ధాల ప్రచారం

**● కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ధ్వజం**

కర్నూలు (చైతన్యరథం): రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో వైసీపీ కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, వాస్తవాలను విస్మరించి రాజకీయ ఆరోపణలకు పాల్పడుతోందని కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తీవ్రంగా విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిగా నిలిచిపోయిన వాస్తవాన్ని వైసీపీ నాయకులు కావాలనే మరచిపోతున్నారని ఆరోపించారు. ఎన్జీటీ ఆదేశాల కారణంగా ప్రాజెక్టులపై న్యాయపరమైన అడ్డంకులు ఏర్పడినప్పటికీ, 2019ఉ2024 మధ్యకాలంలో అప్పటి ప్రభుత్వం కోర్టుల్లో చిత్తశుద్ధితో పోరాడి అనుమతులు తెచ్చుకునే ప్రయత్నం చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి జనవరి మూడవ తేదీన శాసనసభలో మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు నిలిపివేయించామని ప్రకటించిన సందర్భంలో, ఆ ప్రకటనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా రాష్ట్ర హక్కుల కోసం నిలబడాల్సిన బాధ్యతను గత ప్రభుత్వం నిర్వర్తించలేదని వ్యాఖ్యానించారు. 2014-2019 మధ్యకాలంలో అప్పటి ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులపై సుమారు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నది వాస్తవమా కాదా అన్న విషయాన్ని వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అదే విధంగా 2019ఉ2024 మధ్యకాలంలో ప్రాజెక్టులపై కేవలం రెండు వేల కోట్ల రూపాయల వరకే ఖర్చు జరిగిందని అధికార లెక్కలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు.

## వి.ఎమ్.ఆర్.డి.ఏ ఆదాయంపై విధివిధానాలు అమలు చేయాలి



విశాఖపట్నం (చైతన్యరథం): మహా విశాఖ నగరపాలక సంస్థకు పన్నుల రూపంలో వచ్చే ఆదాయంపై ఖచ్చితమైన విధివిధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని విశాఖ పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి భరత్ అధికారులకు సూచించారు. జీవీఎంసీ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు తదితర అంశాలపై నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రజాప్రతినిధుల ప్రత్యేక సమావేశం వి.ఎమ్.ఆర్.డి.ఏ సమావేశమందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ మాట్లాడుతూ... ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాలపై విధించే పన్నుల ప్రక్రియపై ఆరా తీశారు. నగరంలో చాలాచోట్ల నివాస ప్రాంతాలలో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉదంతాలను ప్రస్తావించారు. అటువంటి వాటిని గుర్తించి వాణిజ్య కేటగిరీలోకి తీసుకు వచ్చి ఆస్తి పన్నులు విధించే చర్యలు చేపట్టాలని సూచించగా దానిపై కమిషనర్ కేతన్ గార్గ్ స్పందిస్తూ ఆస్తి పన్నుల పెంపు, భవనాల వినియోగం, బకాయిలు, ఖాళీ స్థలాల పన్నులు విధింపు తదితర వాటిపై ఇప్పటికే రెవిన్యూ యంత్రాంగం నిమగ్నమై ఉందని వాటిని మరింత పారదర్శకంగా చేసేందుకు సర్వే బృందాలను ఏర్పాటు చేసి చర్యలు చేపడతామని కమిషనర్ కేతన్ గార్గ్ పార్లమెంటు సభ్యులకు తెలిపారు.

## రైతుల ఆస్తి భద్రత కోసమే రాజముద్రతో పాసుపుస్తకాలు



పుట్టపర్తి (చైతన్యరథం): రైతుల ఆస్తి భద్రత కోసమే రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి వ్యాఖ్యానించారు. మన ఆస్తి అది మన హక్కు కల్పించే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే చేయించి ప్రభుత్వం రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తోందన్నారు. మంగళవారం ఓడిచెరువు మండలం కుసుమవారి పల్లి, అమడగూరు మండలం రామనాథపురంలో రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**●81 మందికి రూ.21 లక్షల 9 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**



మడకశిర (చైతన్యరథం): మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆసుపత్రి బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న 81 మందికి రూ.21 లక్షల 9 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంగళవారం టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని, ప్రజలు ఆరోగ్య సమస్యల పట్ల ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ సకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరు కావడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు పెద్ద ఎత్తున మడకశిర నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని, వైసీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధిని వైసీపీ నాయకులు నిర్వీర్యం చేసి పేద ప్రజలను ఆదుకోకుండా ధనార్జనే ధ్యేయంగా పనిచేయడం జరిగిందన్నారు. ఆ విధంగా కాకుండా కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రి చికిత్స చేయించుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి యువ నాయకులు మంత్రి లోకేష్‌బాబుకి, పవన్ కళ్యాణ్‌కి, స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సకాలంలో చెక్కులను పంపిణీ చేసి ఆదుకున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు



గుత్తి (చైతన్యరథం) : గుత్తి మార్కెట్ యార్డ్ నందు ఏపీ మార్క్ ఫెడ్ మరియు నాఫెడ్ వారి ఆధ్వర్యంలో కందులు కొనుగోలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం హజరైయ్యారు. ఈ సందర్భంగా కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గుమ్మనూరు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధర ఒక క్వింటా కందులు రూ.8000లుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గుత్తి మరియు పామిడి మండల ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కంది రైతులు మాట్లాడుతూ... ఇదివరకు ఎప్పుడు రైతులకు సరైన గిట్టుబాటు ధర అందేది కాదని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. పంటలను సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయడంతో తమకు లబ్ధి కలుగుతుందని ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తాము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## రూ.4.19 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 11 మంది లబ్ధిదారులకు రూ.4,19,726 విలువైన ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ఈ సాయం ఎంతో ఊరటనిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యూపీలో 2.89 కోట్ల ఓట్ల తొలగింపు




లక్నో: దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఉత్తరప్రదేశ్ ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రచురించింది. మొత్తం 15.44 కోట్ల ఓటర్లలో 12.55 కోట్ల (81.30 శాతం) మంది ఓటర్ల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయి. 2.89 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారు. వీరిలో 2.17 కోట్ల మంది శాశ్వతంగా వేరేచోటికి షిఫ్ట్ అయ్యారు. 46.25 లక్షల మంది మరణించారు. డూప్లికేట్ ఐడీ కార్డులు, జాడ తెలియకుండా పోయిన కారణాలతో 24.47 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించామని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌లో కానీ, బూత్ లెవెల్ అధికారుల(బీఎల్ఏ)ను సంప్రదించి కానీ ఫిబ్రవరి 6వ తేదీలోగా తమ అభ్యంతరాలు తెలియజేయవచ్చని రిన్వా చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15,000కు పైగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతులను రాజకీయ పార్టీలకు అందజేశామని చెప్పారు. ఎస్ఐఆర్ కింద తుది ఓటర్ల జాబితాను 2026 మార్చి 6న విడుదల చేస్తామని రిన్వా తెలిపారు. వెబ్‌సైట్‌లో జూ×జ నంబర్‌ను ఎంటర్ చేసి ఓటర్లు తమ వివరాలను చెక్ చేసుకోవాలని, వారి పేర్లు కనిపించకుంటే ఫారం-6 పూర్తి చేయాలని సూచించారు.



## దొంగకు పెద్ద కష్టమే వచ్చిందే!

### చోరీ కోసం వచ్చి ఫ్యాన్ ఎగ్జాస్ట్ కన్నంలో ఇరుక్కుని దొరికిపోయాడు

ఇంటికి తాళం వేసి నిర్మానుష్యంగా కనిపిస్తే చాలు.. దొంగలు చెలరేగిపోతారు. ఆ ఇంట్లోకి దూరి అందినకాడికి దోచుకుపోతుంటారు. తాజా ఓ దొంగ కూడా అదే పని చేయబోయాడు. దొంగతనం కూడా చేశాడు. కానీ, చివర్లోనే ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది. ఆ దెబ్బకు ఎందుకొచ్చానురా దేవుడా అంటూ గిలగిల కొట్టుకున్నాడు దొంగ. ఈ చోరీకి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట్ల రచ్చ రచ్చ చేస్తోంది. మరి ఇంతకీ ఈ చోరీ ఎక్కడ జరిగింది.. ఆ దొంగకు ఏమైంది.. వివరాలు ఇప్పుడు చూద్దాం..

రాజస్థాన్‌లోని కోట ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం.. సికార్ జిల్లాలో ఉన్న ప్రసిద్ధ ఖాటు శ్యామ్ మందిరానికి వెళ్లింది. ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులంతా స్వామీజీ దర్శనానికి వెళ్లారు. దీనికి గమనించిన ఓ దొంగ.. ఎలాగైనా ఆ ఇంట్లో చోరీ చేయాలని భావించాడు. ఇంటి లోపలికి ఉన్న మార్గాలన్నింటినీ పరిశీలించాడు. కిచెన్ రూమ్ వద్ద ఎగ్జాస్ట్ ఫ్యాన్ కోసం ఏర్పాటు చేసిన రంధ్రాన్ని గమనించాడు. ఇంకేముంది.. అందులోంచి ఇంట్లోకి దూరాడు. ఇంట్లో ఉన్న విలువైన వాటిని చోరీ చేశాడు. తిరిగి వచ్చేటప్పుడు కూడా ఆ ఎగ్జాట్స్ హెూల్ నుంచే బయటకు వచ్చే ప్రయత్నం చేశాడు. కానీ, అప్పుడే అసలు ట్విస్ట్ చోటు చేసుకుంది. ఆ హెూల్‌లోనే దొంగ ఇరుక్కుపోయాడు. ఎంత ప్రయత్నించినా బయటకు రాలేకపోయాడు. ఇంతలో ఇంటి యజమానులు రానే వచ్చారు. ఎగ్జాస్ట్ ఫ్యాన్ హెూల్‌లో ఇరుక్కుపోయిన దొంగను చూసి హడలిపోయారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని.. ఎగ్జాస్ట్ ఫ్యాన్ హెూల్‌లో ఇరుక్కుపోయిన దొంగను అతి కష్టం మీద బయటకు లాగారు. అనంతరం అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు పోలీసులు. దొంగ అతి తెలివితో చేసిన ఈ చోరీ ప్రయత్నానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసి నెటిజన్లు తెగ నవ్వుకుంటున్నారు. ఎరక్కపోయి వచ్చి.. ఇరుక్కుపోయాడంటూ కామెంట్స్ పెడుతున్నారు.

## కాశీ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని మవూ రైల్వే స్టేషన్ వద్ద కాశీ ఎక్స్‌ప్రెస్ 15018 రైలుకు బాంబులు పెట్టామని గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపు మెయిల్స్ పంపడంతో అధికా రులు అలర్ట్ అయ్యారు. కాశీ ఎక్స్‌ప్రెస్ రైలును మవూ రైల్వే స్టేషన్ వద్ద నిలిపివేశారు. స్థానిక పోలీసులు, ఆర్పీఎఫ్, జీఆర్పీ బృందాలు రంగంలోకి దిగారు. రైలులోని ప్రయాణికులను సురక్షతంగా కిందకు దించి.. బాంబ్ స్క్వాడ్ సహాయంతో ప్రతి కోచ్‌నూ క్షణ్ణంగా తనిఖీ చేశారు. ఒకటో ఫ్లాట్ ఫారమ్‌ను పూర్తిగా ఖాళీ చేయించి ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అయితే.. తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, బాంబులు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇది ఎవరో కావాలని చేసిన ఫేక్ మెసేజ్ అని అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అనంతరం రైలు ప్రయాణానికి అనుమతించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల కొంతమంది ఆకతాయిలు ఇలాంటి ఫేక్ మెసేజ్‌లు, బెదిరింపు కాల్స్ చేస్తూ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్న విషయం తెలిసిందే.



# ఢిల్లీలో ఫ్లాట్‌లో ఘోర అగ్నిప్రమాదం

### మెట్రో అధికారితో సహా ముగ్గురి మృతి



ఢిల్లీలోని ఒక ఫ్లాట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మెట్రో అధికా రితో సహా ఆయన కుటుంబసభ్యులు మరణించారు. మృతులను ఢిల్లీ మెట్రో రైల్ కార్పొ రేషన్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఇంజనీర్ (సిగ్నలింగ్ అండ్ టెలికాం)గా పనిచేస్తున్న అజయ్ విమల్(45), ఆయన భార్య నీలమ్(38) వారి పదేళ్ల కుమార్తె జాహ్నవిగా పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీ నగరం ఆదర్శ్ నగర్ ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అజయ్ విమల్.. తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆయనకు జాహ్నవి అనే పదేళ్ల కూతురు ఉంది. అజయ్.. ఢిల్లీ మెట్రో రైల్వే కార్పొరేషన్‌లో అసిస్టెం ట్ సెక్షన్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. మంగళవారం తెల్లవారు జామున 2.30 గంటల సమయంలో వారి నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకున్నారు. మంటలను అదుపుచేసి లోపలికి వెళ్లి చూడగా.. బెడ్ రూమ్ తీవ్రమైన గాయాలతో అజయ్ కుటుంబ సభ్యులు కనిపించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తుండగానే వారు మరణించారు. ఇక మంటలార్పే క్రమంలో అగ్నిమాపక శాఖకు చెందిన రమేశ్ అనే ఉద్యోగికి కూడా గాయాలయ్యాయి. దీంతో ఆయనను జగ్జీవన్ ఆస్పత్రిలో చికిత్స అందించి.. ఆ తర్వాత డిశ్చార్జ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేప ట్టారు. నీటిని వేడి చేసేందుకు పెట్టిన వాటర్ హీటర్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని పోలీసులు అనుమానిస్తున్నారు. అగ్నిప్రమాదంలో తమ సహెూద్యోగి కుటుంబం మరణించిందని డీఎంఆర్సీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుజ్ దయాల్ ఈ సందర్భంగా ధృవీకరించారు.

# ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీం అసహనం




న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ విధి నిర్వహణలో విఫలమైంది అంటూ అసహనం వ్యక్తం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్యంపై అత్యున్నత న్యాయస్థానం మంగళవారం నాడు విచారణ జరిపింది. కాలుష్యానికి ప్రధాన కారణాలు గుర్తించారా? దీనిపై పబ్లిక్ డొమైన్‌లో చాలా ఆర్టికల్స్ వచ్చాయి. నిపుణులు తమ అభిప్రాయాలు చెప్పారు. ప్రజలూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. మాకు ఇంకా మెయిల్స్ వస్తూనే ఉన్నాయిః అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశ రాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి బస్సులు, ట్రక్కులు కారణమని చెప్పడం సులువేనని, అయితే వాటిని నిలిపివేస్తే ప్రజలు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. ఈ నెల 2న సమావేశం ఏర్పాటు చేశామని, తాము తీసుకుం టున్న కీలక చర్యలపై రెండు నెలల్లో వివరాలు తెలియ జేస్తామని సీఏక్యూఎం కోర్టుకు తెలియజేసింది. దీనిపై కోర్టు ఘాటుగా స్పందించింది. ఇది తమ్మంత మాత్రం ఆమోదయోగ్యం కాదని, సీఏక్యూఎం తమ విధుల నిర్వహణలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాలని, ముందుగా ప్రధాన కారణాలను గుర్తించి, ఆ తర్వాత దాన్ని ఎదుర్కొ నేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని పేర్కొంది. సీఏక్యూఎం రెండు వారాల్లోగా నిపుణులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నానాటికీ దిగజారుతున్న వాయు కాలుష్యంపై తమకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. సమగ్ర నివేదికను ప్రజాక్షేత్రంలో ఉంచాలని స్పష్టం చేసింది.

# తొక్కిసలాట మరణాలపై విజయ్‌కు సీబీఐ సమన్లు

న్యూఢిల్లీ: కరూర్ తొక్కిసలాట కేసులో నటుడు, రాజకీయవేత్త, తమిళగ వెట్రి కళగం చీఫ్ విజయ్‌కు సీబీఐ సమన్లు పంపింది. ఈనెల 12న తమ ముందు హాజరుకావాలని కోరింది. కరూర్ జిల్లా వేలుస్వామిపురంలో 2025 సెప్టెంబర్ 27న టీవీకే ర్యాలీ నిర్వహించింది. పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసిన సీబీఐ ఇప్పటికే టీవీకే కీలక నేతల స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు తొలుత తమిళనాడు ప్రభుత్వం నిరాకరించింది. కేసును ప్రత్యేక విచారణ బృందానికి అప్పగించింది. శాంతి భద్రతలు.. రాష్ట్ర పరిధిలోకి వచ్చే అంశమని, సిట్ సమర్థవంతంగా దర్యాప్తు జరుపుతుందని కోర్టు ముందు తమిళనాడు ప్రభుత్వం వాదించింది. దీనిపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని సుప్రీంకోర్టును టీవీకే ఆశ్రయించింది. కరూర్ తొక్కిసలాట ఘటన దేశాన్ని కుదిపేసిందని, దీనిపై స్వతంత్ర, నిష్పాక్షక దర్యాప్తు అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దర్యాప్తును సిట్ నుంచి సీబీఐకి అప్పగించింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన సీబీఐ ఈ ఈవెంట్‌కు పర్మిషన్ ఇవ్వడం దగ్గర నుంచి క్రౌడ్ మేనేజ్మెంట్ చర్యలు, పోలీసుల మోహరింపు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వంటి అంశాలపై విచారణ జరిపింది. టీవీకే నేతలు, అధికారుల స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది.

# ఇక్కడే ఉన్నా..తీసుకెళ్లండి

**ట్రంప్‌నకు కొలంబియా అధ్యక్షుడి సవాల్**



మదురో నిర్బంధం తర్వాత లాటిన్ అమెరికాలోని మెక్సికో, క్యూబా, కొలంబియాలను ఉద్దేశిస్తూ మాట్లాడిన ట్రంప్.. పద్ధతి మార్చుకోకపోతే వెనెజువెలా పరిస్థితే ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్రంగా స్పందించారు. నన్ను తీసుకెళ్లండి.. ఇక్కడే.. మీ కోసం ఎదురు చూస్తున్నా అంటూ గతంలో మదురో సవాల్ చేసినట్లుగానే వ్యాఖ్యానించారు. వెనెజువెలాపై దాడిని తీవ్రంగా ఖండించిన పెట్రో.. కొలంబియాపై అమెరికా సైనిక చర్య చేపడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. తమ రైతులపై (అమెరికా) బాంబులు వేస్తే.. పర్వత ప్రాంతాల్లో వేలాది మంది గెరిల్లాలు ఉద్భవిస్తారు. దేశంలో అనేక మంది అభిమానించే అధ్యక్షుడిని నిర్బంధిస్తే, ప్రజల ఆగ్రహానికి గురవుతారు అని అన్నారు. ఆయుధాన్ని పట్టుకోనని గతంలో ప్రమాణం చేశానని.. అయితే, మాతృభూమి కోసం అవసరమైతే మళ్లీ వాటిని చేతుల్లోకి తీసుకుంటానన్నారు. 1990కి ముందు ఆయన గెరిల్లా పోరాటంలో పనిచేశారు. బెదిరింపులు, బలప్రయోగం అనేవి అంతర్జాతీయ సంబంధాల్లో ఆమోదయోగ్యం కాదని.. చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కొలంబియా విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. హింస, బలప్రయోగం ద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించలేమనే విషయాన్ని అర్థం చేసుకోవాలని అమెరికాకు సూచించింది.

# నేను అపరాధిని కాను

- ఇంకా వెనెజువెలా అధ్యక్షుడినే
- కోర్టులో మదురో వెల్లడి



న్యూయార్క్: వెనెజువెలా పదవీచ్యుత అధ్యక్షుడు మదురో.. అమెరికా తనను నిర్బంధించిన తర్వాత తొలిసారి న్యూయార్క్ డిస్ట్రిక్ట్ కోర్టులో నోరు విప్పారు! "నేను అమాయకుణ్ని. అపరాధిని కాను. చాలా మంచి మనిషిని" అని తన కేసును విచారిస్తున్న జడ్జికి చెప్పారు. 'మీరెవరో చెప్పండి' అని జడ్జి ఆల్విన్ హెల్లర్‌స్టెయిన్ (92) అడిగిన ప్రశ్నకు.. "నేను వెనెజువెలా అధ్యక్షుణ్ని. మా ఇంటి నుంచి అమెరికా నన్ను కిడ్నాప్ చేసి తీసుకొచ్చింది" అని ఆయన బదులిచ్చారు. మదురో భార్య సిలియా కూడా.. తాను వెనెజువెలా అధ్యక్షుడి భార్యనని, ఆ దేశ ప్రథమ మహిళనని చెప్పారు. తాను అమాయకురాలినని, అపరాధిని కానని జడ్జికి తెలిపారు. మదురో తరఫున వాషింగ్టన్ డీసీకి చెందిన ప్రముఖ న్యాయవాది బ్యారీ జే పొలాక్ వాదనలు వినిపించారు. వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజే వంటివారి తరఫున వాదించిన చరిత్ర ఆయనకు ఉంది. ప్రస్తుతానికి మదురో బెయిల్ కోరాలని అనుకోవట్లేదని ఆయన కోర్టుకు తెలిపారు. అయితే, ఆయనకు కొన్ని అనారోగ్య సమస్యలున్నాయని చెప్పారు. ఇక.. అమెరికా నిర్బంధించే సమయంలో సిలియాకు గాయాలయ్యాయని ఆమె తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. జడ్జి హెల్లర్ స్టెయిన్ తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.

# వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు

వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ



కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏ మాత్రం లేదని పేర్కొంది.

# 24 గంటల్లో ఇద్దరు హిందువుల హత్య

బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్యకు గురయ్యాడు. ఈ దారుణ సంఘటన బంగ్లాదేశ్‌లోని జెస్సోర్ జిల్లాలో చోటుచేసుకుంది. కపాలి ప్రాంతానికి చెందిన 45 ఏళ్ల రానా ప్రతాప్ అనే వ్యక్తి స్థానికంగా ఓ ఐస్ ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నాడు. ఓ న్యూస్ పేపర్‌కు ఎడిటర్‌గా కూడా వ్యవహరిస్తున్నాడు. సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ప్రతాప్ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి గొడవ పెట్టుకుని తుపాకీతో 7 బుల్లెట్లను కాల్చగా తలలో దిగాయి. అనంతరం గొంతు కోసి అక్కడినుంచి పారిపోయారు. ప్రతాప్ అక్కడికక్కడే చనిపోయాడు. రానా ప్రతాప్ హత్య జరిగిన కొన్ని గంటల్లోనే మరో హత్య జరిగింది. 40 ఏళ్ల శరత్ మణి చక్రబర్తి అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి చంపేశారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఈ దారుణం జరిగింది.

# పీవోకేను భారత్‌లో విలీనం చేయాలి

ఢిల్లీ: పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)ను పూర్తిగా భారత్‌లో విలీనం చేయాలని బ్రిటన్‌కు చెందిన కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ అన్నారు. జమ్మకశ్మీర్ విషయంలో భారతదేశ వైఖరికి తాను ఎప్పటి నుంచో మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. పీవోకేను పూర్తిగా భారత్‌లో విలీనం చేయాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ ప్రాంతాన్ని పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించ డాన్ని, నియంత్రణను కొనసాగించడాన్ని తాను ఖండిస్తున్నానని వ్యాఖ్యానిం చారు. భారత్‌లో పర్యటిస్తున్న ఎంపీ బ్లాక్‌మన్.. ఆదివారం జైపూర్‌లోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో నిర్వహించిన హై-టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయాలని తాను 1992లోనే కోరినట్టు తెలిపారు. కశ్మీర్ పండిట్ల వలసలు ప్రారంభం కాకముందే ఆర్టికల్ 370ని రద్దు చేసి ఉండాల్సిందని, నాటి ఘటనలను తాను అప్పట్లోనే ప్రశ్నించానన్నారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ కొనసాగడం మంచిదే అయినా, ఇది ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేమని, మళ్లీ యుద్ధం వచ్చే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు.

# వెనెజువెలా అధ్యక్షురాలు సత్యసాయి భక్తురాలే

వెనెజువెలాపై అమెరికా దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, అతడి భార్య సిలియాను అరెస్ట్ చేసి న్యూయార్క్‌కు తీసుకెళ్లిపోయిన సంగతి తెలిసిందే. మదురో స్థానంలో వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డిల్సీ రోడ్రిగ్జ్‌ను నియమిస్తూ ఆ దేశ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఆమె వెనెజువెలా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె సత్యసాయి బాబా భక్తురాలు కావడం విశేషం. వెనెజువెలా ఉపాధ్యక్షురాలి హోదాలో డిల్సీ రోడ్రిగ్జ్ పలుసార్లు పుట్టపర్తి ఆశ్రమాన్ని దర్శించారు. సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి బాబా మహా సమాధిని సందర్శించుకుని నివాళులు అర్పించారు. అప్పటి ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 2023 ఆగస్ట్‌లోనూ, 2024 అక్టోబర్‌లోనూ రోడ్రిగ్స్ పుట్టపర్తి వచ్చారు. సత్యసాయి బాబా, బ్రహ్మ కుమారీలు, రాధా స్వామి అనుచరులు, పలు భారతీయ గురువులు, సంస్థలు వెనెజువెలాలో వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రాలను స్థాపించారు. అక్టోబర్ 26, 2024న రోడ్రిగ్స్ పుట్టపర్తి వచ్చినపుడు ఆమెతో పాటు భారతదేశంలో వెనెజువెలా రాయబారి కాపయా గొంజాలెజ్ కూడా ఉన్నారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్



మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్.. రోడ్రిగ్స్‌కు స్వాగతం పలికి ఆశ్రమం అంతా చూపించారు. బాబా దివ్య సన్నిధిలో గడపడం తనకు ప్రశాంతతను ఇచ్చిందని రోడ్రిగ్స్ ఆ సమయంలో వ్యాఖ్యానించారు.


# నేపాల్-భారత్ సరిహద్దులు మూసివేత

దక్షిణ నేపాల్‌లో టిక్‌టాక్ వీడియోతో మొదలైన అల్లర్లు.. నేపాల్-భారత్ సరిహద్దులు మూసివేసేదాకా వెళ్లాయి. బిర్‌గంజ్, పర్సాల్లో కర్ఫ్యూ విధించే పరిస్థితి ఏర్పడింది. నేపాల్‌లోని దక్షిణ ప్రాంతం (మధేశ్ ప్రావిన్స్)లో ఇటీవల ఒక టిక్‌టాక్ వీడియో కారణంగా మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తాయి. ధనుషా జిల్లాలోని కమలా మున్సిపాలిటీలో ఇద్దరు ముస్లిం యువకులు (హైదర్ అన్సారీ, అమానత్ అన్సారీ) పోస్ట్ చేసిన వీడియో హిందూ మత భావాలను దెబ్బతీసిందని ఆరోపణలు రావడంతో స్థానికులు ఓ మసీదును ధ్వంసం చేశారు. దీనికి ప్రతిగా ముస్లిం సముదాయం నిరసనలు చేపట్టడంతో ఉద్రిక్తతలు బిర్‌గంజ్ (పర్సా జిల్లా)కు వ్యాపించాయి. బిర్‌గంజ్‌లో నిరసనకారులు టైర్లు తగలబెట్టి, రోడ్లపైకి వచ్చారు. పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ క్రమంలో ఏడుగురు పోలీసులకు గాయాలయ్యాయి. ఈ ఘటనల నేపథ్యంలో పర్సా జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్.. బిర్‌గంజ్ మెట్రోపాలిటన్ సిటీలోని కొన్ని ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు, తర్వాత కర్ఫ్యూ విధించారు. జనవరి 5న సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభమైన కర్ఫ్యూ జనవరి 6 మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పొడిగించారు.



భారత్-నేపాల్ సరిహద్దు ప్రాంతమైన బిర్‌గంజ్ (రక్సాల్ సరిహద్దు సమీపం)లో ఈ అల్లర్లు జరగడంతో వ్యాపార వాణిజ్యాలు, ప్రయాణాలపై ప్రభావం చూపాయి. అయితే సరిహద్దులు పాక్షికంగా మూసివేశారు. వీడియో పోస్ట్ చేసిన యువకులతో పాటు మసీదు ధ్వంసంలో పాల్గొన్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మధేశ్ ప్రావిన్స్‌లోని ఎనిమిది జిల్లాల్లో భద్రతను పెంచారు. స్థానిక అధికారులు, సంస్థలు సామాజిక సామరస్యాన్ని కోరుతూ పిలుపునిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా ఇలాంటి ఉద్రిక్తతలు త్వరగా వ్యాపించడం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# అదరగొట్టిన హెడ్, స్మిత్






*- 134 పరుగుల ఆధిక్యంలో ఆస్ట్రేలియా*

యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో ఆస్ట్రేలియా బ్యాటర్లు అదరగొట్టారు. మూడో రోజు మంగళవారం ఆట ముగిసే సమయానికి ఆసీస్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు కోల్పోయి 518 పరుగుల భారీ స్కోరు చేసింది. 166/2 ఓవర్ నైట్ స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ బ్యాటర్లు చెలరేగి ఆడారు. ట్రావిస్ హెడ్(163), స్టీవ్ స్మిత్(129 నాటౌట్) అద్భుతమైన సెంచరీలు చేయడంతో ఆసీస్ భారీ స్కోరు సాధించింది. ప్రస్తుతం ఇంగ్లండ్‌పై కంగారులు 134 పరుగుల ఆధిక్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

ఓపెనర్ ట్రావిస్ హెడ్ (163: 166 బంతుల్లో, 24 ఫోర్లు, 1 సిక్స్), స్టీవ్ స్మిత్ (129 నాటౌట్: 205 బంతుల్లో, 15 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీలతో ఆకట్టుకున్నారు. నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన నీసర్ 24 పరుగులు చేశాడు. చివరి టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా (17) బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. అలెక్స్ కేరీ (16), కామెరూన్ గ్రీన్ (37) సైతం పెద్దగా పరుగులు చేయలేదు. వెబ్‌స్టర్ 42 నాటౌట్ (58 బంతుల్లో, 4 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్సే 3, బెన్‌స్టోక్స్ 2, జోష్ టంగ్, జాకబ్ బెథెల్ తలో వికెట్ తీసుకున్నారు.

## కోహ్లీని ఊరిస్తున్న రికార్డులు..



*న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ముంగిట భారత ఆటగాళ్లను పలు రికార్డులు ఊరిస్తున్నాయి. మరో 25 పరుగులు చేస్తే.. అంతర్జాతీయ క్రికెట్లో తక్కువ మ్యాచుల్లో 28,000 పరుగులు పూర్తిచేసిన క్రికెటర్‌గా విరాట్ కోహ్లీ నిలుస్తాడు. ఇప్పటివరకు ఈ రికార్డు 644 మ్యాచులతో సచిన్ టెండూల్కర్ పేరున ఉంది. సిరీస్‌లో తొలి వన్డే విరాట్‌కు 624వది కావడం గమనార్హం. విరాట్ ఇప్పటివరకు మూడు ఫార్మాట్లలో కలిపి 623 ఇన్నింగ్స్ ల్లో 27,975 పరుగులు చేశాడు. ఇందులో 84 సెంచరీలు, 145 అర్ధ శతకాలున్నాయి. అలాగే విరాట్ మరో 42 పరుగులు చేస్తే అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుతాడు. 28,016 పరుగులతో ప్రస్తుతం శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర ఆ స్థానంలో ఉన్నాడు. తొలి స్థానంలో సచిన్ ఉన్నాడు.*

*అదే విధంగా ఈ సిరీస్‌లో 94 పరుగులు చేస్తే.. సచిన్ సాధించిన మరో రికార్డును కోహ్లీ అధిగమిస్తాడు. కివీస్‌పై వన్డేల్లో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసింది సచిన్ (1750). 1657 పరుగులతో విరాట్ రెండో ప్లేస్‌లో ఉన్నాడు. కివీస్‌పై అత్యధిక వన్డే సెంచరీలు చేసిన భారత ఆటగాళ్లు వీరేంద్ర సెహ్వాగ్, విరాట్ కోహ్లీ. ఇద్దరూ చెరో ఆరు శతకాలు బాదారు. ఇప్పుడు విరాట్ మరో సెంచరీ చేస్తే టాప్ ప్లేస్‌కి వెళ్లిపోతాడు.*

*కాగా రోహిత్ శర్మ ఈ సిరీస్‌లో మరో 224 పరుగులు చేస్తే.. వన్డే క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో జాక్వెస్ కలిస్ (11,579), ఇంజమామ్ ఉల్ హక్ (11,739)ని దాటేసి ఏడో స్థానానికి చేరతాడు.*

*తొలి వన్డే జరగబోతున్న కోటంబి (వడోదర) మైదానం పేరిట కూడా ఓ రికార్డు నమోదు కానుంది. ఈ వేదికపై ఇదే తొలి అంతర్జాతీయ మ్యాచ్ కావడం గమనార్హం.*

## గాయం తరువాత తొలిమ్యాచ్.. అదరగొట్టిన శ్రేయస్



ముంబై స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ దేశవాళీ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత తొలి మ్యాచ్‌లోనే దుమ్ములేపాడు. తీవ్ర గాయం కారణంగా మూడు నెలల పాటు ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ మంగళవారం హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో రీ ఎంట్రీ ఇచ్చాడు. వచ్చీ రాగానే మెరుపు అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. కేవలం 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 82 పరుగులు చేసి ఔటయ్యాడు.

దీంతో న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ ఆడే అవకాశాలను శ్రేయస్ మెరుగుపర్చుకున్నాడు. అతడిని వన్డే జట్టుకు ఎంపిక చేసిన సెలక్షన్ కమిటీ.. ఫిట్‌నెస్ నిరూపించుకుంటేనే అవకాశం ఇస్తామని షరతు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గాయం నుంచి కోలుకున్న తరువాత మైదానంలోకి దిగిన తొలిమ్యాచ్‌లోనే శ్రేయస్ అదరగొట్టి తన ఫిట్‌నెస్‌పై ఉన్న అనుమానాలకు తెరదించాడు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హిమాచల్ ప్రదేశ్ బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు 33 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 299 పరుగులు చేసింది. వాతావరణం అనుకూలించకపోవడంతో మ్యాచ్ ను 33 ఓవర్లకు కుదించారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (82), ముషీర్ ఖాన్(73) అర్ధ సెంచరీలతో రాణించి.. ముంబై భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించారు.

యశస్వి జైస్వాల్ కేవలం 15 పరుగులు మాత్రమే చేశాడు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ 24, సర్ఫరాజ్ ఖాన్ 21, శివం దూబే 20 పరుగులు చేశారు. హిమాచల్ ప్రదేశ్ బౌలర్లలో వైభవ్ అరోరా, అభిషేక్ కుమార్, కుషల్ తలో మూడు వికెట్లు తీశారు. ముంబై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(Shreyas Iyer) ఇవాళ హిమాచల్ ప్రదేశ్‌తో మ్యాచ్ తర్వాత జనవరి 8న పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌లో పాల్గొంటాడు. ముంబై రెగ్యులర్ కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ పిక్క గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరం కావడంతో ఆ బాధ్యతలను ముంబై క్రికెట్ అసోసియేషన్ (MCA) శ్రేయస్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే.

## బీసీసీఐతో సంబంధం లేదు..

# ఐసీసీతోనే చర్చిస్తున్నాం: బంగ్లా




బంగ్లాదేశ్ క్రికెట్‌ను రాజకీయ అంశాలు తీవ్రస్థాయిలో వేడెక్కిస్తున్నాయి. ఆ దేశ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్‌లో ఆడనివ్వకుండా కేకేఆర్ నుంచి రిలీజ్ చేయడమే దీనికి కారణం. అప్పటి నుంచి భారత్-బంగ్లా నడుమ తీవ్ర చిచ్చు రేగింది. తమ ప్లేయర్‌ను ఐపీఎల్‌లో ఆడనివ్వనందుకు. బంగ్లా క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. టీ20 ప్రపంచ కప్ 2026 కోసం భారత్‌లో జరిగే మ్యాచ్‌లకు తమ జట్టును పంపడం లేదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) అధ్యక్షుడు అమినుల్ ఇస్లామ్ తెలిపారు. మేం మా క్రికెట్ బోర్డులోని సభ్యులందరితో మాట్లాడాం. ఈ నిర్ణయం తీసుకోబోయే ముందు మేం రెండు సమావేశాలు నిర్వహించాం. ప్రస్తుత పరిస్థితుల్లో మా జట్టును ప్రపంచ కప్ ఆడటానికి భారత్‌కు పంపడం సురక్షితం కాదని భావిస్తున్నాం. ఈ విషయంపై మేం ఇప్పటికే ఐసీసీకి మెయిల్ పంపించాం. మాకు భద్రత చాలా ముఖ్యం. ఐసీసీతో మాకు త్వరలోనే సమావేశం ఉంటుందని భావిస్తున్నాం. మా తర్వాతి కార్యాచరణ ఐసీసీ ప్రతిస్పందన మీద ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో మాకు సంబంధం లేదు. బీసీసీఐతో సమాచారాన్ని పంచుకోవడం లేదు. ఎందుకంటే వరల్డ్ కప్ అనేది ఐసీసీ ఈవెంట్. కాబట్టి ఐసీసీతోనే మాట్లాడుతున్నామని అమినుల్ తెలిపారు.

టీ 20 ప్రపంచ కప్ షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లను కోల్‌కతా, ముంబైలో ఆడాల్సి ఉంది. గ్రూప్ సిలో ఆ జట్టు ఫిబ్రవరి 7న తన తొలి మ్యాచ్‌ను కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్టిండీస్‌తో ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్‌తో తలపడాల్సి ఉంది. వరల్డ్ కప్ ప్రారంభానికి కేవలం నెల రోజుల సమయమే ఉన్నందున ఇప్పటికిప్పుడు వేదికలను మార్చడం చాలా క్లిష్టమైన ప్రక్రియ అని క్రికెట్ పండితులు విశ్లేషిస్తున్నారు. ఈ విషయంలో ఐసీసీ ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

బంగ్లా మరో సంచలన నిర్ణయం

తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం విధించటం, టీ20 ప్రపంచ కప్ ఆడేందుకు తమ ప్లేయర్లను భారత్‌కు పంపలేమని ఐసీసీకి లేఖ రాయడం వంటి నిర్ణయాలు తీసుకున్న బంగ్లాదేశ్..మరో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచ కప్ టోర్నీకి తమ అంపైర్లను పంపకూడదని బీసీబీ నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఐసీసీ ఎలైట్ ప్యానెల్‌లో బంగ్లాదేశ్ అంపైర్లు షర్ఫుద్దౌలా, షాహిద్ సైకత్‌లు ఉన్నారు. వీరు టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనాల్సి ఉంది. బీసీబీ తీసుకున్న నిర్ణయం నిజమే అయితే.. ఈ అంపైర్లు ప్రపంచ కప్‌లో పాల్గొనడంపై సందిగ్ధత నెలకొంది. వీరిద్దరూ ఐసీసీ ప్యానెల్‌లో ఉన్నందున తుది నిర్ణయం మాత్రం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తీసుకుంటుంది.

# క్రికెటర్ క్రాంతిగౌడ్ తండ్రికి తిరిగి ఉద్యోగం




మధ్యప్రదేశ్‌కు చెందిన క్రాంతి గౌడ్.. ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యురాలు. ఆమె తండ్రి మున్నాసింగ్ గౌడ్ గతంలో పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా పనిచేసేవాడు. 2012లో ఎన్నికల విధులు నిర్వహించడంలో పొరపాటు చేయడంతో ఆయనను సర్వీసు నుంచి తొలగించారు. అయితే భారత మహిళల జట్టు విశ్వవిజేతగా నిలిచిన నేపథ్యంలో మున్నాసింగ్ గౌడ్‌ను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హామీ ఇచ్చారు. తాజాగా ఆ హామీ నెరవేరడంతో ఆయనను తిరిగి సర్వీసులోకి తీసుకునే ప్రక్రియ పూర్తైంది. ఈ విషయాన్ని మధ్యప్రదేశ్ క్రీడాశాఖ మంత్రి విశ్వాస్ సరాంగ్ తాజాగా ధ్రువీకరించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆ కుటుంబానికి ఉపశమనాన్ని కలిగిస్తుంది. అలాగే ప్రభుత్వం క్రీడాకారుల విషయంలో ఎంత గౌరవంగా, సున్నితంగా ఉంటుందో తెలుపుతుంది. మున్నాసింగ్ గౌడ్ పోలీస్ యూనిఫాంలో గౌరవప్రదంగా రిటైరవ్వొచ్చు అని మంత్రి విశ్వాస్ అన్నారు.

అప్పట్లో మున్నాసింగ్ గౌడ్ను విధుల నుంచి తొలగించిన తర్వాత.. క్రాంతి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. కొన్నిసార్లు తాము తిండికి కూడా నోచుకోలేకపోయామని గతంలో క్రాంతి ఆవేదన వ్యక్తంచేసింది. అయినా క్రికెటర్‌గా కెరీర్‌ను కొనసాగించిన ఆమె భారత జట్టులో చోటు సంపాదించి.. కుటుంబానికి అండగా నిలిచింది. మొత్తానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆమెకు ఇచ్చిన హామీని నెరవేర్చింది.




# మొదటి భారతీయ సినిమాగా 'వారణాసి' రికార్డు

రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్లో ప్రదర్శించగా.. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.

దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయిలో గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం.

యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేష్ బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు సైతం నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు.

**విడుదల తేదీ వైరల్..**

ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# రాజాసాబ్ స్పెషల్ ప్రీమియర్లకు ఏర్పాట్లు



మూడు గంటల నిడివి... ప్రస్తుతం పాన్ ఇండియా కథలన్నీ కాస్త అటూ ఇటూగా ఇదే నిడివితో వస్తున్నాయి. ఈ విషయంలో అగ్ర కథనాయకుడు ప్రభాస్ ఓఅడుగుముందున్నారు.బాహుబలి తర్వాత ఆయన చేసిన సినిమాలన్నీ ఇలాగే అలరించాయి. ఇప్పుడు మారుతి దర్శకత్వంలో ఆయన నటించిన హారర్ ఫాంటసీ థ్రిల్లర్ ది రాజాసాబ్ కూడా అదేబాటలో పయనిస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ మూవీ రన్‌టైమ్ బయటకు వచ్చింది. 3గంటలా 9నిమిషాలతో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలో ఃది రాజాసాబ్ అలరించనుంది. సినిమాలో తలనరికే సన్నివేశానికి మాత్రం సెన్సార్ కట్ చెప్పింది.

జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకుంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టిక్కెట్ ధరను సింగిల్ స్క్రీన్లో రూ. 800 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లో రూ. 1000 (పన్నులతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9న నుంచి 11వరకూ సింగిల్ స్క్రీన్లో రూ. 105 (పన్నులతో కలిపి).. 12 నుంచి 18వ తేదీ వరకూ రూ. 62 (పన్నులతో కలిపి)... మల్టీప్లెక్స్‌ల్లో అదే తేదీల్లో రూ. 132, రూ. 89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. త్వరలోనే దీనిపై సినిమాటోగ్రఫీశాఖ అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రకటన రాగానే బుకింగ్స్ ఓపెన్ అయ్యే అవకాశం ఉంది.

ప్రభాస్ సరసన ముగ్గురు కథనాయికలు మాళవిక మోహనన్, రిద్ధికుమార్, నిధి అగర్వాల్ నటిస్తుండగా, సంజయ్ దత్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందించిన పాటలు ఇప్పటికే యువతను ఆకట్టుకుంటున్నాయి.

### టాక్సిక్‌లో ఐదో హీరోయిన్..

# రుక్మిణి వసంత్

కేజీఎఫ్ సినిమాలతో ఓవర్ నైట్‌స్టార్ హీరోగా మారిన కన్నడ నటుడు యశ్‌తో తరువాతి సినిమా తీసేందుకు స్టార్ డైరెక్ట ర్స్, ప్రొడ్యూసర్స్ అతని చుట్టూ తిరిగినా వారందరిని కాదని మళయాళ లేడీ డైరెక్టర్ గీతూమోహన్‌దాస్‌కి ఛాన్స్‌ఇచ్చాడు. వీరిద్దరి కాంబినేషన్‌లో ప్రస్తుతం టాక్సిక్.. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్..అనేది ట్యాగ్ లైన్..సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమా నుంచి కొన్ని రోజులుగా హీరోయిన్ల పోస్టర్స్‌ని మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. సాధారణంగా ఒక సినిమాలో ఒకరు లేక ఇద్దరు హీరోయిన్లు ఉంటారు. చాలా అరుదుగా సినిమాల్లో ముగ్గురుహీరోయిన్లు ఉంటారు. కానీ, యశ్..టాక్సిక్‌లో మాత్రం ఇప్పటివరకు ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.
కియారా అద్వానీ, నయనతార, హ్యూమా ఖురేషీ,తారా సుతారియా.. తాజాగా రుక్మిణి వసంత్ కూడా ఇందులో చేరింది. ఆమె మెలినా అనే పాత్రలో నటిస్తు న్నట్లు మేకర్స్ అధికారికంగా తెలుపుతూ కొత్తపోస్టర్ రిలీజ్ చేశారు. అల్ట్రాస్టైలిష్ లుక్‌లో రుక్మిణి ఎంతో అందంగా కనిపించింది.

ఇక ఈ పోస్టర్స్ అన్ని చూసాక అభిమానులు అసలు ఏం సినిమా తెరక్కిస్తున్నారు. ఐదుగురు హీరోయిన్లతో యశ్ ఏంచేస్తున్నాడు.. అందరూ యాక్షన్ సీన్స్‌లో పాల్గొన్నట్లే కనిపిస్తున్నారు. వీళ్లేనా.. ఇంకేవ్వరైనా ఉన్నారా అని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందు రానుంది. మరి ఈసినిమాతో యశ్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

### చిరు సినిమా టికెట్..

# రూ.1.11లక్షలు

*- వేలంలో సొంతం చేసుకున్న అభిమాని*

మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఆన్‌లైన్ టిట్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా అమలాపురంలో ఈ సినిమా స్పెషల్ టికెట్‌ను ఒక అభిమాని వేలంపాటలో రూ. 1.11లక్షలకు సొంతం చేసుకున్నారు. పట్టణంలోని వెంకటరమణ థియేటర్లో ఈ వేలంపాట జరగ్గా.. మెగా అభిమాని వెంకట సుబ్బారావు ఈ టికెట్‌ను దక్కించుకున్నారు. చిరంజీవి సరసన నయనతార కనిపించనున్న ఈ సినిమాలో వెంకటేష్ అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జనవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు.




# మార్చి 27నే 'పెద్ది' విడుదల




రామ్‌చరణ్ 'పెద్ది' మూవీ విడుదల వాయిదా పడుతుంది.. అనుకున్న టైముకు రావడం కష్టమే.. అంటూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లకు నేపథ్యంలో చిత్ర బృందం స్పష్టత ఇచ్చింది. ఇంతకుముందు ప్రకటించిన తేదీ ప్రకారం ఈ ఏడాది మార్చి 27నే రానున్నట్లు తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్న ఏఆర్ రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ చిత్ర బృందం పోస్ట్ పెట్టింది. చికిరి.. చికిరి పాటతో సెన్సేషన్ క్రియేట్ చేశారని, మరో సింగిల్ కోసం అందరం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని పేర్కొంది. మార్చి 27న ప్రపంచ వ్యాప్తంగా 'పెద్ది' పలకరిస్తాడని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటివరకూ సోషల్ మీడియాలో వస్తున్న రూమర్స్‌కు చెక్ పెట్టినట్లయింది. మరోవైపు, తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన దర్శకుడు బుచ్చిబాబు, కథనాయకుడు రామ్‌చరణ్, అగ్ర కథనాయకుడు చిరంజీవిలకు ఏఆర్ రెహమాన్ థంక్స్ చెప్పారు.

మార్చి 27నే 'పెద్ది' రావడానికి ఒక కారణం ఉంది. ఆ రోజు రామ్‌చరణ్ పుట్టినరోజు. అదొక స్పెషల్ డే. కాబట్టి ఇప్పటివరకూ అయితే 'పెద్ది' వెనక్కి తగ్గకపోవచ్చు. అయితే, ఎంత షూటింగ్ ఇంకా పెండింగ్‌లో ఉందనే విషయం పై స్పష్టత రావాలి. అలాగే పోస్ట్ ప్రొడక్షన్ పనులకు కూడా సమయం పడుతుంది. దాదాపు రెండున్నర నెలల సమయంలో ఇవన్నీ పూర్తవుతాయా? అంటే కాలమే సమాధానం చెప్పాలి. ఏది ఎలా ఉన్నా, సగటు సినీ అభిమాని మాత్రం చికిరి.. చికిరి సాంగ్‌ను రిపీట్ మోడ్లో ఎంజాయ్ చేస్తున్నాడు. చరణ్ స్వాగ్, జాన్వీ అందాలకు సోషల్ మీడియా ఫిదా అవుతోంది. యూట్యూబ్లో ఈ పాట 125 మిలియన్ వ్యూస్ దాటేసి దూసుకుపోతోంది.

# నటుడు సురేష్ కుమార్ కన్నుమూత

కొత్త సంవత్సరంలో తొలి విషాదం చోటు చేసుకుంది. వివిధ భాషల్లో పలు చిత్రాలలో నటించిన సి. సురేష్ కుమార్ గుండెపోటుతో ముంబైలో తుదిశ్వాస విడిచారు. యుక్త వయసు నుండి రంగస్థలంలో నటుడిగా తన సత్తా చాటిన సురేష్ కుమార్ ఆ తర్వాత వెండితెరపై, బుల్లితెరపై పలు పాత్రలను పోషించారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు ఆయన ఎం.ఎన్.సి. బ్యాంక్స్ కు తన సేవలను అందించారు.

వివిధ హోదాలలో వాటిలో పనిచేశారు. అలానే ముంబై, హైదరాబాద్ లోని థియేటర్ గ్రూప్స్ లో కీలకపాత్రను పోషించారు. అలానే తెలుగు, హిందీ, తమిళ, మరాఠీ, ఆంగ్ల భాషల్లో పలు నాటకాలను ప్రదర్శించారు. హిందీలో అమితాబ్ బచ్చన్ తో పాటు పలువురి చిత్రాలలో ఆయన నటించారు. తెలుగులోనూ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, మహానటి, గోల్గొండ హైస్కూల్, తదితర చిత్రాలలో యాక్ట్ చేశారు. ఎన్టీఆర్: కథానాయకుడు చిత్రంలో పి. వి.నరసింహారావు పాత్రను సురేష్ కుమార్ పోషించారు. ది హిందు దినపత్రిక ..ది మెట్రో ప్లస్.. అనుబంధంలో సంగీతం, నాటక రంగానికి సంబంధించిన వార్తలను సురేష్ కుమార్ ఫ్రీలానర్స్ గా రిపోర్టింగ్ చేశారు. ఆయన భార్య సంగీత, ఇద్దరబ్బాయిలకు కూడా సినిమా, నాటక రంగాలతో అనుబంధం ఉంది. గత కొంతకాలంగా వారు ముంబైలో పిల్లలతోనే ఉంటున్నారు.